17.3.57

THE ANDHRA PATRIKA, MADRAS.

అరవ ముద్రణము
వెల రు. 4-0-0
పోస్టేజి రు. 0-9-0
ఆంధ్ర గ్రంథమాల,
మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

300266

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO.

ఆంధ్రపత్రిక
శ్రీ ఖరనామ సంవత్సర
పంచాంగం
శ్రీ విడిపర్తి కృష్ణమూర్తిశాస్త్రి సిద్ధాంతిగారిచే గణింపబడినది.
ఈ సంవత్సరం పంచాంగంలో చాంద్రమాన, దృగ్సిద్ధాంతాలనుసరించి గణింపబడిన రెండు పద్ధతులు తిథి, నక్షత్రాదులు వేర్వేరుగా యీయబడినవి.
* కొత్త సంచాంగాలు సిద్ధముగానున్నవి *
100 పుటలు ప్రతి 1-కి 0-4-0. 100-కి 16-0-0. 1000-కి 150-0-0.
రైలాఖర్చులు ప్రత్యేకం. 1000 కాపీలు ఒకేపాలి కొనువారి పేరునామా ముఖపత్రమున ముద్రించబడును. వివరములకు వ్రాయండి :
మేనేజరు - ఆంధ్రపత్రిక, మద్రాసు 1.

Regd. No. M. 1118 | సంపుటం 37. సంచిక నెం. 336 | వికృతి సం॥ ఫాల్గున శు॥ నవమి శనివారం 17-3-1951 | విడిపత్రిక వెల 1 అణా.

సుప్రీంకోర్టుతో 12 మంది తెలంగాణా కమ్యూనిస్టులపిటిషన్లత్రోసివేత

సారస్వత పరిషత్తు

దేశభాషలలో కృషిని సమన్వయపరచడానికి ఢిల్లీ సమావేశనిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 15 : వివిధ దేశభాషల్లో జరిగే సారస్వత కృషిని సమన్వయపరచి దానికి తగినవిధంగా ప్రోత్సాహం యివ్వడానికి జాతీయ సారస్వతపరిషత్తు ఒకటి నెలకొల్పాలని ఈ వేళ ప్రాద్దున ఇక్కడ విద్యాశాఖామంత్రి అధ్వర్యాన జరిగిన అఖిలభారత వాఙ్మయసమావేశం తీర్మానించింది.

వివిధభాషల్లోని ప్రఖ్యాత రచయితలను ఈ పరిషత్తులో సభ్యులుగా చేర్చుకొని తద్వారా వారి ప్రతిభా వ్యుత్పత్తులనుసర్దిం చడం, దేశభాషల్లో సారస్వతాభివృద్ధికి సహాయపడడం ఇవీ ఈ పరిషత్తు నిర్వహించవలసిన ముఖ్యమైన విధులు. ఈ పరిషత్తు యొక్క నియమ నిబంధనావళిని తయారు చేయడానికి ఒక కమిటీని వెయ్యాలని నిశ్చయించబడింది. దేశభాషల్లో జరిగే సారస్వతాభివృద్ధిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వుండాలనీ, ఇందుకుగాను పరిషత్తు ఒక పత్రిక కూడా ప్రచురిస్తూ వుండాలనీ, సభ్యులనిశ్చయించారు. ఈపత్రిక దేశభాషలలోనే కాక హిందీలో ప్రకటించబడుతుంది; కాని వచ్చే 14 వేల్లక్షరకుమాత్రం దానికి అనుబంధంగా ఇంగ్లీషునుకూడా సంగ్రహంగా ఒకసమీక్ష ఇవ్వబడుతుంది రాష్ట్రీయభాషా సంస్థలుకూడా యిలాంటి పత్రికలు ప్రచురించడానికి పరిశ్రమ సహాయం చెయ్యాలనీ, భారతీయ సారస్వతంలోను ప్రపంచసారస్వతంలోనువుత్తమమైన రచనలు కావలసినవారి కందరికీ దొరికే విధంగా కూడా పరిషత్తు చెయ్యాలి అని సభ్యులు తీర్మానించారు.

హిందీభాషాభివృద్ధి

మౌలానా అజాద్ ఉద్బోధ

న్యూఢిల్లీ, మార్చి 15 : జాతీయభాషగా హిందీని అభివృద్ధిచేసి, అది 15 సంవత్సరములలోపుగా ఆంగ్లభాష స్థానము నాక్రమించునట్లు చేయుటకును, అందరు త్రికరణశుద్ధిగా తోడ్పడవలెనని నేడు యిచ్చట జరిగిన అ. భా. సారస్వత మహాసభలో నుపన్యసించుచు భారత ప్రభుత్వ విద్యాశాఖమంత్రి మౌలానా అజాద్ గారు ఉద్బోధించిరి. జాతీయభాషను అభివృద్ధి చేయుట యేఒక్కరి పనికాదని, అందరి కర్తవ్యమని ఆయన చెప్పెను. దేశమునందలి అన్ని భాషలను అభివృద్ధి చేయుటకుగాను ఈభాష సమావేశపరుపబడెనని ఆయన చెప్పెను సారస్వతరంగములో అనేక శతాబ్దముల నుండి జరుగు చుండిన అభివృద్ధిని మౌలానాగారు సమీక్షించి సారస్వతమును అభివృద్ధి చేయుచునని ప్రతిభావంతులు, మేధావంతులు చేపట్టవలెనని, ప్రభుత్వమువారు తాము చేయగల సహాయమును చేసినప్పటికి ఈ పనిని నిర్వహించవలసినవారు అధికారులని ఆయన చెప్పెను.

నవీన భారత భాషలలో అంతర్జాతీయ ఖ్యాతిగాంచినవి ఉర్దూ, బెంగాలీయని, గత శతాబ్దములో అవి విశేషముగా నభివృద్ధి యయ్యెనని శ్రీ మౌలానాఅజాద్ గారు చెప్పిరి. ఈకాలపు హిందీ ప్రజభాషకంటె, అవధి కంటె భిన్నమైనదని, ఈ భాషాభివృద్ధి గత శతాబ్దములోనే ప్రారంభమయ్యెనని మౌలానాగారురి హిందీ సారస్వతము విశేషంగా పెరిగినప్పటికి ప్రపంచ సారస్వతములో హిందీకి ఉన్నతి స్థానము చేకూర్చుగల విశిష్ట సారస్వతము హిందీలో లేకుండెనని ఆయన చెప్పెను కనుక మన జాతీయభాషను అభివృద్ధిచేసి దానికి గొప్పస్థానము చేకూర్చుట అందరి కర్తవ్యమైయున్నదని మౌలానాగారనిరి

ఈ సభకు రాష్ట్రీయ ప్రభుత్వముల ప్రతినిధులు, సారస్వత సంస్థల ప్రతినిధులు, ప్రసిద్ధ రచయితలు పాల్గొనుచున్నారు. అన్ని భాషల సారస్వత కార్యకలాపములను సమన్వయము చేయుటకు అ. భా. సారస్వత పరిషత్తు నేర్పరుచు విషయమును సభవారు విచారించెదరు. నవీనభారతి భాషలలో విజ్ఞాన సారస్వతముల రచనకు జరిగిన కృషిని సభవారు సమీక్షించెదరు. అనేక భాషా కోశములను తయారుచేయు విషయమునుగూడ సభవారు విచారించెదరు.

హిందీ భాష వ్యాపన విషయములో భారతదేశమునందలి దక్షిణ, పశ్చిమ, తూర్పు ప్రాంతములవారి భావములను గౌరవించవలెననీ, బలవంతముగా తమ నెత్తిపై హిందీ రుద్దుచున్నారను భావము వారికి కలుగకుండా చేయవలెనని మౌలానాగారనిరి. ఈ మూడు ప్రాంతములవారు హిందీని జాతీయభాషగా అవలంబించినందుకు కృతజ్ఞతా బద్ధులమైయుండవలెనని, ఇదివరకు పూర్వకముగా వారు గానించు సహకారముతో హిందీని వ్యాపింపజేయవలెనని మౌలానా అజాద్ గారనిరి.

అక్షాంశరేఖవద్ద సమితి సేనల యుద్ధతంత్రం

బ్రిటన్ అమెరికా సమాలోచనలు

వాషింగ్టన్, మార్చి 15 : కొరియాలో మిత్రసేనలు 38 వ అక్షాంశరేఖను సమీపిస్తే, అప్పుడు ఎటువంటి యుద్ధతంత్రాన్ని అవలంబించాలి అన్న అంశంమీద బ్రిటిష్, అమెరికన్ ప్రభుత్వాలు సంప్రదింపులు జరుపుతూ ఉన్నవని వేడిక్కడ అధికారులు వెల్లడించారు. ఫిబ్రవరిలో బ్రిటిష్ రాయబారి ఫ్రాంక్స్ లండన్ వెళ్ళి ముందరే ఈ సంప్రదింపులు ప్రారంభ మైనవనీ, ఇటీవల ముఖ్య సమాలోచన లేమీ జరగలేదనీ వారు తెలియజేస్తున్నారు.

భారీ ఎత్తులో సమితిసేనలు అక్షాంశరేఖను దాటాలా అన్న విషయంమీద ఇంతవరకూ నిర్ణయమేమీ జరగలేదని అమెరికన్ విదేశాంగ శాఖోద్యోగి మెక్ డెర్మట్ నిన్న వెల్లడించారు. ఈ విషయాన్ని వివరించటానికి అధికారులు నిరాకరిస్తున్నారు. వివరించటం వల్ల సైనా కమ్యూనిస్టులకు సైనిక రహస్యాలు తెలియగలవని వారు చెపుతున్నారు.

కొరియా యుద్ధం :
మధ్య తూర్పురంగాలలో యుద్ధప్రజ్వలన

కమ్యూనిస్టు సేనల తీవ్ర ప్రతిఘటన

టోకియో, మార్చి 16: కొరియా యుద్ధరంగం 100 మైళ్ళ నిడివిని, సమితి సేనలు ముందడుగువేసి 38 వ అక్షాంశానికి 20 మైళ్ళ దూరంలోకి రావలసిన కమ్యూనిస్టులు నూతన రక్షణశ్రేణి బాహ్యవలయాల మీద పడ్డాయి.

వారంరోజులుగా కొంత చప్పగా నడుస్తున్న యుద్ధం నేడు తిరిగి ముమ్మరరంగంలోనూ, తూర్పురంగంలోనూ ప్రజ్వరిల్లింది.

కమ్యూనిస్టు సైన్యాల ఉపసంహరణను రక్షిస్తున్న స్వల్ప భాగంలో ఈ సైన్యాలు సమితిబలాల ధాటిని తగ్గించాలని, సాధ్యమైతే అరికట్టాలని తీవ్రంగా పోరాడాయి. కొండలమీద, ఎత్తయినప్రదేశాలమీద స్థావరాలు ఏర్పాటుచేసుకొని, ఈకమ్యూనిస్టు సమితి సైన్యాల అగ్రదళాలను మిషన్ తుంకు లబారుకు బాగా గురిచేశాయి.

విమానదాడులు

టోకియో, మార్చి 16 : 38 వ అక్షాంశానికి దక్షిణంగావున్న ప్రాంతంనుంచి వెనక్కు మళ్లి పోతున్న కమ్యూనిస్టు సేనలమీద నేడు సమితి విమానాలు దాడులు సాగించాయి.

ఈదాడులు ప్రచండమైన ఎత్తున సాగాయి. ఇప్పటికి నాల్గు రోజులుగా ఇట్టి దాడులు కొనసాగుతూనే వున్నాయి.

ఇక భూతల రంగాలలోమాత్రం పరిస్థితి అంతా అగమ్యగోచరంగా వుంది. కమ్యూనిస్టు మూల సైన్యాలతో ఇంతవరకు సమితి సేనలకు ఎట్టివోరాటం జరగలేదు. అదీగాక అమెరికన్ అష్టమసైన్య కార్యాలయంవారు సమితిసేనలు ఉత్తరాభిముఖంగా ఎంతముందుకుపోయిందీ గూడా తెలియజెప్పడంలేదు.

లేకపోతున్నలో కొరియా సాహార్దసంఘం నేడు సమావేశమైంది. సమితిఉద్యోగులు ఈ సంఘంసాధించిన కార్యాలనుగురించి మాట్లాడ్డానికిగాని, రాయబారాలవలె ఏవిధంగా వున్నదో వ్యాఖ్యానించడానికిగాని నిరాకరించారు.

పశ్చిమదేశాల కొత్త ప్రతిపాదన

జర్మనీనుండి సైనికఉపసంహరణపై చర్చకు అంగీకారం

పారిస్, మార్చి 16 : అగ్రరాజ్యచతుష్టయ ప్రతినిధులు పారిస్‌లో నేడు జరిపిన సమావేశంలో, రష్యాతో సమాధానపడే ప్రయత్నంలో పశ్చిమదేశాల ప్రతినిధులు ఒక కొత్త ప్రతిపాదనచేశారు. యూరపులో తీవ్రత నెలకొనడానికి కల కారణాలతో పాటు జర్మనీ నిష్పైన్యకరణంపైకూడా విదేశాంగమంత్రులు సమావేశంలో చర్చించాలని వారు ప్రతిపాదించారు.

విదేశాంగమంత్రుల సమావేశానికి ఎజెండా తయారుచేసేనిమిత్తం అగ్రరాజ్యాల ప్రతినిధులు పారిస్‌లో జరుపుతున్న సమావేశాలలో ఇది పదవది.

విదేశాంగమంత్రుల సమావేశానికి తయారు చేసే ఎజెండాలో జర్మనీ నిష్పైన్యకరణం కూడా చేర్చాలని సోవియెట్ యూనియన్ మొదటినుండి వాదిస్తున్నది.

పశ్చిమదేశాలు నేటి సమావేశంలో చేసిన కొత్త ప్రతిపాదనను నివర్మిస్తూ, దానిని రష్యా అంగీకరించేది, లేనిది తరువాత ప్రకటిస్తానని సోవియెట్ ప్రతినిధి ఆండ్రీగ్రోమికో చెప్పారు.

పశ్చిమదేశాలు మొదట ప్రతిపాదించిన ఎజెండాలో సవరణను అమెరికా ప్రతినిధి డాక్టర్ జెస్సప్ ప్రవేశపెట్టారు. ఈ సవరణ రీత్యా ఆ ఎజెండాలో ఇలా ఉన్నది :- "యూరపులో ప్రాక్పశ్చిమాలమధ్యవైమనస్యం నెలకొనడానికిగల కారణాలుపరిశీలించడము, అగ్రరాజ్యచతుష్టయంయొక్క సంబంధాలు చక్కపడడానికి అనుసరించివలసిన విధానాలు అన్వేషించడము, ప్రస్తుతం ఈ వేళలలోఉన్న సైన్యాలబలాలు, వాటి పరిణామాలు, జర్మనీ నిష్పైన్యకరణము, యుద్ధ పరికరాలు, సైన్యాలు తగ్గించి, దురాక్రమణ భయంలేకుండా చేయడానికి తీసుకొనవలసిన చర్యలు నిర్దేశించడము, ఇప్పటి ఒడంబడికలను సంపూర్ణంగా ఆచరణలోనికి తెచ్చే విషయం పరిశీలించడము."

ఇరాన్ నూనె పరిశ్రమ

జాతీయంచేయడానికినిశ్చయం: ప్రత్యేక సంఘసిఫార్సుకు పార్లమెంటు సమ్మతి

టెహరాన్, మార్చి 15 : ఇరాన్‌లోని నూనె పరిశ్రమను జాతీయం చేయడానికి పార్లమెంటు నియమించిన ప్రత్యేకసంఘం తీసుకున్న నిర్ణయాన్ని పర్షియాపార్లమెంటు ఈరోజున ఏకగ్రీవంగా ఆమోదించింది.

సమితి సభలో ప్రసంగాలకాలం

—(o)—

రష్యన్ ప్రతినిధిదే అగ్రస్థానం

న్యూయార్క్, మార్చి 15 : రష్యా ఐక్యరాజ్య సమితి ఖర్చులలో 100 కి 10.18 వంతులు మాత్రమే చెల్లించుచున్నప్పటికి సమితి సర్వసభ్య బహిరంగ సమావేశములో ప్రసంగ కాలములో రష్యా ప్రతినిధులు 100 కి 40 వంతులు ఉపయోగించు కొనిరని 'యునైటెడ్ నేషన్సువర్లు' అనునచిత్ర పత్రికలో విలేఖరి ఫీటర్‌కిన్స్ వ్రాయుచున్నారు. సమితి ఖర్చులలో 100 కి 38.92 వంతులు భరించుచున్న అమెరికా ప్రసంగకాలములో 100 కి 4.48 వంతులు మాత్రమే ఉపయోగించు కొనెనని ఈ విలేఖరి చెప్పుచున్నారు. సోవియట్ ప్రతినిధి ఆండ్రీవిన్‌స్కీ అందరికంటె ఎక్కువగా మాట్లాడెనని, 7591 పంక్తుల పదములను ఆయన ఉచ్చరించెనని పత్రికా విలేఖరి చెప్పుచున్నారు.

పర్షియాలోని నూనెగనులలో చాలభాగం ఆంగ్లో-ఇరానియన్ నూనెసంస్థయాజమాన్యం క్రింద ఉన్నవి. ఈ సంస్థ 21 కోట్ల పౌన్లు పెట్టుబడితో ప్రారంభమైనది.

పర్షియా ప్రధాని జనరల్ అలీరాజ్మారా హత్యచేయబడిన మరుసటిదినం నూనె పరిశ్రమ జాతీయం చేయడానికి పార్లమెంటు నూనెసంఘం నిర్ణయించింది. నూనెపరిశ్రమ జాతీయం చేయడాన్ని జనరల్ రాజ్మారా ప్రతిఘటించారు.

పర్షియా ప్రభుత్వానికి, ఆంగ్లో-ఇరానియన్ సంస్థకు 1949 లో జరిగిన కొత్త ఒడంబడికను కూడా నూనెసంఘం నిరాకరించింది నూనెసంఘం కాలపరిమితిని పార్లమెంటు మరి రెండుసూసాల పర్యంతం పొడిగించింది

1949లో జరిగిన ఒడంబడికరీత్యా పర్షియా ప్రభుత్వానికి నూనెసంస్థ చెల్లించే మొత్తం హెచ్చడం జరిగింది. అయినప్పటికీ ఆ ఒడంబడికకు పార్లమెంటులో ప్రతిఘటన అధికంగా వున్న కారణంచేత ప్రధాని రాజ్మారా దానిని ఒక ప్రత్యేక నూనెసంఘానికి విడదీసారు.

బ్రిటిష్ ప్రభుత్వ నిర్ణయం

బ్రిటిష్ ప్రభుత్వం గతరాత్రి పార్లమెంటు ఉభయసభలలోను చేసిన ప్రకటనలరీత్యా "ఆంగ్లో-ఇరానియన్ నూనెసంస్థ కేవలం కాపాడడానికి అవసరమైన చర్యలన్నిటినీ తీసుకొనడానికి బ్రిటిష్ ప్రభుత్వం కృతనిశ్చయమై ఉన్నట్లు తెలుస్తున్నది.

నిన్నటి రోజున బ్రిటిష్ ప్రభుత్వం అటు సభలలో పార్లమెంటు ఉభయసభలలో చేసిన ప్రకటనలను టెహరాన్‌లోని బ్రిటిష్ రాయబారి సర్ ఫ్రాన్సిస్ షెప్పర్డ్ గతరాత్రి పర్షియా కొత్త ప్రధానమంత్రి హుసేన్ అలాకు అంద చేశారు.

పార్లమెంటు నేడు తీసుకున్న నిర్ణయం తెలియగానే పార్లమెంటు భవనానికి పెంపల చేరిన దాదాపు 2,000 మంది ప్రజలు హర్షధ్వానాలు చేశారు. వారు తమ ఆనందోత్సాహాలు అణచుకొనలేక హర్షధ్వానాలు చేస్తూ పార్లమెంటు సభ్యులను తమ భుజాలపై ఎక్కించుకుని ఊరేగారు.

పార్లమెంటు నేటి సమావేశంలో పాల్గొన్న 106 మంది సభ్యులు నూనె పరిశ్రమ జాతీయం చేయడానికి తీసుకున్న నిర్ణయానికి అనుకూలంగా ఓటు చేశారు.

నూనెసంస్థ పెట్టుబడి 2,01,37,500 పౌండ్లు సాధారణ షేర్లలో 1,12,50,000 పౌండ్లు షేర్లు బ్రిటిష్ ప్రభుత్వానికి ఉన్నవి. నాటి ఇప్పటి విలువ 5,90,00,000 పౌండ్లు.

పర్షియాలోని నూనె పరిశ్రమను పరిశీలించి, దానిని జాతీయం చేసే విషయంలో తోడ్పడడానికి నిపుణులను రప్పించాలంటూ నూనె సంఘం చేసిన ప్రతిపాదనను కూడా పర్షియా పార్లమెంటు ఆమోదించింది.

రాబోయే ఎన్నికలు

వివిధరాష్ట్రప్రభుత్వాలు ఢిల్లీకి సూచించినవీలైన తేదీలు

ఢిల్లీ, మార్చి 15: ఈ 1951 సం॥ నవంబరు డిసెంబరు మాసంలోనే తూర్పుపంజాబులోని ఎన్నికలు పూర్తికావలు. తూర్పు పంజాబులోని లాహౌలులోను, స్పితిలోను శీతకాలము ప్రవేశించక పూర్వమే ఎన్నికలు జరుగవలెనని ఎన్నికల కమిషనరైన యస్. సేనుగారిని తూర్పు పంజాబు ప్రభుత్వము కోరెను. ఆ ప్రాంతములలో చలికాలం ప్రవేశిస్తే నేల అంతయును మంచుగడ్డలతో కప్పబడును గనుక, జూలైలోగాని, ఆగస్టుమాసములోగాని అచటి ఎన్నికలను జరుపవలెనని కోరబడెను. కాని దేశమంతటను జరుగవలసిన ఎన్నికలు 1951 డిసెంబరు మాసాంతమునకు మాత్రమే పూర్తికావలవు. అన్నిరాష్ట్రములలోను అసెంబ్లీ సభలకున్ను, స్టేటుకౌన్సిలు సభలకున్ను ఎన్నికలు 1951 డిసెంబరుకు పూర్తియైనప్పటికిన్ను, భారత ప్రభుత్వాధ్యక్షుని ఎన్నికమాత్రము 1952 ఫిబ్రవరి మాసమధ్యమునకు మాత్రమే పూర్తికావలదు. ఏ రాష్ట్రములో ఏ తేదీలయందు ఎన్నికలు జరుగునటకు వీలనుకో తెలియజేయవలసినదిగా ఆయారాష్ట్ర ప్రభుత్వములను ఎన్నికల కమిషనరు కోరెను. మద్రాసురాష్ట్రములో డిసెంబరు మాసంలో మొదటి మూడువారములందు జరుగవలెననియు, మొత్తము మీద నోటింగు జరిగే దినములు 7 ఉండవలెననియు తెలియజేయబడెను.

బొంబాయి రాష్ట్రములో డిసెంబరు మొదటివారములో ఒక్క వారంరోజులలోనే పూర్తి కావచ్చునని సూచింపబడెను. అస్సాంరాష్ట్రములో డిసెంబరు 5 నుండి డిసెంబరు 29 వరకు 25 దినములకాలము పట్టునని సూచింపబడెను. కారణమేమనగా అస్సాము రాష్ట్రములో అనేక ప్రాంతములు సులభంగా అందుబాటులో లేవు.

తిరువాన్కూరు - కొచ్చిను నవంబరు 2 వారం మొదలుకొని డిసెంబరు 2వ వారం వరకు, మైసూరు డిసెంబరు 8 మొదలు డిసెంబరు 18 వరకు, బీహారు డిసెంబరు 8 మొదలు డిసెంబరు 15 వరకు, మధ్యప్రదేశ్ నవంబరు 19 నుంచి డిసెంబరు 20 వరకు, హైదరాబాదు నవంబరుమాసం అంతా, పంజాబు నవంబరు 26 మొదలు డిసెంబరు 21 వరకు, మధ్యభారత్ డిసెంబరు చివరి 3 వారాలలో, సౌరాష్ట్రం నవంబరులో, ఢిల్లీ నవంబరు మొదటివారంలో.

మూడురాష్ట్రములలో తప్ప అన్నిరాష్ట్రములలోను నియోజకవర్గములు నిర్ణయింపబడెను. ఈ ఎన్నికల తేదీలను ఆఖరునిర్ణయం చేసే మార్చి మాసాంతమునకు ఎన్నికల కమిషనరైన సుకుమారసేనుగారు కేంద్రప్రభుత్వ మంత్రివర్గమునకు తెలియజేసెదరు. ఆ నిర్ణయములు ఇండియా పార్లమెంటు ఎదుట నివేదింపబడును. తూర్పుపంజాబులోని ఎన్నికలకు వోటర్లపట్టీకలు ఇవలనే పూర్తియబడెను. నియోజకవర్గములను నిర్ణయించెడి కమిటీ త్వరలోనే సమావేశమై నియోజకవర్గములను సవరింపబడిన వోటర్ల పట్టీకను అనుసరించి

(2-వ పేజీ చూడుడు)

హైదరాబాదులో ఏటా 50 వేలటన్నుల చక్కెర ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీ

దేశంమొత్తమీద బ్రహ్మాండమైన యంత్రాగారం: కొత్తయంత్రానికి పరిశ్రమలమంత్రి ప్రారంభోత్సవం

హైదరాబాదు, మార్చి 15 : హైదరాబాదు ప్రభుత్వ ఆర్థిక; పరిశ్రమలశాఖమంత్రి శ్రీ కె. వి. ఎస్. రావుగారు యిచ్చటికి 110 మైళ్ల దూరమున నున్న [illegible] నిజాం చక్కెర ఫాక్టరీయందు క్రొత్త యంత్రము ప్రారంభించిరి. ఈ విస్తరణవల్ల ఈ ఫాక్టరీ భారతదేశమునందలి చక్కెర ఫాక్టరీలన్నిటికంటె పెద్దదై, నాలుగు నెలలలో 5 లక్షల టన్నుల చెరుకుగడనుండి సారములేని సాలులకు 50 వేల టన్నుల చక్కెర ఉత్పత్తి చేయునని చెప్పుచున్నారు. ఫాక్టరీ ప్రాంతములో చెరుకుగడ పాకు లో నున్న ఫలితమికూడ దాదాపు 20 వేల ఎకరములవరకు పెరుగును. ఈ క్రొత్తయంత్రము పనిచేయు నారంభించి సాలుకు 50 వేల టన్నుల చెక్కెర ఉత్పత్తి చేయునప్పుడు హైదరాబాదు సంస్థానము ఇతర ప్రదేశములనుండి చక్కెర తెప్పించుకొనవలసిన అవసరముండదని మంత్రి శ్రీ రావుగారు చెప్పిరి. రయితులు తమ భూములలో ఎక్కువ చెరుకుగడ పండించి ఫాక్టరీ తన లక్ష్యమును సాధించుటకు తోడ్పడవలెనని శ్రీ రావుగారు ఉద్బోధించిరి. హైదరాబాదు సంస్థానములో తుంగభద్రాప్రాజెక్టువల్ల అభివృద్ధియగు ప్రాంతములయందు మరియొక చక్కెరఫాక్టరీ నిర్మాణమునకు అవకాశము కలదని శ్రీ రావుగారనిరి. ఫాక్టరీ ప్రాంతములో కొర్రగుటలనుగాను క్రొత్తగా నిర్మించిన యింట్లను కార్మికశాఖమంత్రి శ్రీ వి. బి. రాజారావు తెలిపిరి.

అమెరికాలో ద్రవ్యోల్బణ అరికట్టకపోతే

రక్షణకార్యక్రమంభగ్నమయే ప్రమాదం

ప్రభుత్వ నాయకులకు ఆర్థికస్థిరీకరణ సంస్థ అధిపతి ఎరిక్ జాన్‌స్టన్ హెచ్చరిక

వాషింగ్టన్, మార్చి 15 : "అమెరికాలో విజృంభిస్తున్న ద్రవ్యోల్బణ ప్రమాదాన్ని ఎదుర్కొనటంలో ప్రభుత్వం ఇంకా గట్టిగా తోడ్పడకపోతే, రక్షణ కార్యక్రమం యావత్తూ భగ్నం కాగలదు" అని అమెరికన్ ఆర్థిక స్థిరీకరణ సంస్థ అధిపతి ఎరిక్ జాన్‌స్టన్ నేడు రక్షణసన్నాహాలబోర్డు సమావేశంలో, ప్రెసిడెంట్ ట్రూమన్ మొదలయిన ప్రభుత్వ నాయకులను హెచ్చరించారు.

దేశ ఆర్థిక వ్యవస్థను దిట్టపరచడానికి తాను నిర్వహిస్తున్న కార్యక్రమానికి ఎవ్వరు తోడ్పటం లేదంటూ, ఆయన వివిధశాఖల మంత్రులనూ, సేరుసేరు వరసగా, విమర్శించినట్లు అధికారవర్గాలు చెప్పుతున్నారు. ప్రెసిడెంట్ ట్రూమన్, రక్షణసన్నాహాల బోర్డు ఆర్థిక స్థిరీకరణ సంస్థకు ఇంకా తోడ్పడకపోతే, అసలు ధరలనూ, వేతనాలనూ నిలకడ చేసేందుకే ప్రయత్నించటం అనవసరమని జాన్‌స్టన్ విమర్శించినట్లు తెలుస్తున్నది.

రక్షణమంత్రి మార్టన్ ఈయన వాదాన్ని సమర్థిస్తూ, ధరలు పెరిగిపోతున్నందువల్ల రక్షణ వ్యయం పెరిగిపోయి, జాతీయ సైనిక ప్రణాళిక క్షీణిస్తున్నదని హెచ్చరించినట్లు కూడా తెలుస్తున్నది.

కొవ్వూరువద్ద బస్సు ప్రమాదం

కొవ్వూరు, మార్చి 15: నిన్న బోలవరము నుండి ఇచ్చటకు వచ్చుచున్న బస్సు కాపవరమువద్ద బోల్తాకొట్టినది. 9 మందికి గాయములు తగిలినవి. ఇద్దరు ప్రయాణీకులు తీవ్రముగా గాయపడినందున వారికి ఏలూరు ఆస్పత్రిలో చికిత్స చేయుచున్నారు.

బందముతోనున్న ఒక ఆవు అడ్డము రాగా డ్రైవరు బస్సును తప్పించబోయినట్లు, బస్సుతోపాటు ఆవుకూడా తప్పుకోబోగా, అకస్మాత్తుగా బ్రేకులు వేయవలసిన వేగముగావచ్చిన బస్సు బోల్తాకొట్టి ప్రమాదము సంభవించినట్లు తెలియుచున్నది. బస్సులోని వారు బస్సులో 'ఓవర్ లోడు' యున్నదని పోలీసులకిచ్చిన వాఙ్మూలములో తెలిపిరి.

మద్రాసు రాష్ట్రానికి 2 లక్షల టన్నుల బియ్యం

1951 కి మొత్తం సప్లయి : భారత ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 15 : ఇదివరకు ప్రత్యేకించిన ఒక లక్ష టన్నుల బియ్యం కాకయింకొక లక్ష టన్నుల బియ్యమును 1951 సం॥ములో మద్రాసు రాష్ట్రమునకు సరఫరా చేయ భారత ప్రభుత్వం వారు నిర్ణయించియున్నారు. పాకిస్థాన్ భారత వాణిజ్య ఒప్పందమువల్ల ఆహార పరిస్థితి కొంత చక్కబడుట చేత మద్రాసుకు ధాన్యం సరఫరాను వారు ఒక లక్ష టన్నుల నుండి రెండు లక్షల టన్నుల వరకు పెంచియున్నారు.

నెలాఖరున పాకిస్థాన్ బియ్యం సప్లయి

కరాచీ, మార్చి 15: పాకిస్థాన్ - భారత వాణిజ్య ఒడంబడిక ననుసరించి భారతదేశమునకు పాకిస్థానీ బియ్యము తీసికొని వెళ్లుటకు ఓడ ఈ మాసాంతమున యిచ్చటనుండి బొంబాయికి బయలు దేరి వెళ్లునని తెలియుచున్నది.

భారత ప్రభుత్వ వ్యవసాయ శాఖ అసిఫీ అధికారి శ్రీ గురుబక్షానీ గారు గత సోమవారం నాడు ఢిల్లీనుండి యిచ్చటికి వచ్చియుండిరి. ఈయన నేడు పాకిస్థాన్ ప్రభుత్వము భారత దేశమునకు అమ్ము నుద్దేశించుచున్న బియ్యమును తనిఖీ చేసిరి. పాకిస్థాన్ ప్రభుత్వాధికారులు శ్రీ గురుబక్షానీగారి నుండిరి. కొన్ని రోజుల పాటు తనిఖీ జరుగును.

నగరివద్ద అగ్నిప్రమాదం

నగరి, మార్చి 10: సమీప గ్రామమైన కంబట్టులో మారిజవాడాలో గల 11 నివాసగృహములు అంటుకొని 18 ఇండ్లు కాలిపోయినవి. సుమారు రూ 2500/- ఆస్తినష్టం సంభవించినట్లు అంచనా వేసిరి.

ఇటలీ తిరిగి సంపూర్ణ ఆయుధ ధారణ

అవసరమని ప్రధాని డీగాస్పెరీ ప్రకటన

లండన్, మార్చి 15 : "ఇటలీ తిరిగి సంపూర్ణ ఆయుధధారణ జరపాలి. దానితో పాటుగా సాంఘిక వ్యవస్థను దృఢంగా ఉంచుటానికి కావలసిన సాంఘిక సంస్కరణలను కూడా అమలు జరపాలి" అని ఇటలీ ప్రధాని డీగాస్పెరీ నేడు ఉత్తర అట్లాంటిక్ ఒప్పంద దేశాల ప్రతినిధులకు తెలియజేశారు.

అట్లాంటిక్ ఒప్పందపు దేశాలన్నిటికీ వ్యక్తిమయిన బలగాలు ఏర్పడాలనీ, దాని వల్లనే శాంతి భద్రతలు రక్షించ బడతాయని ఆయన అన్నారు.

ట్రీస్టే: బ్రిటిష్ వైఖరి

ఇటీవల బ్రిటిష్, ఇటాలియన్ ప్రధానులు జరిపిన సంప్రదింపులనుసరించి నేటి ఉదయం పత్రికా అధికార ప్రకటనలో, ట్రీస్టే నగరాన్ని ఇటలీకి ఇచ్చి వేయాలని 1948 లో చేసిన ప్రకటనకే బ్రిటన్ తిరిగి స్థిరం చేసింది. యుగోస్లావియాతో సమాధానం కుదుర్చుకోవాలనే ఇటలీ కోరుకున్నట్లు కూడా ప్రకటించబడింది.

గంటల పంచాంగం

విశ్వావసు సం॥ ఫాల్గున శు॥ నవమి
1951 సం॥ మార్చి 17 శనివారం
శ॥ నవమి ప 2-38 అర్ధ రా 1-1 వర్జ్యం రా 2 12 ల 8-58 కు.
కు॥ దశమి మార్చి 18 ఆదివారం
ఆ॥ దశమి ప 4-28 పున ప 3-23 వర్జ్యం రా 12-1 ల 1.44 కు.

ఆంధ్రపత్రిక

ఒకటి లేయని యొనరించిన సరవని,
ఉత్ప్రియము తన మనంబున కగు దా
కొంటంబు నవినేయకునికి పరాయణము
పరమదర్మపథముల్ కెల్లన్. (మహాభారతము)

విశ్వావసు సం॥ ఫాల్గున శు॥ నవమి
శనివారం

సారస్వత పరిషత్తులు

రాజకీయ, ఆర్థిక రంగములలో వలెనే సాహిత్య, సారస్వతరంగములందును ఇటీవల అనేక సిద్ధాంతములు, వాటి నాధారము చేసుకొని అనేక వాదములు బయలుదేరినవి. రాజకీయార్థిక రంగములందు ప్రారంభమైన సంఘర్షణలు భాషా సారస్వత రంగములకును వ్యాపించినవి ఏకఆశయములుగల రాజకీయ వేత్తలు తమ ఆశయసాధనకు వివిధ వర్గముల, శక్తుల సంఘటితపరచినట్లే సారస్వత, సాహిత్యరంగములందును సంఘముల స్థాపన ప్రారంభమైనది. అట్టి ప్రయత్నముల ఫలితమే ఆంధ్ర సారస్వితపరిషత్తు, సాహితీ సమితి, నవ్యసాహిత్యపరిషత్తు, అభ్యుదయ రచయితల సంఘము మొదలైనవి.

సంఘ నిర్మాణోద్యమము అభివృద్ధి పొందుటలో రచయితలలో కూడ వర్గచైతన్యముకలిగెను. వృత్తి, ఆర్థిక స్థితినిబట్టి సాహితీవరులందరు ఇంచుమించు ఒకేవర్గమునకు చెందిన వారైనను, వీరు తమ పరిసరముల ప్రభావమునకు స్వీయజీవితాశయములకులోబడి తదనుగుణముగ వేరువేరు సంఘములలో చేరుట సంభవించెను. తుదకు దేశ, ప్రాంతీయ, ప్రపంచ రాజకీయరంగమున ప్రజ్వరిల్లిన సంఘర్షణలు సారస్వత ప్రపంచమునకు విస్తరించి రచయితల నిర్మాణాత్మక కృషికి అవసరమైన ప్రశాంతత లేకుండ చేసెను రాజకీయార్థిక, సాంఘిక రంగములందువలెనే సాహిత్య రంగమునను 'విప్లవము' రావలెనను సిద్ధాంతము ప్రచారమై రచయితల విప్లవోన్ముఖులచేయసాగెను. యథార్థమునకు నేడు సాహితీపరులలో కావలసినది, వారు సాధింపవలసినది బాహ్యవిప్లవముగాక అంతర్విప్లవము.

ప్రారంభదశలో ఈ విప్లవము-తిరుగుబాటు అనుట సమంజసము కావచ్చును-ఒక సంఘముపై మరొక సంఘము జరిపిన తిరుగుబాటుగ మాత్రమె యుండెను. ఇందువలన సాహిత్య రంగమున అత్యంతావశ్యకమైన ఐక్యతకు తీరని ప్రమాద మేర్పడినది. సాహితీపరులు సాహిత్యపవిత్రలక్ష్యమును ఒక విధముగ విస్మరించుటకూడ జరిగినది. కళ కేవలము కళకొరకే యనువాదమునకును, అది ఎట్టి కళయైనను ప్రజలకు సన్నిహితముగనుండి, ప్రజకు ఉపయోగకారిగ నుండకపోయిన అది కళ కాదను వాదమునకును తీవ్ర సంఘర్షణ ప్రారంభమైనది.

నవ్యసాహిత్య పరిషత్తు కొంతకాలము ఈ రెండు వాదములకు మధ్యస్థమార్గమును అవలంబి ఆంధ్ర సారస్వతాభివృద్ధికి యోరింతకో వాదము చేయుటలిగెను. అటు సాహితీ సమితి ధోరణికి, ఇటు అభ్యుదయ ధోరణికి కూడ నవ్య సాహిత్యపరిషత్తు స్థానమిచ్చెను. అయితే సాహితీ సమితి సభ్యులు కీట్స్, షెల్లీ, బ్రౌనింగ్, వర్డ్స్‌వర్త్ మున్నగు కవులధోరణిని అనుసరించుచు స్టైల్, ఎడిసన్, జాన్సన్ మున్నగు రచయితల ననుసరించి క్లబ్ మనస్తత్వమును అలవరచుకొని యున్నందున నవ్యసాహిత్య సంపూర్ణ వికాసమునకు దోహదము చేయలేకపోయిరి. సాహితీసమితి ఒక సాహిత్య సంస్థగ గాక కేవలము మతి సీతమువలె నేడు నిలచియున్నది. కిను కనే నవ్యసాహిత్య పరిషత్తు, అభ్యుదయ రచయితల సంఘము నకు పన్నిహితమై రెంటి సమ్మేళనకు అవకాశ మేర్పడి, అట్టి సమ్మేళనము అనివార్యమైనవుడు సాహితీ సమితి యున్నత్వముగల రచయితలు ఆ క్లబ్‌ను పునరుద్ధరించుట జరిగినది. ఇందువలన ఆంధ్ర సారస్వతమునకు తీరనిహాని జరిగినది. నవ్యసాహిత్య పరిషత్తు దాదాపు రద్దయిపోయి, ఆ పరిషత్తు ఆధారముగ నున్నవారు కొందరు అభ్యుదయ రచయితలసంఘములో చేరిపోవుట, అందుకు సమ్మతింపలేనివారు నిస్పృహులై అజ్ఞాతమునకు వెళ్లుట జరిగెను.

విభిన్న సిద్ధాంతముల సమన్వయము చేయుట సాధ్యముగాక పోవచ్చును. కాని సాహిత్యమున భావము ప్రధానమా భాష ప్రధానమా యను వాదములను సమన్వయముచేసి 'త్యాగరాజు కృతుల' వలె రెంటిని మేళవించి నవ్య సాహిత్యసృష్టికి కృషిచేయుట అసాధ్యముగాదు. అట్టిది జరిగినప్పుడే అమరసాహిత్యము ఏర్పడును. "బాల రసాల సాలసవల్లవకోమల కావ్య కన్యకన్.....సత్కవుల్ హాలికులైనసేమి గహనాంతరసీమల కందమూల కౌద్దాలికులైనసేమి" అను బమ్మెరపోతన నేటి నిర్వచన ప్రకారము అభ్యుదయకవి గాకపోవచ్చును. మహాభాగవతము ప్రజాసాహిత్యమూ గాకపోవచ్చును. కాని ఆంధ్ర సాహిత్యమునందు పోతరాజు భాగవతమునకుగల స్థానమును, ప్రజాబాహుళ్యమునందు ఆ మహాగ్రంథముపైగల యభిమానమును కాదన ఎవరికిని వీలుగాదు.

భావప్రధానముగ, సంఘసంస్కరణవాది కందుకూరి వీరేశలింగము వంటివారు నేడు అభ్యుదయ రచయితలైరి. భాష ప్రధానముగ గిడుగు వెంకటరామమూర్తి పంతులుగారు అభ్యుదయ రచయిత యనెయ్యెను. గురజాడ అప్పారావు గారు భావము, భాష రెంటి యందును అభ్యుదయ మార్గమును అనుసరించి అభ్యుదయ రచయితల సంఘమునకు ఆద్యాభ్యుదయకుడయ్యెను.

భావమే ప్రధానమన్న భావకవులకును, 'ప్రజాసాహిత్యము ప్రజాసాహిత్యము' అని నినాదములు చేయు అభ్యుదయ రచయితలకును సూత్ర ప్రకారము వ్యత్యాసము లేనట్లే కన్పించును. కాని నేటి సారస్వత రంగమున జరుగుచున్న సంఘర్షణ ఈ రెండు వర్గములకే. ప్రజలగురించి ప్రౌఢమైన ప్రబంధ భాషలోగల గ్రంథములు ఇటు ప్రజాసాహిత్యమగును; అటు ఆంధ్ర సారస్వతమునందు ప్రముఖ స్థానమును పొందవచ్చును. అయితే ప్రజాసాహిత్యము, ప్రజాస్వామికము వలెనె, ప్రజలకొరకు, ప్రజలగురించి, ప్రజలచే వచింపబడవలెనను వాదము నేడు ప్రబలముగ నున్నది. మొన్న ఢిల్లీలో భారతజాతీయ సాహిత్య పరిషత్తుకు అధ్యక్షతవహించుచు భారత ప్రభుత్వ విద్యాశాఖా మంత్రి మౌలానాఆజాద్ ప్రభుత్వము హిందీ భాషకిచ్చిన గౌరవమునకు తిగినట్లుగ ఆభాషాసాహిత్యము లేదని విచారింపవలసిన పరిస్థితులు ఏర్పడుటకు ఈనాడు ప్రబలముగనున్న ఈ దృక్పథమె కొంతవరకు కారణమని చెప్పవచ్చును. ప్రబంధసాహిత్యము ప్రజాసాహిత్యముగ మార్పు చెందవలెనని ఆందోళన చేయుచున్నందు వలన ఉత్తమసాహిత్యమునశ్నటికిలభింపదు. రాజాశ్రయముతో ఏర్పడిన సాహిత్యము, సాహిత్యముగానున్న మరొక వర్గ ఆశ్రయముతో సృష్టియైన సాహిత్యము ఉన్నతసాహిత్యముకాగలదా? నేడు సాహిత్యము అటు ప్రభు ఆశ్రయమూ ఇటు ప్రజాశ్రయము లేక కేవలము రాజకీయ సిద్ధాంతాశ్రయమగుచున్నట్లు కన్పించును. రాజాశ్రయము అవాంఛనీయమైనె రాజకీయాశ్రయమూ అంతే.

'విశ్వశ్రేయం' కావ్య ఉద్దేశ్యమట్టి మనకావ్య సాధనే సాహిత్య లక్ష్యం. ఆ మహాకావ్యమే సాహిత్యము. అట్టి కావ్యరచనకు దోహదము చేయుకిలిగినవిగ నుండవలెను సాహిత్య పరిషత్తులు. భారత ప్రభుత్వాశ్రయముతో ఏర్పడనున్న సాహిత్య పరిషత్తు ఈ బాధ్యతను ఎంతవరకు నిర్వర్తింపకలుగునో చూడవలసి యున్నది. లోగడ ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస సంఘము జాతీయసాహిత్య పరిషత్తును స్థాపించెను. నేడు దేశమున ప్రతి రాజకీయపక్షమునకు ఒక సారస్వత పరిషత్తు ప్రచారాంగముగ నుండుటున్నది. రాష్ట్రప్రభుత్వమే స్థాపించి భాషాసమితి ఇటు భాషనుగాని అటు సాహిత్యమునుగాని ఇంతవరకు వృద్ధిచేయలేకపోయెను. ఆస్థానకవుల నేర్పరచినందున కవులకు దేశమునందు ఆదరణ హెచ్చలేదు. కవుల స్థితిలో మార్పులేదు.

రచయితలు స్వతంత్రముగ పూనుకొని భావదాస్యమునకుగాని భాషాదాస్యమునకుగాని గురిగాక పి. యి. యన్. వలె సమష్టి కృషిచేయవల్సిన కొంతప్రయోజనము ఉండవచ్చును. అట్టి ప్రయత్నములు ఫలప్రదమగుటకు ప్రభుత్వము దోహదము చేయవచ్చును. నేడు ఆంధ్ర దేశమున సజీవముగనున్న సారస్వత పరిషత్తు ఒక్కటి లేదనియే చెప్పవలెను. ఆంధ్ర రచయితలు, సాహితీపరులు భాషాభిమాన దురభిమానములకు, భావఅభిమాన దురభిమానములకు ప్రాధాన్యమివ్వక సాహిత్య అభివృద్ధి లక్ష్యముగా ఇట్టి పరిషత్తు నొకటి ఏర్పరచుకొని రచయితలలో నేడు ప్రబలిన వైరాగ్యమును తొలగించుట ప్రధానావసరముగ కన్పించుచున్నది.

దేశీయ వైద్య విద్యార్థుల అవస్థలు

అసెంబ్లీలో విరామప్రతిపాదన నిరాకరణ

మదరాసు, మార్చి 16: నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరములు అనంతరము యంగైశెడ్ పీఫుల్స్‌పార్టీ సభ్యుడు జనాబ్ సలాం సాహెబ్ దేశీయ వైద్యకళాశాలవిద్యార్థులఅవస్థలు గురించిన్నీ, విద్యార్థుల ఎడల ప్రభుత్వము చూపుచున్న అమానుష విధానము గురించిన్నీ ఈవిషయమును సక్రమముగ పరిష్కరించలేకపోవుటవలన ఏర్పడిన అవసర పరిస్థితి గురించిన్నీ చర్చించుటకు అసెంబ్లీని వాయిదావేయవలెనని విరామతీర్మానము ప్రతిపాదించిరి.

స్పీకరు శ్రీ కె. శివషణ్ముగంపిళ్లై తీర్మానపాఠమును చదివి ఈవిషయము ఏ మంత్రి అత్యవసర విషయము కాదనియు ఈ విషయము మరో రూపములో అసెంబ్లీలో ప్రస్తావనకు వచ్చినదనియు అదిగాక మెడికల్ డిమాండ్సులో ఈవిషయమై చర్చించుటకు అవకాశమున్నదనిని.

పలాం తమ తీర్మానం ఉద్దేశ్యమునుగురించి చెప్పుచు ఒకసారి ఈవిషయము అసెంబ్లీముందుకు వచ్చినదనూ దరిమిలా ప్రభుత్వమువారు 200 విద్యార్థులను హాస్టలు ఖాళీ చేయమనుటవలన వాళ్లు అంగుళాలో ముఖ్యముగ స్త్రీలు నిరాశ్రయులైరనియు, ముఖ్యమంత్రి ఈవిషయమును పరిష్కరించ లేకపోయిరనిరి. విద్యార్థులను హాస్టలులో వుండ నిచ్చిన ప్రభుత్వమునకు పోయేది ఏమీలేదు. వారిని అమానుషముగ చూచిరి. ఇటువంటి చర్య దేశంలో మరెక్కడా కనివిని ఎరుగమనియు, ప్రతిపాదన క్రమముగనే వున్నదనిరి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం గారు లేచి అసెంబ్లీలో ఈ విషయము వచ్చిన తరువాతి అనేక సంఘటనలు జరిగినవనిరి.

ఆ విషయమే మరల ఇంకోరూపముగ అసెంబ్లీ ముందుకు వచ్చిందని స్పీకరు చెప్పగ విశ్వనాథంగారు 200 మంది విద్యార్థులను హాస్టలు నుండి తరిమి వేసినదనియు, కాలేజీని మూసి వేస్తామని బెదరించుచున్నారనిరి.

ఒకసారి ఈ విషయము అసెంబ్లీలో ప్రస్తావించబడినందునను, త్వరలో ఈ విషయమును చర్చించే అవకాశమున్నందునను పలాం ప్రతిపాదన క్రమవిరుద్ధమని స్పీకరు తీర్మానించి నిరాకరించిరి.

హిందీ తరగతులు

రాయపురంలో మన్నారుస్వామి కోవిల వీధియందు టి. యు. సి. ఎల్. భవనంలో 17వ నేదీ నుండి సాయంకాలము లందు హిందీ తరగతులు ఏర్పాటు చేయబడినవి.

'కృష్ణాలో కమ్యూనిస్టు ఉధృతం తగ్గింది'

పోలీసుశాఖ పద్దుపై చర్చకు ఆర్థికమంత్రి జవాబు

మద్రాసు, మార్చి 15: నేడు అసెంబ్లీలో పోలీసుపద్దుపై జరిగిన చర్చ చాలదని పలాంగారు అనుమతి నాదరంగా మద్రాసు అసెంబ్లీనుంచి వెళ్లిపోయిరి. సర్వశ్రీ సుబ్బరాయం ఇద్దుమూ ఆర్థికమంత్రి కమ్యూనిస్టు ఉద్యమం కృష్ణాజిల్లాలలో క్రింద పేర్కొనబోవు పోలీసుశాఖకు తగ్గినదనిరి.

కోత తీర్మానములు ప్రతిపాదించ ప్రతి సభ్యునికి హక్కు ఉన్నదని, వ్యవధిని స్పీకరు నిర్ణయించవచ్చు ననియు, విశ్వనాథంగారు చెప్పిరి.

అబ్బులీ పలాంగారు గుంటూరులో చాలా సంఘటనలు జరిగినందున 2½ గంటలే ఈపద్దుపై చర్చ జరిపించినందున తాము అనుమతి తెలుపుతూ బయటకు వెళ్లిపోవుచున్నామని వెళ్లిపోయిరి. పోవచ్చునని స్పీకరు అనిరి. అందరు మాట్లాడిన వ్యవహారం సాగరు గనుక పార్టీనాయకులు కార్యక్రమానికి అంగీకరించారు గనుక దీనికి తాము బాధ్యులం కామని స్పీకరు తెలిపిరి. హమీద్ ఖాన్‌గారు తాము బాధ్యులంగామనిరి. ప్రభుత్వం కార్యక్రమం నుంచి నామనగా మంత్రిగారు రెండుపద్దుల చర్చ వాయిదావేయుట తప్ప మార్పుచేయ లేదనిరి.

మంత్రి సమాధానం

సభానాయకులు రెజవాడ గోపాలరెడ్డిగారు మాట్లాడుచూ పదిమంది మాట్లాడినా పోలీసులను అంతగా విమర్శించలేదనిరి. వారి జీతములు పెంచవలెనని కొందరు సూచించిరి. గుంటూరు, కృష్ణా జిల్లాలలో పరిస్థితులుమారినవి. గాని పరిస్థితులు పూర్తిగా అదుపులోకి రాలేదు. అంధ్రకొరముల్లోవచ్చి అమాయకులై గ్రామములను ఎదుర్కొనుచున్నారు. క్రింద పేర్కొనదాకన్న ఈ ఏడాది పరిస్థితి అంత తీవ్రంగాలేదు. పోలీసుశాఖపై ఇంతెబ్బు ఎందుకు వచ్చించవలెనో గౌరవసభ్యులాలు గ్రహించలేక పోయినది.

జిల్లాధికారులు ఉన్నపుడు ప్రజలకు వారు బాధ్యులుగాగు. ఇప్పుడు మంత్రులు ప్రజలకు బాధ్యులుగావున ఈ ఏర్పాటు చేయవలసి ఉన్నది. రంగూన్‌లో సూర్యోత్సవయాత్రానంతరం ప్రజలు మున్సిపల్ పరిమితులు దాటిపోగల స్థితిలేదు. విజయవాడ, తిరుచునాపల్లి మున్నగు పట్నాలు రవాణాదారులు భగ్నమైన వనుకోండి. అప్పుడు మనం విమానాలపైనే పోవలె. మలయా, సయాం, ఇండోనీషియా మున్నగుదేశములు, ప్రపంచ పరిస్థితిని మనం గమనించవలెను. ప్రజలదారిద్ర్యం, అధికధరలు, ఆహారకొరత, కార్మికతగవులు, ఇవన్నియు అశాంతికారణములే. ఒక్క రాత్రిలో ప్రజల ఆర్థికస్థితి బాగుపడదు. దీర్ఘకాల ప్రణాళిక అమలుచేసి నందువల్ల ప్రజల పరిస్థితిని బాగు చెయ్యవచ్చు. దీనికి అంతేశాంతి అవసరం. అందుకు హెచ్చుఖర్చు చెయ్యవలెను. ఒకవంక ఖర్చు హెచ్చునని మరొకవంక జీతములు పెంచమను చున్నారు.

జేమ్ అమీరుద్దీన్: సంఖ్య తగ్గించండి.

ఆర్థికమంత్రి:-సంఖ్య తగ్గించండి హెచ్చు జీతాలిస్తే వాళ్లు ఎక్కువతిని, బలిసి, పని చెయ్యరు. (నవ్వు).

ఆర్థికమంత్రి:-నాల్గేళ్ల క్రితం 16½ జీతం వచ్చే పోలీసుకు ఇప్పుడు అంతా కలుపుకొని 61½ రూ॥ లకు పెరిగినది. ధరలుగూడా పెరిగినవనుకోండి. ఉన్న రాష్ట్రాల్లో మన రాష్ట్ర రాజకీయపార్టీల వత్తిడి పోలీసులపైన, మరి ఏశాఖపైన పనికిరాదు. ప్రభుత్వోద్యోగులు ద్వేషరాగాన రహితంగా వర్తింపవలెను. ప్రజలు పోలీసులకు అపరాధులను పట్టిఇవ్వనట్లో పోలీసులపని కష్టం. పార్టీ నాయకుల సహకారం వాంఛనీయం. కాంగ్రెసువారి ప్రచారం పోలీసులు ఉద్యోగాలు చేయనవసరంలేదు. గాని ప్రభుత్వోద్యోగికి ప్రభుత్వ విధానంతో ఏకీభవించక పోయినా పోయి నా చాటు మాటుగా ప్రజలను 'నీమంత్రిదగ్గరకు పో, మీ ఎం. ఎల్. ఎ. దగ్గరకు పో' అని అవహేళనకు పూనుకోరాదు. గత ఐదేండ్లలో ప్రభుత్వంజేసిన మేళ్లను ప్రచురించి మంచిచెడ్డలను ప్రజలు నిర్ణయించుకోవలెనని కోరనున్నాము. ఎన్నికలలో పోలీసులు కాంగ్రెసువారికి పనిచేయ నవసరంలేదు. హరిజనులకు పీలైనన్ని కార్యక్రమములు జరిగినవిగాని ఆర్థికస్థితివల్ల ఏర్పడిన దుస్థితికి అంతగా ప్రత్యేకం ఏమీ చేయలేము. కాట్టో, నాయుడో హరిజనుని ఇంటికి రానివ్వక పోతే ప్రభుత్వం ఏమీ చేయలేదుగాని సంఘంలో ఆపోకార్యాలు స్థంభించేవారిపై చర్య గైకొనగలరు. ఎక్కడ ఏమి జరిగిన హరిజనులు అమాయకులని చెప్పలేము. అక్రమంగా కొన్ని స్థలాలు ఆక్రమించిన ఇబ్బంది రావచ్చు. కొన్నిచోట్ల అవర్గులు కొన్నిచోట్ల సవర్గులు అపరాధులు గావచ్చు. అందువల్ల సవర్గులంతా అపరాధులు, అవర్గులు నిరపరాధులు అనిచెప్పలేము.

కార్యయ్యగారు: గతిచరిత్రచూస్తే జస్టిస్ పార్టీరోజుల్లో గూడా పోలీసులు ఇంత అక్రమంగా హరిజనుల హింసించలేదు. సవర్గులు పోలీసులను పోషిస్తునందున వారి ఉప్పుతిని వారి ఆట ఆడుతున్నారు.

అందువల్ల చిన్న ఉద్యోగినుంచి డి. సి. ఎస్. పి. వరకు హరిజనులకు ప్రాతినిధ్యం ఇవ్వవలెను.

శ్రీ గోపాలరెడ్డి:- హరిజనులను ఈ మధ్యన పోలీసుశాఖలో అధిక ఉద్యోగములో ఇవ్వబడినవి. హరిజనులైనంతమాత్రమున అంతా సత్యహరిశ్చంద్రులేనని నాకన్పించ

'అహింసా సూత్రబద్ధమైన మన ప్రాచీన సంస్కృతిని సంతరించాలి'

లాల్‌ఖిల్లాలో అఖిలభారత సాంస్కృతిక సభ!

రిపబ్లిక్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ప్రభృతుల ఉద్బోధ

న్యూఢిల్లీ, మార్చి 15: మన సర్వస్వమైన నైతికభావనకీ, అనాది నుంచీ ఏది మూలసూత్రమో ఏసూత్రాన్ని ఆలంబనంగా చేసుకొని భారతజాతి తనకు వాటిల్లిన జైవిక రాజకీయాలైన విపత్తులన్నిటినుండి చెక్కుచెదరకుండా బైటపడగల్గిందో ఆ అహింసా సిద్ధాంతాన్నే ప్రాతిపదికగా గ్రహించి భారతీయప్రజలు తమ అధునాతన సంస్కృతిని సంతరించుకోవాలని అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ఈవేళ ఇక్కడ వుద్ఘాటించాడు.

భారతదేశమంతటా ఒక సమీకృతమైన సంస్కృతిని రూపొందించి దానివ్యాప్తి అభివృద్ధులకు తోడ్పడడానికై అఖిలభారత సాంస్కృతిక పరిషత్తునొకదానిని నెలకొల్పాలనే వుద్దేశ్యంతో లాల్‌ఖిల్లాలో ఈ వేళ అఖిలభారత సాంస్కృతిక సమావేశం అంటూ ఏర్పాటు చేయబడింది.

ఈ సమావేశాన్ని ప్రారంభిస్తూ రాజేంద్రప్రసాద్ గారు యిలా వుపన్యసించారు: "మనది ప్రజాస్వామిక వ్యవస్థ. ఇట్టి వ్యవస్థలో వ్యక్తి స్వాతంత్ర్యాన్నిబట్టి ఒకవర్గానికి ఇంకోవర్గానికీ మధ్య లేదా, ఒకవ్యక్తికీ యింకోవ్యక్తికీ మధ్య అభిప్రాయ భేదాలు సంఘర్షణలు రావడానికి సావకాశం వుంది. కాని వాటన్నిటినీ సామరస్యంగా పరిష్కరించుకోడానికి మన సంస్కృతి ఒక చక్కనిమార్గం చూపెడుతోంది; అది మనకు చిరకాలాభ్యస్తమై, మన సంస్కృతిలో అనుస్యూతంగావస్తున్న అహింసా సూత్రం.

సాంస్కృతికంగా భారతదేశం ఐక్యం కావాలి, ఆయా ప్రాంతీయభాషల్లో వెలువడే సారస్వత గ్రంథాలని దేవనాగరలిపిలో ప్రచురించడం ఇందుకు మొదటిమెట్టు. ఆయా దేశభాషల్లోని రచయితలు తమతమ సొంత స్వతి రీతులను, శైల్యాన్ని ఒకరికొకరు వివరించుకుంటూ ఒకరి సారస్వతానికి ఒకరు సహాయకారిగా వుండాలి. ఇందుకు ఈ అఖిలభారత సాంస్కృతిక పరిషత్తు దోహదం చేయగలదని నా విశ్వాసం.

ఈ పారిశ్రామికయుగంలో నాగరకతలు పెంపెత్రుతుకు తెరువుకోసం నిర్దాక్షిణ్యమైన పోటాపోటీలు పడడం, తక్కిన జనాన్ని నొక్కేసుకుంటూ నుండుకు తోసుకుపోవడం నిర్దాక్షిణ్యంగా చేయ్యగలిగితే వారంతా సంస్కృతిగలవారన్నమాట. సంస్కృతిని గురించిన ఈ రకమైన కృత్రిమ అభిప్రాయాలు భారతీయులు తమ జాతి పడకతమకు [illegible] రకగతమైపోయిన అహింసా [illegible] పట్టుకొని వుండగలరని

పండిట్ నెహ్రూ ప్రసంగం

న్యూఢిల్లీ, మార్చి 15 భారత ప్రధాని పండిట్ నెహ్రూ ఈవేళ యిక్కడ అఖిలభారత సాంస్కృతిక సమావేశంలో వుపన్యసిస్తూ, మానవజాతికంతకీ శిరోధార్యం కాగల విశ్వజనీన సంస్కృతి నొకదానిని నిర్మించాలనీ, సంస్కృతిఅంటే అసలు నిర్వచనం ఏమైనప్పటికీ, అది కేవలం ఒక వ్యక్తికిగాని, ఒక వర్గానికిగాని లేక, చివరికి ఒక జాతికిగాని పరిమితమై వుండకుండా ప్రపంచపరిధిగా కాగల సత్తా అందులో ఇమిడివుండాలనీ అన్నారు

"ప్రపంచమంతట్లోకి తాము అధికులమనే గర్వంతో పాశ్చాత్యరాజ్యాల ప్రజలు ఈనాడు చాలా బాధపడి పోతున్నారు అల్లా మనంకూడా బాధపడడం మొదలుపెట్టక ఇతరులను అవగాహన చేసుకోడానికీ వారివద్దనుకు తెలియండి నేర్చుకోడానికీ, ప్రయత్నించాలి. సంస్కృతిఅనే మాటమీద ప్రపంచానికింతకు పోజు వున్నప్పటికి దాని యొక్క అసలుఅర్థం ఏమిటో నాకు ఇప్పటికీ తెలియలేదు. సంస్కృతిని ఫలానాఅని నిర్వచించడం అసాధ్యం. జీవితంయొక్క సర్వతోముఖవికాసానికి, నాగరకతకు ఆధారభూతమైనది. సంస్కృతి, క్రమశిక్షణ, సమిష్టికృషి, ప్రజాస్వామ్యం అనేది సంస్కృతియొక్క ప్రధాన లక్షణాలు అని మాత్రం చెప్పవచ్చు."

మున్షీ ఉద్బోధ

న్యూఢిల్లీ, మార్చి 16: భారతప్రభుత్వ ఆహార శాఖామంత్రి శ్రీ కె. ఎమ్. మున్షీ గారు ఈవేళ యిక్కడ లాల్‌ఖిల్లాలో అఖిలభారత సాంస్కృతిక సమావేశంలో వుపన్యసిస్తూ, "సంస్కృతి" అంటే జీవితవిధానం అనీ, ఒక పరమార్థం కోసమై చేసే కృషిఅనీ అన్నారు.

"ఆయా ప్రజలసమష్టి జీవితంలో ఇలా భిన్న భిన్న పరమార్థాలు అంతర్గర్భితాలై ఉండి వారి జీవిత విధానానికి ఒక విశిష్టత ఒక ప్రత్యేకత ఏర్పడుతుంది. ఈ పరమార్థంలు వస్తువై పోయినప్పుడు ఆ సంస్కృతి క్షీణత మొదలౌతుంది. ఈజిప్టు, గ్రీసు, రోమ్‌ల విషయంలో యింతే జరిగింది. భారతీయ సంస్కృతిమాత్రం యుగయుగాలుగా తన ఆపరమార్థాన్ని కనుమరుగు కానివ్వకుండా దృఢ్యథంలో నిలుపుకుంటూ వచ్చింగనుకనే ఎన్ని విపత్తులు వచ్చినా ఎన్నికష్టాలువచ్చినా అన్నిటినీ గడచి అది యింకా సజీవంగా నిలిచివుంది.

వ్యక్తిత్వాన్ని విశాలపరచి విశ్వవ్యాప్తం చెయ్యడమే మన సంస్కృతియొక్క పరమార్థం. ఏ సంస్కృతిఅయినా సరే ఈ పరమార్థాన్ని లక్ష్యంగా స్వీకరించి నప్పుడే సార్థకం అయేది.

జీవితమూ వాఙ్మయమూ కళలూ కేవలం తాత్కాలిక ప్రయోజనాలకు పైపై ఉద్దేశాలకు ప్రతీకలుగా ఉపయోగపడకూడదు. అని ఆలోచిస్తే వాఙ్మయధోరణి అయ్యేట్టుగా చూడవలసిన మన సంస్కృతియొక్క లక్ష్యం"

దాదాపు 50 లక్షల టన్నుల ధాన్యం దిగుమతి

గతఏడాది నష్టవివరాలు: వ్యవసాయశాఖ నివేదిక

న్యూఢిల్లీ, మార్చి 15: 1950 సం॥ములో వ్యవసాయమును సర్వతోముఖముగా అభివృద్ధి చేయుటకును, ఉత్పత్తి హెచ్చించుటకును కేంద్రీకృతమగు కృషి జరిగియుండగా ప్రకృతి భీభత్సములవల్ల భారతదేశ ఆహారస్థితి క్లిష్టమయ్యెనని వ్యవసాయశాఖ కార్యకలాపముల నివేదిక తెలుపుచున్నది.

ఈ నివేదికను నేడు పార్లమెంటు సభ్యులకు పంచిపెట్టిరి. గత సంవత్సరము జూన్ లగాయతు ప్రకృతి భీభత్సములవల్ల 55 లక్షల టన్నులు నష్టమగుట లేక నాశమగుట తటస్థించెనని నివేదిక తెలుపుచున్నది. నివేదిక సంవత్సరములో 80 కోట్ల 20 లక్షల రూపాయలు విలువచేయు 21,25,000 టన్నుల ఆహారధాన్యములు యితర దేశములనుండి దిగుమతి యయ్యెనని నివేదిక తెలుపుచున్నది. 1951 సం॥ములో దాదాపు 160 కోట్ల రూపాయల విలువచేయు ధాన్యములను, 40 లక్షలటన్నుల నుండి 50 లక్షలటన్నులవరకు దిగుమతి చేసికొనదలచుచున్నారని నివేదిక తెలుపుచున్నది.

1950 సం॥ అంతమున మొత్తము 12 కోట్ల 48 లక్షలమందికి రేషను ప్రకారము ధాన్యం కొలిచిరని, వీరిలో స్టాచుటరీ రేషనింగు క్రిందనున్న జారిసంఖ్య 4 కోట్ల 54 లక్షలని, తక్కినవారు యితర రకములైన రేషనింగు క్రింద నున్నారని నివేదిక తెలుపుచున్నది. ఇంక అభివృద్ధి విషయమున, 1948 నుండి 1950 సం॥వరకు రెండేళ్లలో అధిక ఆహారోత్పత్తిపథకముక్రిందపూర్తియైనవివిధప్రాజెక్టుల మూలమున 17 లక్షల టన్నుల ధాన్యము అదనంగా పండినది. 18 లక్షల 70 వేల టన్నులు అదనంగా పండించవలెనని లక్ష్యం పెట్టుకొనిరి కాని పండినది 17 లక్షల టన్నులే. మిగిలిన 30 లక్షల 60 వేల టన్నులను 1950-52 సం॥ములలో భర్తీ చేయవలసియుండెను. అప్పటికి యింకా 4 లక్షల టన్నులు లోటు యేర్పడును. దానిని 1952 సం॥మార్చి లోపుగా అనగా స్వయం సమృద్ధికి లక్ష్యంగా పెట్టుకొన్న 1952 సం॥ మార్చిలోపుగా భర్తీ చేయవలసియున్నది.

ఇండియాకు అమెరికా ధాన్యం సప్లయి సమస్య

ఈస్టర్ సెలవు కాగానే కాంగ్రెస్‌లో చర్చ

వాషింగ్టన్, మార్చి 15: అమెరికన్ కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల సభలోని డెమొక్రాటిక్ పార్టీ నాయకులు, వారిని సమర్థించే రిపబ్లికన్ సభ్యులు, 'ఈస్టర్ సెలవుల వెంటనే ఇండియాకు ధాన్యం సప్లయి చేయాలన్న ప్రతిపాదనను కాంగ్రెసు ఎదటకు దీసుకురావటానికి ప్రయత్నిస్తున్నారని తెలుస్తున్నది.

ఇండియాకు 20 లక్షల టన్నుల ఆహారధాన్యాలను సప్లయి చేయాలనే ఈ ప్రతిపాదనను ప్రెసిడెంట్ ట్రూమన్ సమర్థించి ఉన్నారు. ప్రజా ప్రతినిధుల సభ విదేశీవ్యవహారాల కమిటీ దీనిని ఆమోదించి ఉన్నది. అయితే కాంగ్రెస్ రూల్స్ కమిటీ మాత్రం దీనిమీద వెంటనే సిఫార్సు చేసేట్లు కనిపించటం లేదు.

20 లక్షల టన్నులలోను 10 లక్షల టన్నులను ఉచితంగా సప్లయి చేసి, మిగిలిన దాని విషయమై తరవాత ఆలోచిద్దామని ట్రూమన్ ప్రతిపాదించారు. ఇండియా తనకుగల స్టర్లింగ్ నిలవలనుంచి యావత్తు సప్లయికీ చెల్లించాలని కొందరంటున్నారు. (ఇండియా కోరిందే దీర్ఘవాయిదా అప్పు కింద ఇవ్వమనే) మరికొందరు అమెరికాకు కావలసిన కీలక పదార్థాలను ఇండియా దగ్గరనుంచి తీసుకుని ధాన్యాన్ని ఇవ్వవలెనంటున్నారు.

ఈ విషయమై నిర్ణయాన్ని కాంగ్రెసుకే వదిలితే, రూల్స్ కమిటీ త్వరలో సిఫార్సు చేసే అవకాశం ఉన్నది.

3 లక్షల టన్నుల సయాం బియ్యం

న్యూఢిల్లీ, మార్చి 16: ఈ ఏడాది తాయిలాండు నుండి 3 లక్షల టన్నుల బియ్యం ఇండియాకు లభిస్తుందని ఆశిస్తున్నట్లు కేంద్ర ఆహారశాఖ డెప్యూటీ మంత్రి శ్రీ ఎమ్. తిరుమల రావుగారు నేడు పార్లమెంటులో చెప్పినారు.

శ్రీ కృష్ణానందరాయ్ ప్రశ్నకు సమాధానంగా ఆయన ఇంకా ఇలా చెప్పారు:- "బియ్యం ధరనిర్ణయించే విషయంలో ప్రస్తుతం తాయిలాండు ప్రభుత్వంతో రాయబారాలు జరుపుతున్నాము."

మంత్రులు ఉన్నతోద్యోగుల జీతాలపద్దు

అసెంబ్లీలో ప్రతిపాదన

చెన్నపట్నం, మార్చి 16: అసెంబ్లీలో యీవారం పోలీసు డిమాండు ఆమోదింపబడిన తరువాత ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు గవర్నరు మంత్రులు ఉన్నతోద్యోగుల జీతాల పద్దుకు రూ 6665500 లను మంజూరు చేయకోరుతూ యీ డిమాండు క్రింద గవర్నరు మంత్రులు సెక్రటేరియటు సిబ్బంది జీతాలకు ధనము వ్యయమగుచున్నదనియు చెప్పి డిమాండుగూర్చి సభ్యులు నిర్మాణాత్మకమగు విమర్శలు చేయవలెననియు కోరిరి.

మజీద్ గారు కోతప్రతిపాదనను ప్రతిపాదిస్తూ రాజకుటుంబీకులైన గవర్నరు దంపతులు యీ రాజధాని అధిపతులై యుండుటవలన ముదావహముగా నున్నదనిరి. మంత్రులు ప్రజాభ్యుదయకరమైన నిర్మాణాత్మకమగు స్కీములు తలపెట్టి ప్రజాసామాన్యముయొక్క అంతస్తు అభివృద్ధియగునట్లు చూచుటకు కృషి చేయవలెననిరి. చేనేతవారికి కేంద్రమంత్రి మహాతాబ్ గారు 22500 బేళ్ళు ఏప్రిల్ లోగా యిస్తామని చెప్పినారనియు, నూలు సప్లయి సరిగా అందకుండా చేసేత పనివారు అష్టకష్టాలకు గురియగుచున్నారనియు ప్రభుత్వము వారు నారికష్టములను తొలగించుటకు పూనవలెననియు నుడివిరి.

చెట్టినాడు రాజాగారు ముత్తయ్య చెట్టి గారు రాష్ట్రములో ఆహారము దాదాపు 80 లక్షల టన్నులకు పైగా కొరత యుండగా ప్రభుత్వము 10 లక్షల టన్నులు మాత్రమే కేంద్ర ప్రభుత్వాన్ని అడగడం చోద్యముగా నున్నదనిరి. కేంద్ర ప్రభుత్వము చెన్నరాష్ట్రప్రభుత్వమును ఏమాత్రం ఖాతరు చేయడం లేదనియు, మదరాసు ప్రభుత్వం యడల కేంద్ర ప్రభుత్వానికి గౌరవ భావం లేదనిరి. మదరాసు ప్రభుత్వం వారు కేంద్ర ప్రభుత్వంతో పోట్లాడి తమ పనులను సాధించుకొనవలెననిరి. గృహ నిర్మాణ స్కీముల పనులు ఆశించినంత జరుగకున్నదనిరి. ప్రజలకు కావలసిన వస్త్రములు సులభముగా దొరకకున్నదనిరి. బట్టల ధరలు కూడా పెరిగి పోయి సామాన్య జనులకు అందుబాటులో లేదనిరి. రాష్ట్రంలో నూలు కొరత తీర్చుటకు మిల్లుల సంఖ్య పెంచుటకు ప్రభుత్వము తలపెట్ట వలెనని కోరిరి. మంత్రులు తమ పర్యటనలలో వర్షాభావం వల్ల పంటలు నష్టమైనజిల్లాలుకేషనుతోలగింప బడినజిల్లాలు కూడా పర్యటించి స్థితిగతులను తెలుసుకొనవలెనని కోరిరి.

అంతటితో సభవారు ఫలహారమునకు లేచిరి.

జిల్లా కలెక్టర్లకు వాహన సౌకర్యం

అసెంబ్లీలో మంత్రిప్రకటన: సభ్యుల ప్రశ్నలు

మదరాసు, మార్చి 16: కలెక్టర్లుగ ప్రమోటు చేయబడిన డిప్యూటీకలెక్టర్లకు జోడాగా వుండునిమిత్తము కార్లు కొనుక్కొనుటకు వెయ్యిరూపాయలు బోనస్ మంజూరుచేసిరని సభానాయకుడు గోపాలరెడ్డి నేడు అసెంబ్లీలో శ్రీ వి. రాఘవయ్యకు తెలిపిరి.

శ్రీ సాగప్ప:- కారుధరలు విపరీతముగ పెరిగినందున ఖరీదుయావత్తు ప్రభుత్వమే భరించుట న్యాయముగాదా?

శ్రీ గోపాలరెడ్డి:- ఇదివరలో ఏమీతేలేదానికి ఇప్పుడు ఇదైనాఇచ్చుచున్నారు.

చెట్టినాడ్:- కలెక్టరుకు కారేగాక అద్దె లేకుండా భవనము కూడా ఇచ్చిన మంచిదిగదా?

శ్రీ గోపాలరెడ్డి:- కలెక్టర్లుగ ప్రమోటు చేయబడినవారికి కొంతసహాయము చేయుచున్నాము. ఇది విశాలమైనప్రశ్న. పరిశీలింపతగినది.

శ్రీ విశ్వనాథం:- విశాఖ కలెక్టరుకు జీప్, గుఱ్ఱము, ఏనుగు మొదలగు జానవులను ఆయన ఏజన్సీతిరగవలసినందున మంజూరు చేయుదురా?

శ్రీ గో॥ రెడ్డి:- విశాఖ కలెక్టరుకు ఏనుగులు, కంచరగాడిదలు, పల్లక్కి ఇచ్చేవిషయమును బోర్డువారు పరిశీలించెదరు. విశాఖజిల్లా విభజించబడిన తరువాత ఇది అవసరములేదనుకుంటాను.

జిల్లా విభజనతల్ల మూర్తు ఏమీజరగదనివిశ్వాసాధంగా రనిరి.

నూలు సప్లయి

మదరాసు, మార్చి 16: మార్చిలో 19087 బేళ్ళనూలుకుగాను 15,315 బేళ్లు చేరినవనియు, ఏప్రిల్ కోటాచేరినచేనేతవారికి కనీసపు కోటానూలు అందుతుందని పరిశ్రమలమంత్రి శ్రీ పెరుమాళ్‌స్వామిరెడ్డి నేడు అసెంబ్లీలో శ్రీ యస్. యం. ఆర్. సుబ్బరామన్ ప్రశ్నకు సమాధాన మిచ్చుచు 1950 ఆగస్టు నుండి నూలుకోటాను పెంచవలెనని ఈప్రభుత్వము కేంద్ర ప్రభుత్వమును కోరుచునే యున్నదనీ 1950 డిసెంబరులో 11,130 బేళ్ల నూలు చేరినదనియు తెలిపిరి.

జనవరిలో 17451, ఫిబ్రవరిలో 18801, మార్చి 19087 ఏప్రియల్ 22500 బేళ్ల నూలు రావలసి యున్నది. కాని జనవరిలో 15164 బేళ్లు మాత్రము చేరినవి. యూనియన్ మంత్రి పెల్లడించినట్లు ఈ రాష్ట్రమునకు నూలు సప్లయిలు జనవరి నుండి ఏప్రియల్ వరకు క్రమేపీ పెరిగి 1948 ప్రమాణమునకు రాగలదు.

ఈ ఆశలు అమలు జరిగిన చేనేత వారికి 1951 ఏప్రియల్‌లో కనీసపు నూలు అందగలదని మంత్రిగా రనిరి.

గోదావరిమీద వంతెనలు

మదరాసు, మార్చి 16: గోదావరి గౌతమి శాఖమీద అలమూరు వద్ద ఒక వంతెన వాసిష్ఠ శాఖ మీద ఖండవల్లి వద్ద ఒక వంతెన నిర్మించెదరనియు గౌతమి శాఖమీద వంతెన నిర్మాణపు పని జరుగుచున్నదనీ పబ్లిక్ వర్కు మంత్రి నేడు అసెంబ్లీలో తెలిపిరి.

శ్రీ బి. యస్. మూర్తి ప్రశ్నకు సమాధాన మిచ్చుచు ఇండియా ప్రభుత్వమువారు అంచనాలను మంజూరు చేయలేదనీ వారి మంజూరు రాగానే పని ప్రారంభ మవుతుందనీ ఈవంతెనల నిర్మాణమునకు 5 సం॥ములు తీసుకుంటుందని చెప్పిరి. వాసిష్ఠ శాఖమీద ఖండవల్లి వంతెనకు సంబంధించిన అంచనాలు రహదార్ల చీఫ్ ఇంజనీరు నుండి రావలసి యున్నదనిరి.

శ్రీ నాగప్ప ప్రశ్నకు సమాధాన మిచ్చుచు ఈ వంతెనల నిర్మాణమునకు రు 215 లక్షలు అంచనా వేయబడినదని తెలిపిరి.

శ్రీ లింగరాజు: "అలైన్‌మెంట్లు" పూర్తి అయినవా?

స: గౌతమి శాఖకు సంబంధించి సంతవరకు పూర్తి అయ్యెను.

ఈ వంతెనల పనికి ఒక స్పెషల్ డివిజన్ ఉన్నదని శ్రీ దిగువుర్తి రామస్వామికి మంత్రిగారు తెలిపిరి.

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి మధ్యవర్తినియామకం తథ్యమేనట

ఆంగ్లో అమెరికన్ తీర్మానసవరణపై లేక్‌సక్సెస్ వర్గాల అభిప్రాయం

లేక్‌సక్సెస్, మార్చి 15: ఇండియా పాకిస్తాన్‌లకు కాశ్మీరు సమస్యపై అంగీకారయోగ్యమైన పరిష్కారమార్గాన్ని అన్వేషించడానికి ఆంగ్లో-అమెరికన్ ప్రతినిధి వర్గాలవారు నిరంతరాయంగా కృషి చేస్తున్నారు. అందువల్లనే భద్రతా మండలిలో కాశ్మీరు సమస్యపై చర్చ తిరిగి ప్రారంభం కావడానికి ఆలస్యమౌతున్నదని ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు చెబుతున్నారు.

ఈ చర్చ ఎంతకాలం జరిగేది ఎవరికి తెలియదు. కాశ్మీరుపై బ్రిటన్, అమెరికాలు సంయుక్తంగా ప్రతిపాదించిన తీర్మానంలో రహస్యంగా కొన్ని మార్పులు చేస్తున్నట్లు తెలుస్తున్నది. అంతి మాత్రంచేత ఈతీర్మానం ఇండియా, పాకిస్తాన్‌లకు అంగీకార యోగ్యమైనది కాదు.

ఏదైనా, కాశ్మీరు వివాదం పరిష్కరించే ప్రయత్నంలో సమితి మరొక ప్రతినిధిని కాని, లేక ఒక సంఘాన్ని కాని నియమించడం తథ్యమనే తెలుస్తున్నది. కాశ్మీరు తీర్మానం నెగ్గడానికి అవసరమైన ఏడు ఓట్లు బ్రిటన్, అమెరికాలు సులభంగా సంపాదించగలవు. ఇక అట్టి ప్రతినిధికి గాని, సంఘానికి కాని ఇచ్చేఅధికారాలు, ఆదేశాలునిర్ణయించడానికే ప్రస్తుతం సమాలోచనలు జరుగుతున్నవి.

సర్ ఓవెన్ డిక్సన్ సమర్పించిన రాజీనామాను అంగీకరించినట్లు ఈ తీర్మానంలో పేర్కొన్న కారణం చేత ఆయన స్థానంలో మరొకరిని నియమించడం సంభవమే. కొత్త ప్రతినిధి ఈ క్రింద నూచించిన రెండు కార్యాలు నిర్వహించాలని సమితి ఆదేశించవచ్చు: (1) సర్ ఓవెన్ చేసిన ప్రతిపాదనరీత్యా కాశ్మీరు నిస్సైన్యకరణం జరిగేటట్లు చూడడము. (2) ఈ విషయంలో ఇండియా పాకిస్తాన్‌లకు ఉన్న విభేదాలను మధ్యవర్తి నిర్ణయం ద్వారా పరిష్కరించడము.

ఆంగ్లో-అమెరికన్ తీర్మానాన్ని ఇండియా సంపూర్ణంగా నిరాకరించింది. పాకిస్తాన్ కొన్ని సవరణలు ప్రతిపాదించింది.

శ్రీ బి. ఎన్. రావు ప్రసంగంవల్ల కొన్ని విషయాలు స్పష్టమైనవి. సమితి తీర్మానాలు ఆచరణలోనికి తీసుకొని రాలేదని ఇండియాను నిందించడానికి వీలులేదు. 1948 ఆగస్టు, 1949 జనవరి తీర్మానాలను ఇండియా అంగీకరించింది. కాని, సమితి కాశ్మీరు సంఘం ఇచ్చిన హామీలు కారణంగానే ఇండియా వాటిని అంగీకరించడం జరిగింది.

"మధ్యవర్తి నిర్ణయం" అనే పేరుతో లోగడ ఇండియాకు ఇచ్చిన హామీలను సమితి పాటించకుండా ఉండడానికి వీలులేదని ఇక్కడి ప్రతినిధి వర్గాలవారుచెబుతున్నారు. లోగడ తీసుకున్న నిర్ణయాలను కాదనడానికి వీలులేదని వారి అభిప్రాయం.

తీర్మానంపట్ల కాశ్మీర్ ప్రజల ప్రాతికూల్యం

శ్రీనగర్, మార్చి 15: భద్రతామండలిలో కాశ్మీర్ సమస్యాపరిష్కారం నిమిత్తం బ్రిటన్ అమెరికాలు ప్రతిపాదించినతీర్మానాన్ని పురస్కరించుకొని కాశ్మీర్ లోయలో ఎచ్చట చూచినా సభలు జరిపి, ఆ తీర్మానంపట్ల అసమ్మతిని ప్రదర్శించడం కన్పిస్తున్నది.

కాశ్మీర్‌లోనున్న అన్ని ప్రజా సంస్థలు ఆ తీర్మానం లోని ఈ క్రింది అంశాలను తూర్పారపడుతున్నాయి. (1) కాశ్మీర్‌లో విదేశీసేనలను వుంచడం. (2) కాశ్మీర్ సమస్య పరిష్కర్తృత్వానికి వదలడం. (3) సంస్థాన ప్రభుత్వాధికారాన్ని కాదనడానికి ప్రయత్నించడం.

ఇవ్వాళ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, కాశ్మీర్ డిప్యూటి ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటు చేయడం విషయంలో తొమ్మిదిమందు అడుగు వేసేదేనని స్పష్టం చేసారు. దురాక్రమణ జరిగినప్పుడు దానితో సర్దుకు పోవడం గాని, దానికి దాసోహం అనడంగాని జరగదు. పాకిస్తాన్ కాశ్మీర్‌మీద దురాక్రమణ జరిపి, ఇండియాతో సమాన ఫాయిని కోరుతున్నప్పుడు అట్టిదానికి లొంగడం ఎంతమాత్రం తగదు అని బక్షీ స్పష్టం చేసారు.

కాశ్మీర్ సమస్య: మెమో ప్రకటన

కరాచీ, మార్చి 15: కాశ్మీర్ సమస్యపై బ్రిటన్ అమెరికాలు సంయుక్తంగా ప్రతిపాదించిన తీర్మానాన్ని భద్రతామండలిచేత ఎలాగైనా ఆమోదింపచేయాలని తన ప్రభుత్వం కోరుతున్నదనీ, ఉభయపక్షాలుచేసిన వాదాలను దృష్టిలో పెట్టుకొని తీర్మానానికి సవరణలు ఏమైనా అవసరమైతే చేయవచ్చునని అమెరికా విదేశాంగశాఖ సహాయమంత్రి నే డిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

దక్షిణఆసియాలో శాంతికి భంగకారిగా నున్న ఈ చిరకాల వివాదను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలన్న వుద్దేశ్యంతోనే తాము తీర్మానాన్ని ఎంతో ఆలోచనచేసి చేసి చివరికి ప్రతిపాదించడం జరిగిందనీ, ఆయన వివరించాడు.

భారతదేశానికి 20 లక్షల టన్నులగోధుమ ఉచితంగా ఎందుకు యివ్వదలచారనిప్రశ్నించగా అది కేవలం మానవకారుణ్యంకోసం చేస్తున్నదేగాని రాజకీయమైన ఉద్దేశ్యాలతో చేస్తున్నదికాదనిఆయనసమాధానం ఇచ్చాడు. మరి అయితే రష్యానుకూడా భారతదేశం ఆహారధాన్యం అడుగుతున్నదే దీనికి మీరేమంటారు? అని ప్రశ్నించగా ఇండియా అల్లా చెయ్యటంలో తనకు తప్పేమీ కనిపించడంలేదని అన్నాడు.

పాకిస్తాన్ ఆఫ్‌ఘనిస్తాన్లను పరస్పర సామరస్యం కుదుర్చుకోవలసిందిగా తాము కోగామనీ,. కాని పాకిస్తాన్‌వద్దనుంచి దాని కింత వరకు తమకుప్రత్యుత్తరం రాలేదనీ, పాకిస్తాన్ ఆఫ్‌ఘనిస్తాన్ల సంబంధాలు యింకా అల్లాగే వున్నాయనీ ఆయన చెప్పాడు.

'ప్రకాశం వర్గం పోటీలో పాల్గొనక పోవచ్చు'

మంత్రి సంజీవరెడ్డిగారి అభిప్రాయం

తణుకు, మార్చి 15: నేడిచ్చటకు వచ్చిన మంత్రి నీలం సంజీవరెడ్డిగారిని 'ఆంధ్రపత్రిక' విలేఖరి రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షపదవికి మూడు వర్గముల పోటీయుండునా అని అడుగగా, వుండదని చెప్పిరి. రంగాగారో, లేక ప్రకాశంగారు అనుమతించిన అభ్యర్థి మాత్రమే పోటీచేయవచ్చు ననియు, ముగ్గురు అభ్యర్థులు వుండకపోవచ్చుననియు పలికిరి. బహుశః ప్రకాశంగారికి ప్రత్యేకించి ఒక అభ్యర్థి వుండకపోవచ్చును; ఒకవేళ ప్రకాశంగారి తరఫు అభ్యర్థి ఏర్పడిన వారికి కలబలము బాహాటము కాగలదు; అందుచేత ప్రకాశంగారివర్గం యీ ఎన్నికల సందర్భములో తటస్థముగా నుండుటయైనా, లేదా పోటికి వ్యతిరేకించి తమ అసమ్మతిని ప్రకటించుటకని బయటకు పోవుటకానీ జరుగవచ్చునని సంజీవరెడ్డిగారు పలికిరి.

ఈ యెన్నికలో బలాబలముల విషయమై ప్రశ్నించగా తమ కనుకూలముగానే యున్నదని మంత్రిగారు సమాధానమిచ్చిరి.

సంజీవరెడ్డిగారిని, వారితోపాటు వచ్చిన అల్లూరి సత్యనారాయణరాజు, వడ్లపట్ల గంగరాజు, మరుపిళ్ళ చిట్టి, మల్లిపూడి పళ్ళంరాజు ప్రభృతులకు స్థానిక ప్రముఖులు స్వాగతమిచ్చిరి. చిట్టూరి వారి భవనం వద్దచిట్టూరి బుల్లిను బ్బారావు, నడింపల్లి తిరుపతిరాజు, నల్లజర్ల నారాయణరావుగార్లు మంత్రిగారికి పూలమాలలు వేసిరి. చిట్టూరి సుబ్బారావుగారిచ్చిన విందులో పాల్గొని మంత్రిగారు రాత్రికి పెరవలి రహదారి బంగళాలో విశ్రమించి, మరునాడు తూ. గో. జిల్లాలో పర్యటనకై వెళ్ళిరి.

మంత్రివర్గపక్ష నాయకుని కథనం

చెన్నపట్నం, మార్చి 16: మంత్రివర్గపక్ష నాయకుని లాకరు సంజీవరెడ్డిగారు బెజవాడలో జరిపిన రాజీ ప్రయత్నాలగూర్చి ఆంధ్రపత్రిక ప్రతినిధికి ఇటుల తెలిపిరి. "ఆఖరు క్షణంవరకూ రాజీకి ద్వారం తెరచియే ఉండగలదని మంత్రివర్గపక్షంవారు తీర్మానించినారు. రాజీకి వారి సర్వశక్తులు వినియోగించగలరు. రాజీకి మంత్రివర్గపక్షంవారు ఎంతచిత్తశుద్ధితో పనిచేయుచున్నారో తెలుపుటకే సంజీవరెడ్డిగారు బెజవాడలో స్థానిక నాయకులు రాజీ సమాలోచనలు జరిపినా వారి యత్నాలు సఫలమగునే మా ఆశ. దైవవశాత్తు రాజీ విఫలమైనచోగూడా ఏర్పడే పోటికి ఎంత మాత్రమూ మేము వెనుదీయుటలేదు. రంధ్రాన్వేషణ తత్పరులైన కొందరు వ్యక్తులు దీన్ని విమర్శించినను సరకు చెయ్యము. రంగాగారు తన్ను మూలవిరాట్టుగా ప్రతిష్ఠించి మిగతా గ్రహాలన్నిటినీ సంస్థాపించుకోవాలంటున్నారు. రంగాగారు మూలవిరాట్టుగా ఉండాలనేభావాన్ని తొలగించుకుంటే క్షణంలో రాజీ సంభవం కాగలదు. ప్రకాశంగారుగూడా ఉండటానికి వీలులేదు. తానే ఉండాలన్న పిడివాదాన్ని రంగాగారు వదలనంతవరకూ ఆంధ్రదేశాన్ని విచ్ఛిన్నంచేసినవారగుచున్నారు."

ప్రకాశంవర్గ సమాలోచనలు

ప్రకాశంవర్గంవారు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షపోటిని గూర్చి సమాలోచనలు చేయుచున్నారు. రంగాగారిని పిలిపించి పోటికి నిలబడవలదని హెచ్చరించెదరని ప్రకాశం వర్గనాయకులొకరు చెప్పిరి.

గోపాలరెడ్డిగారి మౌనం

రంగాగారి డిల్లీ ప్రకటనపై ఏమైనా చెప్పెదరా అని అడుగగా, నేనే ప్రకటన చూచుటలేదు, నేను ఇప్పుడేమీ చెప్పదలుచుకోలేదు, అని గోపాలరెడ్డిగారు 'ఆంధ్రపత్రిక' ప్రతినిధికి తెలిపిరి.

వెల్లోడీ తిరిగిరాక

సికిందరాబాదు, మార్చి 16: జబ్బుగా ఉన్న అల్లుణ్ణి చూచిరావడానికై స్విట్జర్లాండు వెళ్ళియున్న హైదరాబాదు ముఖ్యమంత్రి శ్రీ యం. స. వెల్లోడి 21 వ తేదీనాడు ఇక్కడికి తిరిగివస్తారని యిక్కడికి వచ్చిన వర్తమానాన్ని బట్టి తెలుస్తున్నది.

మోసంచేసిదోచుకునేకుట్ర

ముద్దాయి విన్సెంట్ వాఙ్మూలం

మదరాసు, మార్చి 16: డి. విన్సెంటు, ఎ. వీరబాహు (నకిలీ సబ్‌ఇన్‌స్పెక్టరు) ఎం. శంకరు అను వారలపైగల మోసపు కుట్ర కేసులో విచారణయందు మొన్న ప్రధాన రాజధాని మేజిస్ట్రేటుగారు, మొదటిముద్దాయి విన్సెంటు ఒసంగిన "నేరాంగీకార ప్రకటన" రాసుకొన్న పై రాజధాని మేజిస్ట్రేటు కె. రాజగోపాలను గారిని విచారించి, వాఙ్మూలం కోర్టులో చదివించిరి.

రాజగోపాలను గారు ముద్దాయి తనముందే యీ ప్రకటన గావించెనని, వ్రాసినది అతనికి చదివి

క్రిక్కిరిసిన 3-వ వారము

సంసారం

జనతా టాకీస్‌లో (సల్లవరం)

ప్రతిదినం 2 ఆటలు సా. 6 గం. రా. 10 గం. శుక్ర, శని, ఆదివారములు మ. 2 గం. లకు మాటినీ.

వరులు కావలెను

మర్యాదస్తులగు 20, 24 సం॥ ల మధ్య వైష్ణవ విలేంతుళులకు 30 సం॥ ల లోపు S. S. L. C. ప్యాసై ఉద్యోగముగల బ్రాహ్మణ వరులు కావలెను. (Either Bachelors or Widowers without encumbrances) వివరములకు: బాక్సు నం. 5/582, C/o ఆంధ్రపత్రిక, మద్రాసు.

నోటీసు

విశాఖపట్టణం డి॥ ముం॥ కోర్టులో
S. C. 55/50. E. P. 290/50.
వాది: కైచర్ల పయిడయ్య.
ప్రతివాది: మేడికెట్టి రాములు.

ప్రతివాది తాలూకు అనకాపల్లిలో యున్న యిల్లు వేలము షరతులు నిర్ణయించుట 22—3—51 తేదిని జరుగును. ప్రతివాది హాజరయి ఆక్షేపణలు చెప్పకొనవలెను కొల్లా సూర్యారావు,
12-3-51 వాది వకీలు.

ప్రకటన

మునిసిపల్ ఆఫీసు, ఏలూరు.

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, 1951-52-వ సంవత్సరమునకు మునిసిపల్ యెద్దులకు కావలసిన గడ్డి, ఉలవలు, తెలకపిండి మొదలగు ఆర్టికల్సు సప్లయి చేయుటకు 26—3—51 తేది సా॥ 4 గంటల వరకు ఏలూరు మునిసిపల్ ఆఫీసులో, ఏలూరు మునిసిపల్ కమీషనరుగారిచే సీల్డు కవర్లు తీసుకొనబడును.

పెండరు పారములు తదితర వివరములు మునిసిపల్ టైబరీలో ఒక రూపాయి చెల్లించి పొందవచ్చును.

మహమ్మద్ బషీర్ అహ్మద్,
19-3-51 కమీషనరు.

వేలము నోటీసు

సాలూరు మునిసిపాలిటీ.

సాలూరు మునిసిపల్ ఏరియాలో నున్న దినసరి బజారు, వారపు సంత, కొట్టు, బస్సు, జట్కా స్టాండులు మరియు స్టాండుకు హక్కు, వగైరాలలోను ఫీజు వసూలు చేసుకొనే హక్కుల గుత్తలను యీ దిగువ సంతకము చేసినవారిచే గాని, వారిచే నియమింపబడినవారిచే గాని 27—3—51 తేదీ మంగళ వారము మధ్యాహ్నము 12 గంటల నుండి బహిరంగముగా మునిసిపల్ ఆఫీసులో వేలము వేయబడునని యిందుమూలముగా తెలియచేయడమైనది. పాటలపరతుల తెలియచేయు నోటీసు నకలు యీదినము సంతకము చేసిన వారివద్దనుండి దరఖాస్తుమీద పొందవచ్చును

కె. సమాయేలు,
స్పెషలు ఆఫీసరు.

కుష్ఠు * బొల్లి

వగైరా మేహరోగాచ్చులు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగుకు చితం. జి. వి. రెడ్డి అండ్ కో., (రిజిస్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ. గోదావరి.

ఏజంట్లు: సి. జే. మేత్,
ఇందు రోడ్డు, మదరాసు 1.

విజయవాడ రేడియో

తమిళులకు ప్రాధాన్య మిచ్చుచున్నదని తెనాలి పౌరుల ఆరోపణ

తెనాలి, మార్చి 14: ఈ పురపాలకసంఘ ఉపాధ్యక్షులు డా॥ చంద్రమౌళి సత్యనారాయణగారి ఆధిపత్యమున నిన్న ఆంధ్ర రత్న గ్రంథాలయములో బహిరంగసభ జరిగినది. అందు విజయవాడ రేడియో అధికారులు తమిళులకు ప్రోత్సాహ మిచ్చుచున్నందుకు పర్వతినేని వీరయ్యచౌదరి, దుగ్గిరాల సూర్యనారాయణగార్లు విమర్శించిరి. సభవారు దినవ తీర్మానములు చేసిరి.

మదరాసు రేడియోవలన ఆంధ్రులకు తగినంత ప్రాతినిధ్యము దొరకుటలేదను కారణమున ఏర్పాటైన విజవాడ రేడియోలో కూడా ఆంధ్రులకు సముచిత ప్రోత్సాహము లేకయుండుటకు సభవారు నిరసించిరి. విజయవాడ రేడియో అధికారులు, మద్రాసు, తిరుచ్చి కేంద్రముల తమిళవిద్వాంసుల కచ్చేరీలు తరుచు 'రిలే' చేయుటయేకాక, అనేక పర్యాయములు తమిళవిద్వాంసులనే రావించి వారిచే ఒకేనాడు రెండు మూడు సారులు పాడించి ప్రభుత్వ ధనమును ముట్టచెప్పుట, ఇవికాక యితర కచ్చేరీల ద్వారా కూడా వారికి డబ్బు అందజేయుట మొదలగు చర్యలను విమర్శించిరి. పౌరులు కోరకుగాను ఉదయము, రాత్రి ½ గంట చొప్పున తగ్గించిన ప్రసారకాలము తమిళవిద్వాంసుల ప్రోగ్రాము లున్నా నాదు పాటించకయుండుట, రాగం, తానం, పల్లవి ఒక్కసారియైనను ఆంధ్ర గాయకులచే పాడించకయుండుట తగని పని లనిరి. తమిళవిద్వాంసుల గాన కళాశాలలు తిలకించదలచిన ఆంధ్రశ్రోతలు ఎటులను మద్రాసు, తిరుచ్చి కేంద్రముల ద్వారా వినగలరు కాన, బలహీనమైన యీ కేంద్రము ద్వారానైనా ఆంధ్రగాయకుల గాన కళాప్రతిభకు ప్రచారము లభింపచేయుట రేడియో అధికారుల ధర్మ మనిరి. తెలుగువారి సంగీత విద్వాంసులు లేకపోలేదని విన్నవించిరి. (స్వ. వి.)

కోటప్పకొండ తిరునాళ

నర్సారావుపేట, మార్చి 13: ఈ సంవత్సరం మహాశివరాత్రికి రైలుబండ్లద్వారా 36 వేల యాత్రికులు కోటీశ్వరుని సేవించుటకు వచ్చిరి. యిచ్చటనుండి 30 వేల మంది యాత్రికులు రైళ్లలో వెళ్ళిరి. బెజవాడనుండి యిచ్చట కు ప్రత్యేక రైళ్లను యేర్పాటు చేసిరి. ప్రపంచ కల్యాణము, లోకశాంతి, క్షామ నివారణకొరకు యీ సంవత్సరం విరూపాక్ష పీఠాధిపతుల జగద్గురు శ్రీ కల్యానంద భారతీ స్వాములవారి ఆధ్వర్యమున రుద్రయాగము చేయబడెను. యీ యాగము నందు అనేకమంది పండితులు పాల్గొనిరి. పూర్ణాహుతి అనంతరము కోటప్పకొండ అన్నదాన సమాజము వారిచే యాత్రికులకు బీదలకును అన్నదానము చేయబడెను.

ప. గో. జిల్లా హిందీ పండిత పరిషత్తు వార్షికోత్సవము

మార్టేరు, మార్చి 12: పశ్చిమ గోదావరి జిల్లా హిందీ పండితి పరిషత్తు తృతీయ వార్షిక సమావేశము, స్థానిక హిందీ ప్రేమిమండలి ప్రథమ వార్షికోత్సవము, ఆంధ్ర రాష్ట్ర హిందీ ప్రచారసంఘ కార్యదర్శి ఉన్నవ రాజ గోపాలకృష్ణయ్యగారి అధ్యక్షతన నిన్న నిచ్చట జరిగినది. ప్రతినిధులకు వెలువలి వీర్రాజుగారు వసతులేర్పరచిరి. అల్పాహారవిందు తదనంతరము ఆరంభమయిన సభలో తోలేటి ఆంజనేయులుగారు ఆహ్వానసంఘ నివేదికను చదివిరి. గుత్తా ఆంజనేయచౌదరిగారు హిందీ పండితుల ఇబ్బందులను గూర్చి ప్రసంగించిరి. హైస్కూలు తరగతులలో హిందీ నిర్బంధ పాఠ్యభాగముగా నుండవలెననియు, ఇంటరు, బి. ఏ. మూడవభాగములో హిందీకి తగుస్థాన ముండవలెననియు, రాష్ట్రభాషా ప్రవీణలో ఉర్దూఖండమును రద్దుచేయమని ప్రభుత్వమును కోరుచూ కొన్ని తీర్మానములు చేసిరి.

నాటి సాయంకాలము హిందీ ప్రేమిమండలి కార్యక్రమము వెలువలి వీర్రాజుగారి స్వాగత వచనములతో ఆరంభమయినది. మద్రాసు ప్రభుత్వమువారి హిందీ విధానమును రాజగోపాల కృష్ణయ్యగారు విమర్శించిరి. ఈవిషయములో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములతో తాము ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుచున్నామనియు, కాంగ్రెసు వ్యవహారములు హిందీలో జరుపదలచిన టాండన్ గారి ఆశయమే నెరవేరలేదనియు గొల్లపూడి సీతారామశాస్త్రిగారు తెలిపిరి. హిందీ ప్రేమిమండలి కృషిని శ్లాఘించిరి. విద్యార్థులకు పుస్తకములు, యోగ్యతాపత్రముల ప్రదానము జరిగినది. స్థానిక హైస్కూలు హెడ్డాస్టరు బండారు వంకటనారాయణగారు ప్రాథమిక విద్యలో సంస్కరణలు జరుగవలెననిరి. చాగంటి సోమేశ్వరరావుగారి వందనములతోను, నాటకప్రదర్శనములతోను సభ ముగిసినది.

ఢిల్లీ సాంస్కృతిక సభలకు తెలుగు ప్రతినిధులు

మద్రాసు, మార్చి 15: ఈనెల 15, 16, 17, 18 తేదీలలో అఖిల భారతి సాంస్కృతిక పరిషత్తువారి యాజమాన్యమున ఢిల్లీలో జరుగుచున్న సాంస్కృతిక మహాసభలలో తెలుగు ప్రతినిధులుగా పాల్గొనుటకు నిమిత్తం తెలుగు భాషాసమితి తరఫున తెలుగు విజ్ఞాన సర్వస్వ ప్రధాన సంపాదకులు డా॥ గిడుగు వెంకటసీతాపతి, ఆర్ట్ అర్గనైజరు, మంత్రి వాది, సాహితీ సమితి సభాపతులు, శివశంకరస్వామి, కాటూరి వేంకటేశ్వరరావుగార్లు ఈ 12 న ఢిల్లీకి వెళ్ళియున్నారు. ఢిల్లీలో జరుగుచున్న ఈ సాంస్కృతిక మహాసభలలో భారత దేశములోని 15 ప్రాంతీయ భాషలు ప్రాతినిధ్యము వహించుచున్నవి. తెలుగుభాషకు ప్రాతినిధ్యము వహించుటకు తెలుగు భాషా సమితి వారిని ఆహ్వానింపగా పై ప్రతినిధులను తెలుగుభాషా సమితివారు పంపినారు.

ఈసందర్భమున తెలుగు సంస్కృతికి సంబంధించిన ప్రదర్శనము నొకదానిని ఢిల్లీలో ఈ సమితివారు ఏర్పాటుచేసినారు. ఇందు ప్రాచీన, ఆధునిక ఆంధ్రవాఙ్మయ వైభవమునకు సంబంధించిన పట్టికలు, వస్తుజాలమును ప్రదర్శితములగుచున్నవి.

తెలంగాణా కమ్యూనిస్టుల అర్జీల త్రోసివేత

సుప్రీంకోర్టు తీర్మానం పూర్తిపాఠము

న్యూఢిల్లీ, మార్చి 16: [ఉరిశిక్ష విధించబడిన 12 మంది తెలంగాణా కమ్యూనిస్టులు పెట్టుకున్న అర్జీలను సుప్రీంకోర్టు ఫుల్ బెంచి తమకు జూరిస్ డిక్షన్ లేదంటూ ఏకగ్రీవంగా త్రోసివేసినది. ఈవార్త మొదటిపుటలో ప్రకటించాము. వారి తీర్మానం పూర్తిపాఠము దినవ ప్రకటిస్తున్నాము:]

ఇండియా రాజ్యాంగచట్టము అమలులోనికి రాకపూర్వమే హైదరాబాదు హైకోర్టువారు పరిష్కరించి తీర్పు చెప్పియుండిన కేసులను తిరిగి విచారణచేయుటకు యీ సుప్రీంకోర్టు పూనుకొనజాలదు. అప్పటి హైదరాబాదు హైకోర్టు తీర్పులపై పునర్విచారణ చేయుటకు యీ సుప్రీంకోర్టుకు అధికారంలేదు కనుక, ఆ తీర్పులను రద్దుచేస్తు కొత్త అర్జీలు వేయుటకు అపీలే అధికారంలేదు. కాని కల్లూరు గౌండ్లు ఇల్లడు అనే ముద్దాయి విషయములో చేయబడిన వాదన ఒకటిమాత్రము అతనికి అనుకూలంగా ఉంది. సరియైన విచారణాధికారంలేకుండా విచారణ చేయబడినదనియు, ఏ దెబ్బతగులుటవల్ల హత్యజరిగెనో ఆదెబ్బ అతను కొట్టినదేయని ఋజువుచేయబడలేదనియు వాదింపబడెను. ఈశిక్షలను అమలుజరిపే అధికారులు అతని విషయములో యీ అవకాశములను సక్రమంగా యోచించెదరని నమ్ముచున్నాము.

ఈ ముద్దాయిల కేసులను విచారణ చేసియుండినటువంటి నల్గొండ స్పెషలు ట్రిబ్యునలుకు ఆ కేసులను విచారణ చేయుటకు విచారణాధికారము లేదని పిటిషనర్ల తరఫున డి. యస్. ప్రిట్ గారు వాదించిరి, కాని సక్రమమైన విచారణాధికారం లేనటువంటి కోర్టుయొక్క తీర్పును అధిక్షేపిస్తూ అప్పీలు చేయబడిన కోర్టుకు అప్పీలు చేయవచ్చును. కాబట్టి హైదరాబాదు హైకోర్టు ఆ విషయమును విచారించదగియున్నది. వారి ప్రాణాలను స్వాతంత్ర్యమును తొలగిస్తూ ఏ తీర్పులు హైదరాబాదు హైకోర్టువారిచే చెప్పబడెనో అవి న్యాయశాసనప్రకారముగా చెప్పబడినవే. కాబట్టి వారి ప్రస్తుత నిర్బంధము న్యాయ విరుద్ధము కాదు. ముద్దాయిలకు క్రింది కోర్టు విచారణలో తగినన్యాయవాదుల సహాయము తమతరఫున వాదించుకొనుటకై లభింపజేయబడ లేదనియు అందువల్ల ఆ న్యాయవిచారణ ధర్మమైనది యుక్తమైనదీ కాదని ముద్దాయిల న్యాయవాదియగు ప్రిట్ గారు వాదించిరి. ప్రతిహత్య కేసులలోనూ ముద్దాయితరఫున వాదించేవారు లేని కారణముచేత అట్టి న్యాయవిచారణ విధిగా న్యాయవిరుద్ధమని గాని వ్యర్థమని గాని వాదింప వీలులేదు. అట్టి సహాయము ముద్దాయికి లేనప్పుడు, అట్టి విచారణ పనికి మాలినదని ఆక్షేపించి అడ్డు వచ్చుటకు హైకోర్టుకు అధికారం లేకపోలేదు. న్యాయవాదియైన ప్రిట్టుగారు చెప్పిన మిగతా విషయములు నిస్సారమైనవి.

ఇదివరకు చెప్పబడిన క్రింది కోర్టు తీర్పు ప్రసక్తి ఎత్తుకొనకుండానే ముద్దాయిల ప్రస్తుత నిర్బంధము న్యాయమా అన్యాయమా అనే విషయము విచారణ చేయవలసినదిగా ముద్దాయిల తరఫున కోరబడెను. కాని క్రిందికోర్టు తీర్పును పునర్విమర్శ చేయకుండా ప్రస్తుత నిర్బంధమును గూర్చి మేము విచారణచేయ వీలులేదు. 26-1-1950 తేదీకి పూర్వము జరిగినక్రింది కోర్టు వ్యవహారమును మేము పునర్విచారణకూడ చేయుటకుఅధికారము కలవరము కాము. పిటిషనర్ల విషయములో గల పెద్ద ప్రతిబంధకమే ఇది. కాని న్యాయశాసనములను గౌరవించడానికి బద్ధులమైయుండకతప్పదు. హైదరాబాదు జుడిషియలు కమిటీకి అప్పీలు చెసికొనుటకు హైదరాబాదు హైకోర్టు అనుమతి నిచ్చుటలో చాలా కాలహరణం చేసింది. ఇంతలో న్యాయశాసనము మారిపోయినది. ఈ ఆకస్మిక కారణాలవల్ల ముద్దాయిలు అప్పీలుచేసికొనుట కవకాశములేకపోయినదని పెటిషనర్ల న్యాయవాది వాదించెను. అది గురదృష్టమే కావచ్చు కాని, అందుకు ప్రతిక్రియగా అమలుకందున్న 'చట్టములో' న్యాయమైన, ధర్మమైన పరిమితికి మించి అధికమైన అవకాశములను ఒసంగుట యుక్తము కాదు.

హైదరాబాదు రాష్ట్రంలో పోలీసు చర్యలు జరుపబడిన అనంతరము అచట నియమింపబడిన మిలిటరీ గవర్నరు యొక్క ఉత్తరువు ననుసరించి నల్గొండ స్పెషల్ ట్రిబ్యునలుచే యీ పిటిషనరుల నేరములు విచారణ చేయబడెను. హత్యలు చేసినరనియు నిప్పంటించి తగలబెట్టిరనియు వారిపై నేరములు ఆరోపింపబడెను. వారికి మరణశిక్షలు విధింపబడెను.

హైదరాబాదు హైకోర్టు ఆశిక్షలను ఖాయపరచెను. సైజాముయొక్క జుడిషియలు కమిటికి అప్పీలుచేయుటకు అనుమతి కోరుచు పిటిషను పెట్టుకొనిరి. ఆపిటిషను పరిష్కారం కాకపూర్వమే కొత్తరాజ్యాంగ విధానం హైదరాబాదు సంస్థానానికి వర్తించెను. అందుమూలగా సైజాముయొక్క జుడిషియలు కమిటీ అనేది రద్దు అయినది. సుప్రీంకోర్టుకు అప్పీలు చేసికొనుటకు అనుమతి నీయవలెనని అప్పుడు హైదరాబాదు హైకోర్టులోపిటిషను దాఖలు చేయబడెను. సుప్రీంకోర్టుకు యీ కేసుల మీద అప్పీలు విచారణాధికారంలేదని చెప్పి ఆపిటిషను త్రోసివేయబడెను. సుప్రీంకోర్టులో అప్పీలు దాఖలు చేయుటకు వీలులేదని సుప్రీంకోర్టువారే గత డిసెంబరు 4 తేదిని తీర్పుచెప్పియుండిరి.

పిటిషనర్ల తరఫున ప్రిట్టుగారు వాదించిరి. ప్రభుత్వం తరఫున అటార్నీజనరలు సెటిల్వాడుగారు వాదించిరి. పూర్తిగా ఒక వారం దినములు వాదనలు జరిగెను.

ఈ విచారణ సందర్భములో న్యాయమూర్తి ఫజిల్ అలీగారున్నూ న్యా॥ మహాజన్ గారున్నూ అనేక సందర్భములలో ప్రస్తావన వశంగా నల్గొండ స్పెషలు ట్రిబ్యునలు విచారణ చాలా అవకతవకగా జరిగినదని వ్యాఖ్యానించిరి.

హైదరాబాదులో స్థానిక సుంకాలరద్దు

ప్రభుత్వనిర్ణయం

హైదరాబాదు, మార్చి 16: ఇంకా యీ ప్రభుత్వం వారి ఆదేశాన్ననుసరించి 1953-54 నుంచి స్థానికంగా ఉన్న సుంకపు పన్నులను రద్దు చేయడానికి హైదరాబాదు ప్రభుత్వం వారు నిశ్చయించారు. సంస్థానంలోనికి దిగుమతి అవుతున్న అన్ని వస్తువులమీదా సుంకాలు క్రమేణా తగ్గించ బడుతున్నవి. తేదనునుణంగా గనక అమ్మకపు పన్నులవలని ఆదాయంలో అభివృద్ధిపొడ సూపితే ఆ ఆఖరు గడువుకన్నా ముందుగానే ఈ సుంకాలను పూర్తిగా రద్దుచేసి వేయాలని ప్రభుత్వం వారు ఆత్రపడుతున్నారు. ఇప్పటికే దిగుమతి వస్తువులమీద సుంకం 20 శాతం తగ్గించబడింది. ఎగుమతి వస్తువులమీద 40 శాతం వేరుసెనగ, అముదం గింజలపైన పన్ను నూటికి 5 నుంచి 4 కు తగ్గించ బడింది. చేతి నూలుకు పన్నులు లేకుండా, ఇవ్వబడియుండిన మినహాయింపు ఈ సంవత్సరాంతం దాకా పొడిగింప బడింది. ఏటా ఏడు లక్షల ఆదాయం చూపే కష్టమ్సు ఉద్యోగుల సిబ్బంది తగ్గింపూ, వివిధ పోటుపోస్టుల తొడిగింపూ ప్రభుత్వంవారి మంజూరుకై ఎదురు చూస్తున్నవి. (స్వ. వి.)

కమ్యూనిస్టులకు ఆయుధాలు ఇచ్చిన దంపతులు

హెబియస్ కార్పస్ అర్జీల త్రోసివేత

సికిందరాబాదు, మార్చి 16: కె. యల్. మహేంద్ర, ఆయనభార్య ఇద్దరూ కమ్యూనిస్టులకు ఆయుధాలు ఎలా చేరవేస్తూ వచ్చినదీ, తత్సంబంధమైన అద్భుత విశేషాలు నేటి దినం వారి తరఫున దాఖలు చేయబడిన హెబియస్ కార్పస్ అర్జీలను హైదరాబాదు హైకోర్టు డివిజన్ బెంచివారు విచారణ సాగించిన సందర్భంలో బయటపడ్డాయి.

వారిద్దరూ హైదరాబాదు నగరంలోని యాకుత్పూరాయందు ఒక యింటిని బాడుగకు తీసుకొనియుండినారనీ, భార్యా యుండీ, తదితర ప్రాంతాలనుండీ తాము సేకరించిన ఆయుధాలనూ, మందుగుండు సామగ్రినీ వారాయింటిలో గుప్తపరుస్తూ ఉండినారనీ, అక్కడినుంచి వాటిని తెలంగాణాకు - ముఖ్యంగా నల్గొండ వరంగల్లులకు చేరవేస్తూ వుండినారనీ, ఇంతేకాక హత్యలు, దోపిడీలు మొదలైన దారుణ నేరాలకై ప్రభుత్వంవారి అన్వేషణలోనుండిన ప్రముఖకమ్యూనిస్టులకు ఆ యింట ఆశ్రయ మిస్తూవుండినారనీ ఆ విచారణలో వెల్లడిచేయబడింది. కమ్యూనిస్టులు దోచుకొనివచ్చిన వెండి బంగారాలను అమ్మిపెట్టడంలోకూడ యీ దంపతులు తోడ్పడుతూ వచ్చారట.

ఈ విషయం ఎలాగోపసికట్టి పోలీసులు గతజనవరి 29-వ తేదినాడు ఆ యింటిమీద దాడివళ్ళి వారిద్దరినీ అరెస్టుచేశారు. చేసి, ఆ యింటిలోదొరికిన ఆయుధాలనూ, ఆ సంబంధమైన యావత్తువస్తువులనూ, కమ్యూనిస్టు సారస్వతాన్నీ లాక్కొనివెళ్ళినారు.

నిరోధ నిర్బంధచట్ట ప్రకారంగా వారిపై సాదరుచేయబడిన డిటెన్షనుఉత్తరువులో పేర్కొన్న కారణాలు న్యాయమైనవే యనీ, కాబట్టి శిక్షరద్దుచేయ వీలులేదనీ న్యాయమూర్తులు శ్రీ పత్రావు, యం. ఏ. అన్సారీ గార్లు పైవారి అర్జీలను కొట్టివేశారు.

కర్నూలుజిల్లా కొత్తపల్లిపై సాయుధదాడి

కర్నూలు, మార్చి 16: 30 మందిసాయుధదుండెగులు కాకిదుస్తులు ధరించి ఇక్కడికి 50 మైళ్ల దూరంలోవున్న కొత్తపల్లి గ్రామంలో ఒక వ్యాపారస్థుని ఇంటిపై నిన్న దాడిచేసి ధాన్యం అపహరించినట్లు వార్తవచ్చినది.

ఈ వారంలోనే కర్నూలుజిల్లాలో ఈ విధంగా దాడిజరగడానికి ఇది రెండవసారి.

రైలుపెట్టెలో కమ్యూనిస్టు వాఙ్మయము

కరీంగంజ్ (అసామ్), మార్చి 14: ఇటీవల రైల్వేపోలీసులు బదర్‌పూరు వచ్చుచున్న ఒక రైలుపెట్టెలో కమ్యూనిస్టు వాఙ్మయమును విశేషముగా పట్టుకొనిరి.

ఆహారోద్యోగులసభకు హైదరాబాదు ప్రతినిధి

సికిందరాబాదు, మార్చి 14: ఈ నెల 21వ తేదీనాడు ఇండియా ప్రభుత్వంవారు ఢిల్లీలో జరుపదలపెట్టియుండుఆహారోద్యోగుల మహాసభకు హైదరాబాదు ప్రభుత్వంలో సస్యశాఖకు కార్యదర్శిగా పుటుస్నుటువంటి సి. యల్. గుప్తగారు వెళ్లుతున్నారని తెలుస్తున్నది.

ఆ సభలో రానున్న రాబీపంట విషయాలూ, దేశం మొత్తం మీది ఆహారపరిస్థితి సాకల్యంగా చర్చింపబడుతాయి. సంస్థానంలో వ్యాపించియున్న ఆహార క్లిష్టస్థితిని సరిపుచ్చడానికై మరిన్ని ధాన్యాలు కేటాయించి పెట్టవలసిందిగా హైదరాబాదు ప్రతినిధి కోక్కి చెప్పకోబోతున్నారు.

మధిరతాలూకాలో వ్యవసాయ కూలీల సమష్టి నేద్యము

మధిర, మార్చి 12: ఈ తాలూకా వ్యవసాయకూలీ కాంగ్రెసు అగ్రగణ్యుడు దీవి రామకోటేశ్వరరావు దినవ విషయములను కార్మిక శాఖమంత్రిగారికి నివేదించిరి.

ఇచ్చట నెలువులోని ఖాళీస్థలములను శిస్తు లేనివిధమున వ్యవసాయకూలీలకు నేద్యమునకు ప్రభుత్వము యిచ్చియున్నది. 8 తావులలో సమష్టి వ్యవసాయము జరిగినది. ఇట్టి సమష్టి వ్యవసాయ క్షేత్రముల సక్రమ నిర్వహణ, ఉత్పత్తి, సంపత్తులలో అక్రమాలు జరుగకుండుటకు అధికారులతోను వ్యవసాయకూలీ కాంగ్రెసు ప్రతినిధులతోనూ ప్రభుత్వము ఒక సంఘముననియమించుట వాంఛనీయము. ఈ సంఘమునకు కాగలపెట్టుబడి ప్రభుత్వమే బ్యాంకు వడ్డీరేటుకు అప్పుగాయిచ్చి వ్యవసాయకూలీలను వడ్డీ వ్యాపారుల బారినుండి తప్పించవలను. ఈ ప్రాంతములో విస్తార్థముగానున్న ఇతర బంజర్లనుకూడా పైపద్ధతుల ననుసరించు వ్యవసాయకూలీల సమష్టి నేద్యమున కప్పగించవలెను. ఇప్పటికస్యాజే కొందరు భూస్వాములు అట్టి భూములను తమ హద్దులలో కలుపుకొనియున్నారు. ఇట్టి చర్యలను ప్రభుత్వము వెంటనే అరికట్టవలెను.

అక్రమ రవాణాను అరికట్టిన వ్యవసాయకూలీలు

మదుపెల్లి గ్రామమునుండి ఈ 11న రాత్రి యూనియన్ ప్రాంతమునకు అక్రమ రవాణా అగుచున్న 4 పుట్ల ధాన్యమును మదుపెల్లి వ్యవసాయకూలీలు చూచి తమ కాంగ్రెసు కార్యాలయమునకు వార్త అందజేసిరి. మధిర తిహశీల్దారు, కరోడ్గిరి అమీన్‌గార్లు ఆ ప్రదేశమునకు వళ్ళి ధాన్యమును స్వాధీనపరచుకొనిరి.

హైదరాబాదులో కొత్త తంతి తపాలాఫీసులు

ఢిల్లి, మార్చి 16: హైదరాబాదు సంస్థానంలోనిపట్టాలలో 1951 లో 39 టెలిగ్రాఫ్ ఆఫీసులను, గ్రామాలలో 60 పోస్టాఫీసులను కొత్తగా స్థాపించడ మవుతుందని కిర్వాయ్ గారు నేడు పార్లమెంటులో చెప్పారు. యు. పి. ఐ.

రాష్ట్రవార్తలు

చిత్తూరు

స్థానిక బంగారీ జమీందారీ హైస్కూలులో యీ ఏడాది ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షకు హాజరగు విద్యార్థులకు కేంద్ర పార్లమెంటు డిప్యూటీ స్పీకరు అనంతశయనం అయ్యంగారు ఈ 10 న హితబోధచేసిరి.

స్థానికబోర్డు హైస్కూలులో డానియల్ గారు, కట్టన్ హైస్కూలు, పంకజేశ్వర కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డిగారు, ఆయా స్కూళ్ల హెడ్మాస్టర్లు విద్యార్థులకు యిచ్చిన హితవులు నిచ్చిరి.

రాయచోటి

స్థానిక ప్రభుత్వ చేనేత తర్ఫీదు పాఠశాల ప్రథమ వార్షికోత్సవ సందర్భమున యీ 12వ తేదీ సాయంత్రం కడప కళాశాల ప్రిన్సిపాలుగారైన శ్రీ యస్. నరసింహ అయ్యంగారి అధ్యక్షతన సభ జరిగినది. సభలో స్థానిక అడ్వొకేట్ శ్రీ టి. యం. శేషాద్రిగారు ఉపన్యసించిరి. పాఠశాల ప్రధానోపాధ్యాయులయిన శ్రీ సి. సుబ్రహ్మణ్యరెడ్డిగారు వార్షిక నివేదిక చదివిరి. ఆటపాటలయందు గెలుపొందిన బాల, బాలికలకు శ్రీమతి లిల్లీ మోజెస్‌గారు బహుమతులను పంచిపెట్టిరి. శ్రీ కే. సత్యనారాయణగారు చారిగారి అభివందనలతో సభ ముగిసెను. రాత్రి శ్రీ యస్. భీమప్పగారిచే రచింపబడిన "నవీనవిద్య" అను నాటకమును విద్యార్థులు ప్రదర్శించిరి.

తిరుత్తని

స్థానికబోర్డు ఉన్నత పాఠశాల ఆంధ్ర సారస్వత సమాజ వార్షికోత్సవము యీ 11 వ తేదీ సాయంత్రము చిత్తూరు జిల్లాబోర్డు ఉపాధ్యక్షులగు శ్రీ ఎ. బలరామరెడ్డిగారి అధ్యక్షతన జయప్రదంగా జరిగినది. ఈ సభకు విద్యార్థులు, ఉపాధ్యాయులు మాత్రమే కాకుండ, జిల్లాలోని పలప్రాంతములనుండి పెద్దలనేకులును, పురప్రముఖులును, మహిళలు వచ్చియుండిరి. సభలో తిరుపతి శ్రీ వెంకటేశ్వర ప్రాచ్యపరిశోధనాలయ ప్రధానాంధ్ర పరిశోధకులగు కోరాడ రామకృష్ణయ్యగారు "ఆంధ్రులు ఆంధ్ర సారస్వత"మును గూర్చియు, తిరుపతి దేవస్థానం ఉన్నత పాఠశాలాంధ్ర పండితులు విద్వాన్ యం. సదాశివరెడ్డిగారు "నాటి నేటి కవితా రీతుల"ను గూర్చియు నుపన్యసించిరి. సభాధ్యక్షులగు శ్రీ బలరామరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. కనకసభాపతిగారలు ఉపన్యసించిన తిరుపతి సారస్వత సమాజపక్షమున, పాఠశాల ప్రధానాంధ్ర పండితులగు శ్రీబూదూరు రామాంజులురెడ్డిగారు, కోరాడ రామకృష్ణయ్య, సదాశివరెడ్డిగారలకు ఖద్దరు దుశ్శాలువలను సభాముఖంబున గౌరవించి బహూకరించిరి. (స్వ. వి.)

గిద్దలూరు

స్థానిక బోర్డు మిడిల్ స్కూలు 25 వ వార్షికోత్సవము కర్నూలుజిల్లా విద్యాశాఖాధికారి యం. లక్ష్మీనరసుగారి అధ్యక్షతన ఈ 8 న జరిగినది. ప్రధానోపాధ్యాయుడు పి. సత్యనారాయణగారు స్కూలు నివేదికను సమర్పించుచూ విద్యార్థుల సంఖ్య 1947 లో నున్న 294 నుండి నేటికి 402 కు పెరిగినదని తెలిపిరి. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టబడినవి. యన్. వి. యన్. భట్టుగారు ఉపన్యసించిరి. విద్యాశాఖాధికారి తమ అధ్యక్షోపన్యాసమున పాఠశాలకు భవనములు తక్కువగానున్నవనియు, క్రొత్తభవనములు నిర్మించుటకు జిల్లా బోర్డువారి పైననే ఆధారపడియుండక ప్రజలే పరస్పరము సహకరించి, నిర్మించుకొనవచ్చునని రి. విద్యార్థులు 'పరదేశి' అను నాటకమును విద్యార్థినులు 'భారతి' అను నాటకమును ప్రదర్శించిరి.

వీరంకిలాకు

కపిశేశ్వరపురంఫార్మా కాంగ్రెసు సంచాయతీదార్లు, సేవకులసభ ఈ 11 న నూకలరామస్వామిగారి అధ్యక్షతతన జరిగినది. కుదరవల్లి విశ్వేశ్వరరావుగారు ఉపన్యసించిరి. ధాన్య సేకరణలో 'జోనల్' పద్ధతిని విరమించమనియు, నాసిక్ కాంగ్రెసునాటిభూసంస్కరణ తీర్మానమును అమలుజరుపమనియు ప్రభుత్వమును కోరిరి.

మోరంపూడి

ఈ 4 న వెనిగళ్ళ సత్యనారాయణగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో విద్యాఖిలాషిణీ పుస్తక భాండాగారమును మంతెన వెంకట్రాజుగారు ప్రారంభించిరి. ఆలపాటి వెంకట్రామయ్యగారు పతాక ప్రతిష్ఠ గావించిరి. వీరమాసు సేని సంగమేశ్వరరావుగారు పద్యములను పఠించిరి. భవనములోని ఒక గదిని జంపాల వెంకట్రామయ్యగారు కి॥ శే॥ జంపాల సుబ్బయ్యగారి పేరిట నిర్మించిరి. రెండవగదిని చిట్టిబొమ్మ నాగరత్నమ్మగారు తమ భర్త కీ. శే. కోటయ్యగారి జ్ఞాపకార్థము నిర్మించిరి.

ప. గోదావరిలో పారిశ్రామిక పాఠశాల యేర్పాటు

జిల్లాబోర్డు నిర్ణయం

ఏలూరు, మార్చి 12: ప. గోదావరి జిల్లా తాడేపల్లి గూడెంలో రు 130,000 ఖర్చుమీద ఒకపారిశ్రామిక పాఠశాల స్థాపించుటకు, ఈ మధ్యాహ్నం జరిగిన ప. గో. జిల్లా బోర్డు సమావేశంలో తీర్మానింపబడింది. ఇందు కవసరమైన సొమ్మును బోర్డు రైల్వే అమ్మకపు నిధులో నుండి ఖర్చు చేయుటకు ప

కేరళ యూనియన్ పై ఆరోపణలు

అధికార ఖండన

త్రివేండ్రం, మార్చి 14: శ్రీప్రకాశ 14 వ తేదీనాడు కొచ్చిన్-తిరువాంకూరు ప్రభుత్వం మీద ఆరోపణలు చేస్తూ శ్రీ వేలాయుధం అనే సభ్యుడు పార్లమెంటులో చేసిన ప్రసంగంలోని విషయాలలో కొన్ని అధారాతీతకల్పనలనీ, కొన్ని అతిశయోక్తులనీ అంటూ ఈ సంస్థానాల యూనియన్ ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

కాంగ్రెస్ వాదియైన ఒక కార్మికుణ్ణి పోలీసులు అరెస్టుచేసి, జైలులో చంపివేశారని, ఒక వ్యక్తిని తన భార్యతో, మామగారితో నే వాలయానికి పోతూవుంటే పోలీసులు వారిని జైలుకు తీసుకుపోయి, ఆ స్త్రీని, ఆ భర్త ఎదుట చెరిచారని, ఈ విషయంలో ప్రభుత్వంగాని, మేజస్ట్రేటుగాని ఏమీచేయకుండా వూరుకున్నారని, మలబారులో ఒక రైతు, పోలీసు ఇన్‌స్పెక్టరువస్తే చేవలేదన్న కారణంగా, అతణ్ణి తీసుకుపోయి స్టేషన్‌లో పెట్టగా, ఆ తరువాత ఆ వ్యక్తి శవం మాత్రం రోడ్డుమీద కన్పించిందని, డిటెన్యూలను సరిగ్గా చూచక, వారిని ఏమారుమూల జైళ్లకు పంపడమో, లేక చంపడమో జరుగుతున్నదని, శ్రీ వేలాయుధం చేసిన ఆరోపణలలో కొన్ని. ఇందులో మొదటి ఆరోపణలో నిజం ఏమీలేదు. రెండో ఆరోపణ విషయంలో అట్టి వ్యక్తులను పోలీసులు పోలీసు స్టేషన్‌కు తీసుకొనిపోయినమాట నిజమే అయినా, తరువాత వదలివేశారు. శ్రీ వేలాయుధం అంటున్నట్లు ఆ స్త్రీని ఎవరూ ఏమీ చేయలేదు. అందుకు ఆ వ్యక్తుల సాక్ష్యమే వుంది. మూడో ఆరోపణలో కొంత నిజం వుంది. కాని అతను నిత్యం రోడ్డుమీద గలాటా చెయ్యడమే పనిగా పెట్టుకొన్న కారణంగా పోలీసులు అతణ్ణి స్టేషనుకు తీసుకుపోయారు. తరువాత వదిలిపెట్టారు. తల బొమికలు పడలి అతడు చనిపోయాడు. ఆ పోలీసు వుద్యోగిమీద హత్యాభియోగం ఆరోపించి ప్రభుత్వం కేసు నడుపుతున్నది. జెటి న్యూల విషయంలో అతని ఆరోపణలన్నీ అబద్ధాలు-ఇదివ్లు స్తంగా ప్రభుత్వ ప్రకటనలోని సారాంశం.

'సౌరాష్ట్ర పాలనను కేంద్రం స్వీకరించాలి'

రాజకోట, మార్చి 14: సౌరాష్ట్ర పరిపాలనను యెడల బహుళ సంఖ్యాకులు అసంతృప్తులై యుండుటచేత రాబోవు ఎన్నికల వరకు సౌరాష్ట్ర పరిపాలనాధికారమును భారత ప్రభుత్వమువారు స్వీకరించవలెనని గిరిజనియా సంఘమువారు నేడిచ్చట తీర్మానించిరి. సంస్థాన శాఖవారితో సంభాషణలు జరుపుటకు సభవారు ర్ గురితో కూడిన సంఘమేర్పరిచిరి. ఈ సంభాషణలు విఫలమైన యెడల గిరాసిదార్ల సక్రమ శాంతియుత పోరాటమునకు తాను నాయకత్వము వహించుచున్నట్లు ఠాకూర్ తకూర్ సాహెబు సభలో చెప్పెను.

జనసమంట ఇబ్బడిచేసే పథకం

కలకత్తా, మార్చి 14: జనసమంట యిబ్బడిచేయుటకును, వ్యవసాయఖర్చులను సగము వరకు తగ్గించుటకును కేంద్ర జనపనారసంఘ పరిశోధన సంస్థవారు ఒక పథకము తయారు చేసియున్నారు. భారీఎత్తున ఈ పథకమును అమలుచేయవలసినదని జనపనార సంఘము వారు ప. బెంగాల్ ప్రభుత్వమువారికి సలహా యిచ్చియున్నారు. ఈ పథకములోని ముఖ్య విషయములు: చల్లకమునకు బదులు చాలులో గింజలను పాతిపెట్టు, కలుపుతీయుటకు చిన్న యంత్రము లుపయోగించుట. సామాన్య రైతులు ఉపయోగించగల కంపోస్టు ఎరువు ఇతర ఎరువులు ఉపయోగించుట. హుగ్లి జిల్లా గ్రామములో ఈ పథకమును అమలుచేయుటవల్ల మంచి ఫలితములు కలిగినవి.

నూనెగింజల ధరలు

న్యూఢిల్లీ, మార్చి 14: ఈ వేళ యిక్కడ కేంద్ర ప్రభుత్వ తైలధాన్యాల సలహాసంఘం నాల్గవ వార్షిక సమావేశంలో సర్దార్ దలీప్ సింగ్ వుపన్యసిస్తూ యుద్ధానికి ముందుకంటే ఈ నాడు ప్రపంచం మొత్తంమీద తైలధాన్యాల వుత్పత్తి వనస్పతి వుత్పత్తి బాగా పెరిగిందనీ, కాని వుత్పత్తితోపాటు ధరలు కూడా విపరీతంగా పెరిగిపోయాయనీ, అన్నారు.

1950 లో తైలధాన్యాలు వనస్పతి యుద్ధానికి పూర్వంకంటే 17 లక్షల టన్నులు ఎక్కువ వుత్పత్తి అయింది. తైలధాన్యాల ధరలు నూటికి 12 వంతులు మొదలుకొని 24 వంతులదాకా పెరిగాయి. భారతప్రభుత్వం తైలధాన్యాల ఎగుమతి విధానాన్ని ఎప్పటికప్పుడు తగినవిధంగా సవరించుకుంటూ వస్తోంది.

ప్రపంచంలో ముడిసరుకుకు విపరీతమైన గిరాకీ ఏర్పడి వుండడంచేత మందు మందు పరిస్థితులు ఎలా పరిణమిస్తాయో చెప్పలేం. ఆహారపంటలకు దెబ్బ తగులకుండా తైలధాన్యాల వుత్పత్తిని పెంచడానికి సభ్యులు మార్గాలు ఆలోచించాలి."

రాజపాలం పత్తి

కోయంబత్తూరు, మార్చి 15: రాజపాలమ్ ప్రాంతంలో ఈమధ్యనూలులో పండిన పత్తిలో ఖర్చుగాక మిగిలినదంతా అమ్మగా దాబాడు మిల్లులకు తదితర ప్రాంతాల మిల్లులకు దక్షిణభారతి మిల్లు ఖామందుల ఆమోదం మీద రవాణాచేయరాదు అవుతుందనీ, వచ్చే పంటలో సగం దక్షిణాదిమిల్లులకు సగం ఇతరప్రాంతాల మిల్లులకు పంపకం చేయబడుతుందనీ, పత్తి డైరెక్టరు టి. బి. దశాల్ ప్రకటించారు.

అధికారవ్యవస్థ అభివృద్ధికి సూచనలు

న్యూఢిల్లీ, మార్చి 15: అభివృద్ధి ప్రణాళికల కార్యాచరణ దృష్ట్యా అధికార వ్యవస్థలను చక్కపరచడానికి తగిన సూచనలు చేయవలసినదని ప్లానింగ్ కమిషన్ శ్రీ ఎ. డి. గోర్వాలాను అభ్యర్థించినట్లు ప్రధాని పండిత నెహ్రూ నేడు పార్లమెంటులో ప్రకటించారు.

శ్రీ గోర్వాలా తన పరిశీలనను రెండు మాసాలలో సమర్పిస్తారని కూడా ప్రధానమంత్రి చెప్పారు.

రేషనింగు తొలగించుట ఉపద్రవకరము

బొంబాయి మంత్రి ప్రకటన

బొంబాయి, మార్చి 14: నైతిక కారణముల వల్లగాని, మరికారణముల వల్లగాని రేషనింగును తొలగించుట ప్రయత్నము ఉపద్రవకరమని సివిల్ సప్లయి శాఖలమంత్రి శ్రీ దినకరరావు దేశాయిగారు నేడు బొంబాయిశాసన సభలో ఒక తీర్మాన చందర్భమున మాట్లాడుచు చెప్పిరి. రాష్ట్రమునందలి కొన్ని ప్రాంతములలో రేషనుయేర్పాట్లు కూలిపోయినవని ఆయన అంగీకరించుచు యిందుకు కారణము కేంద్రమునుండి సరిగా ఆహారధాన్యములు అందకుండుటని ఇది కేవలము తాత్కాలికమని చెప్పిరి. ఆకలివల్ల మరణములు సంభవించెనను ఆరోపణను ఆయన తిరస్కరించెను. ఎవరైనా మరణించిన యెడల అందుకు కారణము ఆహారధాన్యముల కొరత కాదని, బీదతనమువల్ల వారు ధాన్యము కొనజాలకవల్లనై యుండునని ఆమంత్రి చెప్పెను. ప్రకృతి భీభత్సములవల్ల రాష్ట్రములో పంటలు 6 లక్షల టన్నులు తగ్గెనని రి. బట్టల కొరత లేకుండా చేయవలసిన వారు కేంద్రప్రభుత్వము వారనిరి.

మంత్రిపై ఆరోపణ ఉపసంహరణ

బొంబై, మార్చి 14: ఒకానొక బట్టలవర్తకుడు సివిల్ సప్లయిశాఖమంత్రి బంగువనుట చేత వ్యాపారములో చేసిన అక్రమములకు గాను మంత్రి అతని ప్రాసిక్యూట్ చేయక పోయెనని నిన్న శ్రీ హుజేరు ఆరోపణ గావించియుండెను. ఈ ఆరోపణచేసినందుకు శ్రీ హుజేర్‌గారు పరితాపపడి, దానిని నేడు ఉపసంహరించుకొనెనని రాష్ట్రీయ శాసన సభ స్పీకరు నేడు శాసనసభలో ప్రకటించెను. తాను ఒక పత్రికా వార్తపై ఆధారపడెనని, విచారణచేయగా అవన్నీ తప్పుడుమంత్రి బంధువుకాదనితేలెనని తనలేఖలో శ్రీహుజేర్ గారు స్పీకరుకు తెలిపిరి. సభ్యుడు పరితాపము వల్లడింపుటచేత తాను ఈ విషయమును సభాధికారోపసంఘమునుండి ఉపసంహరించుకొనుచుండెనని స్పీకరు చెప్పెను.

యు. పి. మంత్రి రాజీనామా

లక్నో, మార్చి 14: ఉత్తర ప్రదేశ్ రాకపోకలమంత్రి హుసేన్ మహమ్మద్ ఇబ్రహీంగారు తన ఉద్యోగమునకు రాజీనామా నిచ్చెను. హుసేన్ మహమ్మద్‌గారు మంత్రిగా నుండక తప్పదని ముఖ్యమంత్రి శ్రీ పంతుగారు చెప్పగా తాను రాజీనామా నిచ్చెనని, రాజీనామాను తాను ఉపసంహరించుకొనగోరుట లేదని హుసేన్ మహమ్మద్ గారనిరి.

రెండు వేలయిండ్ల దహనము

టేటియా, మార్చి 14: చాంపరాన్ జిల్లాలో గత నాల్గు వారములలో 2 వేలకుపైగా గుడిసెలు పరశురామప్రీతియైనవి. అనేక వేల మంది గ్రామస్థులు నిలువ నీడలేకున్నారు. హరినగర్ దక్కా రమిల్లులో గూడ గత వారము మంటలు లేచి చాలా గుడిసెలను, ట్రాక్టర్లను, ట్రక్కులను నాశనముచేసెను.

మిడతల సంహారమునకు ప్రయత్నం

సిమ్లా, మార్చి 14: తూర్పుపంజాబులో మిడతలను నాశనముచేయు యంత్రములకొనుటకుగాను ప్రభుత్వమువారు 5,25,000 రూ. మంజూరుచేసిరని పంజాబు ఎసెంబ్లీలో నేడు ముఖ్యమంత్రి శ్రీ గోపీచంద్ భార్గవా గారు చెప్పిరి. ఇందుకుగాను ఇదివరలో ఒకలక్ష రూపాయలు మంజూరు చేసియుండిరి.

వ్యభిచార నేరం

స్త్రీలకు కూడా వర్తించవలెనని హైకోర్టులో కేసు

మదరాసు, మార్చి 14: ఇండియను పీనలు కోడులో 497 సెక్షనుప్రకారం రంకు నేరమునకు పురుషుని మాత్రమే శిక్షించి స్త్రీనివిడచిపెట్టుటకు అవకాశంకలదు. ఈ నేరం ఉభయులు సమాన కారణంపైన తప్పదగుగనేరదు కావున, సెక్షను ప్రకారం పురుషుని ప్రత్యేకించి వారినే శిక్షించుటకు అవకాశమొసంగబడినది కనుక, సదరు సెక్షను రాజ్యాంగ విధానంలో పురుషులకు స్త్రీలకు ఎట్టి వ్యత్యాసం చూపకూడదని గల 31 (1) నూత్రానికి విరుద్ధమని, తనపై శిక్షరద్దుచేయాలని గోవిందపెట్టి పాలెంలోని సి. ఎస్. సుబ్రహ్మణ్యం అను నతడు దాఖలుచేసిన అర్జీపై హైకోర్టులో న్యాయమూర్తి ఎ. ఎస్. పి. అయ్యరుగారు విచారించి, యీవిషయం ఫులుబెంచి జడ్జీలు విచారించాలని ఉత్తరువు చేసిరి.

సుబ్రహ్మణ్యం, డా॥ సుగుణాబాయిగారు వరుసగా కొన్నినాళ్లు ఒకే గదిలో పంకుకొని ఆమె విడాకులకు పొందిన భర్తను విడిచి పెండ్లిచేసుకోరలచిరని మేజస్ట్రేటు కోర్టులో దావా వేయగా, అతనికి 6 నెలలు కఠినశిక్ష విధింపబడెను. కోయంబత్తూరు జిల్లా జడ్జి ఆశిక్ ఖాయంచేసెను. ఆశిక్ రద్దుచేయమని హైకోర్టులో అపీలు చేయగా, పై ఉత్తరువు చేయబడెను.

కాలదోషముపట్టిన వస్త్రములు

మద్రాసు, మార్చి 14: కంట్రోలు దినుసుల డైరెక్టరు నేడొక ప్రకటచేసిరి.

మిల్లులలో 1 జనవరి 1950 నాటినుండి 'పాకో' చేసిన వస్త్రములు నిలువలు కాలదోషముపట్టియున్నప్పటికినీ, ఈ రాష్ట్రములో వర్తకులు 31-7-1951 వరకు క్రయవిక్రయాదులు జరుగవచ్చునియు, విడివిడిగా తమవద్ద నిలువయుంచుకోవచ్చునియు తెలిపిరి. 1-8-51 నాడు వర్తకులు తమవద్ద మిగిలిపోయిన ఈ బాపతు వస్త్రముల లెక్కలు దాఖలుచేసి, నిర్ణీత రుసుములు చెల్లించి, తిరిగి ముద్రలు వేయించుకొనవలెను.

అసెంబ్లీలో ప్రశ్నోత్తరములు:

నేతవారికి ఆర్థిక సహాయం

నూలుపరిస్థితిపై రివెన్యూ మంత్రి ప్రకటన

మదరాసు, మార్చి 15: కృష్ణా, గుంటూరు, పడమర గోదావరి, చిత్తూరు, సేలం జిల్లాలలోను, అరప్పుకోట్టై, శ్రీవిల్లి పుత్తూరు, రాజపాళయం, పరమకుడి నేతె కేంద్రములలో, చిన్నలపట్టే, మధుర నగరములలోను నేతవారికి కుటుంబయనకు, వారమునకు రూ. 2-8-0 చొ॥న సగము సహాయము మంజూరు చేయబడినదని రివిన్యూమంత్రి శ్రీ సీతారామరెడ్డి నేడు అసెంబ్లీలో నల్లడించిరి.

అనుబంధ ప్రశ్నలకు సమాధాన మిచ్చుచూ నూలు పరిస్థితి చక్కబడుచున్నదనియు, అందువల్ల ఇక నగదు సహాయము ఇవ్వవలసిన అవసరము వుండదని ఆశించుచున్నామని కూడ శ్రీ సీతారామరెడ్డి తెలిపిరి.

రాష్ట్రములో చేనేతవృత్తిసరించి సమగ్ర పరిశీలన చేయుటకు ఒక కమిటీని వేయుదురా యని శ్రీ వరదాచారి అడిగిరి.

శ్రీ సీతారామరెడ్డి: పరిశ్రమల మంత్రికి ఆ ప్రశ్న వేయవలెను.

శ్రీ కాశేశ్వరరావుగారు తెలుగులో కృష్ణా జిల్లాలో ఎంతమందికి, ఎన్ని కుటుంబములకు ఇచ్చినారో నెప్పెదరాయని అడిగిరి.

ఈ విషయములో ప్రత్యేకముగ ప్రశ్న వేసిన జవాబు ఇచ్చుటకు సాధ్యమౌతుందని రివిన్యూ మంత్రి తెలుగులోనే సమాధానమిచ్చిరి.

పొగాకు పంట

మదరాసు, మార్చి 15: నేడు అసెంబ్లీలో వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బి. షెట్టి పొగాకు వుత్పత్తి దార్లకు ప్రభుత్వమువారు చూపించిన వసతులు గురించి తెలిపిరి.

శ్రీ బి. యస్. మూర్తి ప్రశ్నకు సమాధానమిచ్చుచూ 1947 లో 393000, 1948 లో 293759, 1949 లో 822356, 1950 లో 2,94,300, 1951 లో 3,21,300 యకరములు పొగాకు పంటక్రింద నున్నదనియు తరుణములో వానలు వున్నందున ఈ సంవత్సరము పొగాకుక్రింద విస్తీర్ణము పెరిగినదనియు, పొగాకు వుత్పత్తి దార్లకు ప్రత్యేకముగ వసతులు ఏమీ చేయలేదనీ అయినే పొగాకు విక్రయమునకు సౌకర్యములు చేయబడినవని చెప్పిరి.

ఆసౌకర్యములను వివరించుచూ గుంటూరు, కృష్ణా, తూర్పుగోదావరి జిల్లాలలో పొగాకును వాణిజ్య పంటల చట్టముక్రిందికి తీసుకొని వచ్చినామని తెలిపిరి. రాజమండ్రిలో కూడ గుంటూరు విజయవాడలో వలె రెగ్యులేటెడ్ మార్కెటును ఏర్పాటు చేయవలెనని వుత్తర్వులు జారీ అయినవి. గుంటూరులో వుత్పత్తిదారుల క్షేమం ఆలోచించి ఈ తరుణమునుండి పొగాకుకు ఏలం ఏర్పాటు చేయబడి మచ్చుల దొడ్డికి అయిదుమైళ్ళలో కొనుగోలు విక్రయములు నిషేధించబడినవనీ, సంధ్యాలలో ఒక పరిశోధన కేంద్రమును ఏర్పాటు చేసినామని తెలిపిరి.

శ్రీ మూర్తి.- పంట పెరిగినందున ఆహార పంటకు నష్టము కలుగలేదా?

స: నెప్పుడో తిగినంతగ పొగాకు పంట ఎక్కువ కాలేదు.

శ్రీ విశ్వనాథం: ఇందులో "వర్జీనియా" ఎంతవుంది?

స: భోగట్టాలేదు.

లింగరాజు: పొగాకుకు బదులు ఆహారము పండించుట అవసరముగదా?

స: ఇది విదేశ నాణెములను సంపాదించే పంట.

తెనాలితాలూకా చేనేతకార్మికుల కరువుభత్యం

తెనాలి, మార్చి 12: ఈ తహశీలుదారు వారు ఈ పట్టణంలోని బీద చేనేతకార్మిక కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రు2-8-0 చొప్పున 368 కుటుంబాలకు నేడు కరువుభత్యము యిచ్చిరి. ఇదేవిధముగా తాలూకాలోవున్న అన్ని నేద చేనేతకుటుంబాలకు పంచుచున్నారు.

బళ్లారి రాఘవాచార్యుల స్మారకోత్సవములు

విజయనగరం, మార్చి 13: నాట్య కళాప్రపూర్ణ బళ్లారి టి. రాఘవాచార్యుని ద్వితీయ వర్ధంత్యుత్సవములు ఏప్రిల్ 16 లగాయితు 18 వరకూ, విజయనగరంలో జరుపబడును. ఈ ఉత్సవముల సందర్భంలో నాటకములందును, నాటికలందును, పోటీయేర్పాటు చేయబడెను. ఉత్తమ నాటకమునకు రాఘవాషీల్డు, ఉత్తమ నాటికకు, కళాప్రపూర్ణ రజతపాత్ర, ఉత్తమ నటునకు నటికి అర్హమైన బహుమతులు, యివ్వబడునని, వివరములకు వి. వి. శ్రీరాం (కార్యదర్శి) గారికి వ్రాయవలెనని తెలుపుచున్నారు.

అగ్నిప్రమాదములు

తిరుపతిని సమీపమందున్న గొల్లపల్లి అనే గ్రామములో యీ నెల 13 న అగ్నిప్రమాదమువల్ల సుమారు 15 ఇండ్లు పరశురామప్రీతియైనవి. నాలుగు గేదెలు, 6 మేకలు, ఆహారధాన్యములు తగులబడిపోయినవి. నష్టం సుమారు 15 వేల రూ.ల వరకూ ఉండును. తిరుపతి ఫైర్ ఆఫీసర్ శ్రీ కే. మహాదేవన్ తమ సిబ్బందితో వెళ్ళి మంటల నార్పిరి.

ఉద్యోగవార్తలు

చెన్నపట్నం, మార్చి 15: శ్రీ యం. వెంకటసుబ్బయ్యగారు మదరాసు స్మాలు కాజుకోర్టు జడ్జి కడప, కర్నూలు, నంద్యాల జిల్లామేజస్ట్రేటుగా తాత్కాలికముగా నియమింపబడిరి.

శ్రీ యస్. వై. కృష్ణస్వామి ఐ. సి. ఎస్. గారిని ఇండియా ప్రభుత్వంవారు మదరాసు ప్రభుత్వ సర్వీసుకు మార్చి 1 వ తేదీనుండి మరల పంపివేసినారు. ఆయనకు ఏప్రిల్ 30 వరకు మదరాసు ప్రభుత్వంవారు సెలవొసగియున్నారు.

శ్రీ యస్. టి. జ్ఞానప్రకాశంగారు సెలవునుండి రాగానే కృష్ణా పోలీసు డివిజనలో ఇంజనీరుగా నియమింపబడిరి.

ఆంధ్రకాంగ్రెసు అధ్యక్షత: రాయలసీమ ఐక్యతాకృషి

మంత్రులతో రాయలసీమసభ్యుల చర్చలు

చెన్నపట్నం, మార్చి 15: మద్రాసుప్రభుత్వ ఆర్థికశాఖామాత్యులు బెజవాడ గోపాలరెడ్డిగారు చిత్తూరు జిల్లానుంచి తిరిగివచ్చిన తర్వాత రాయలసీమ ఐక్యతకు కృషిచేయుచున్న పెంగల్వరాయ నాయుడు, వి. సి. సుబ్బారెడ్డి, ఇ. వి. సుబ్బారెడ్డి, బాలనారాయణరెడ్డిగారలు వారితో సంప్రదింపులు జరిపిరి. నిన్ననుగూడా వారు సమాలోచనలు జరిపి తమ కృషి ఫలితముల సమీక్షచేసిరి. శ్రీ సంజీవరెడ్డిగారు విజయవాడ స్టేషనుకు పూర్వము ఈశాభ్యులు వారి యత్నముల ఫలితములను సంజీవరెడ్డిగారికి నివేదించిరి. తమ యత్నములకు మంచి ఫలితము కనిపించినదనియు, ఫుస్ట 18 వ తేదీనుంచి మిగతా నాయకులను, ప్రతినిధులను కలుసుకొనుటకు రాయలసీమ జిల్లాలలో మరల సంచారము చేసెదమనియు ఉపసంఘ ప్రతినిధి ఒకరు ఆంధ్రపత్రిక ప్రతినిధికి తెలిపిరి.

బరంపురమునకు రంగా గారి రాక

బరంపురం, మార్చి 11: కాంగ్రెసు కార్యవర్గసభ్యుడు ఎన్. జి. రంగాగారు నిన్న నిచ్చటికివచ్చిరి. పట్టణ ఆంధ్రకాంగ్రెసు సంఘ యాజమాన్యమున, ఇమ్మడిశెట్టి రామయ్య గారి అధ్యక్షతను జరిగిన సభలో డా॥ పూడి పెద్దిసత్యనారాయణగారు రంగాగారిని గూర్చిన పరిచయ వాక్యములు పలికిరి.

భారతప్రభుత్వము ఏవిధముగా నైనను డబ్బును తెచ్చి ప్రాశస్తులను నిర్మించవలెననియు, కంట్రోళ్ళను తొలగించి దేశములో ప్రబలిన అవినీతిని అణచి వేయవలెననియు రంగాగారు పలికిరి. చేనేత కార్మికులకు నూలు సరఫరా నిరాటంకముగా జరుగునంతవరకు వస్త్రముల కొరత వుండితీరునని హెచ్చరించిరి.

ఆంధ్రరాష్ట్రము యిప్పటిలో రాకపోవచ్చునని పలుకుచూ, సర్దార్ పటేల్ వంటి నాయకులున్నట్లయిన అట్టిది 3 మాసములలోనే సాధించగలమనిరి. ఎం. వి. రమణారావు గారి వందనములతో సభ ముగిసినది. పట్టణకాంగ్రెసు వారు నాటిరాత్రి రంగాగారి గౌరవార్థము విందుచేసిరి. తదనంతరము వారు రైలులో కలకత్తాకు వెళ్ళిరి. (స్వ. వి)

కవిటిలో రంగాగారి ప్రసంగం

శ్రీకాకుళం జిల్లాలలో తిమ పర్యటన సందర్భమున ఎన్. జి. రంగాగారు, నీరుకొండ రామారావు, నడింపల్లి రామభద్రరాజు (ఎం. ఎల్. సి) గౌతు లచ్చన్న (ఎం. ఎల్. ఎ.) ప్రభృతులతో సహా ఈ 10 న ఇచ్చటికి వచ్చిరి. ఇచ్ఛాపురం తాలుకా కాంగ్రెసు, రైతుకాంగ్రెసు సభ్యులు యాజమాన్యమున కవిటిఫిర్కా రైతు మహాసభ ఏర్పాటైనది. పైసంఘములతోబాటు రాజపురం చేనేత కాంగ్రెసు, వ్యవసాయకూలీ కాంగ్రెసు తదితర సంఘములు సన్మానపత్రములు సమర్పించిరి. రంగాగారు ఉపన్యసించుచూ రైతులు రాబోవు ఎన్నికలలో కాంగ్రెసు ద్వారా రైతుకూలీ ప్రజారాజ్యమును స్థాపించుకొనవలెనని హెచ్చరించిరి.

రంగాగారు ఇచ్ఛాపురమునకు వెళ్ళిపోగా రైతు ప్రతినిధులు ఫిర్కాకిసాన్ కాంగ్రెసు సంఘమును స్థాపించుకొనిరి. ఫిర్కాలోని గొణ్ణూమరిగెడ్డ మురుగు స్కీము, బాహుదా వరదగట్ల పనులు ప్రారంభించమని ప్రభుత్వమును కోరుచూ తీర్మానము చేసిరి.

ద్రవ్యాపహరణ నేరమునకు శిక్ష

కర్నూలు, మార్చి 13: నంద్యాల రేవనింగు ఆఫీసు హెడ్‌గుమాస్తా మాధవరావుగారు ప్రభుత్వ ఖజానాలో కట్టుటకుగాను 7-3-49 తేదీన తమకు యివ్వబడిన రూ. 679-5-10 ఖజానాలో కట్టక స్వంతమునకు ఉపయోగించుకొన్న నేరమునకు నంద్యాల జిల్లామేజస్ట్రేటు వి. పి. సి. 409 సెక్షను క్రింద అతను అపరాధించిన సొమ్మును జరిమానాగాను, ఆరునెలలు కఠినశిక్ష విధించిరి. అందుపై అతను అపీలు చేసుకోగా కర్నూలు జిల్లా సెషన్సుజడ్జి యగు శ్రీ వి. సుబ్రహ్మణ్యనాడారుగారు మొన్నటిదినం తీర్పుచెప్పుచు అపహరింపబడిన సొమ్ముకంటే ఎక్కువ సొమ్మును మేజస్ట్రేటుగారు జుల్మానాగా విధించకపోవడం పొరపాటనియు, సొమ్మును అక్రమ వినియోగము చేసిన నేరములలో అపహరింపబడినసొమ్ముకంటే యెక్కువ మొత్తం జుల్మానాగా వేయవలెననియు, ముద్దాయియింత వరకు అనుభవించిన శిక్షతోకూడ యింకను ఒకనెల కఠినశిక్ష అనుభవింపవలె ననియు, రూ 700/- జుల్మానాను, జుల్మానా చెల్లించని పక్షమున యింకను మూడునెలలు కఠినశిక్ష అనుభవింపవలెనని తీర్పు చెప్పిరి. ముద్దాయి జరిమానాను కట్టివేసెను. (స్వ.వి.)

కర్నూలులో మసూచి

కర్నూలు, మార్చి 13: యెండకాలము వచ్చుటతో కర్నూలులో మసూచి కము ప్రారంభమైనది. ఇంతవరకు 20 మందికిపోక్ మార్కులు కనిపించాయి. మున్సిపల్ చైర్మన్ ఆఫీసరు శ్రీ జేకాయి చౌదరిగారు స్వయముగా కాఫీహోటళ్లు భోజనశాలలు, సెలూన్లు మొదలగువాటికివళ్ళి నిర్బంధంగా టీకాలు వేయుచున్నారు. పట్టణ పిథి గోడలపై కూడ "టీకాలు వేయించుకొనుడు" అను నినాదము ప్రతిచోట కనబడుచున్నది. యిందుకొరకు ప్రత్యేక సిబ్బందికి తెర్పీడుయిచ్చి వారినికూడ పనిలో నియమించి పని చురుకుగా జరిపించుచున్నారు. సినిమాలలో కూడ మసూచికమువల్ల కలుగు అపాయములను తెలుపుచు స్లయిడ్లు చూపబడుచున్నది.

యింతవరకు 3000 మందికి టీకాలు వేయబడినట్లు తెలియుచున్నది. (స్వ. వి.)

ఈజిప్టు స్టర్లింగు నిలువల విడుదల

ఒడంబడిక కుదిరినది

లండన్, మార్చి 15: ఈజిప్టు స్టర్లింగునిలువలపై బ్రిటన్, ఈజిప్టులకు ఒడంబడిక కుదిరినట్లు నేడు ఇక్కడ ప్రకటన జరిగింది.

ఈ జిప్టుకు బ్రిటన్‌లోఉన్న స్టర్లింగు నిలువలమొత్తం 23 కోట్ల పౌనులు. దానిలో 15 కోట్ల పౌనులు వచ్చే పదిహేనుసంవత్సరాలలో కాని, లేక పదిమూడున్నర సంవత్సరాలలో కాని ఈజిప్టుకు విడుదలచేయడం జరుగుతుందని ఖజానాశాఖ కార్యదర్శి డంగ్లస్ జే ఈ రోజున కామన్సుసభలో ప్రకటించారు.

తితిమ్మా 8 కోట్ల పౌనులు విడుదలచేసే విషయమై పైన సూచించిన కాలపరిమితి ముగిసిలోగా ఈ ఉభయ ప్రభుత్వాలకు రాయబారాలు జరుగుతాయని ఆయన వివరించారు.

ఆ కాలపరిమితిలో సాలుకు 1,10,00,000 పౌండ్లు ఖరీదుచేసే పెట్రోల్ సరకులు ఈజిప్టుకు సరఫరా చేయడానికి బ్రిటన్ అంగీకరించింది. ఈ జిప్టు స్టర్లింగు నిలువల మొత్తాన్ని బ్రిటన్ స్వతంత్రించి లెగ్గించడానికి ప్రయత్నించదని హామీ ఇచ్చినట్లు జే వెల్లడిచేశారు. ఈ ఒడంబడికపై పార్లమెంటులో చర్చ జరుగునిచే దానిపై బ్రిటిష్ ప్రభుత్వం సంతకం చేయదనికూడా ఆయనమాటాడారు.

రేడియో

మార్చి 18 ఆదివారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 ఎస్. జి. కిట్టన్న (రి). 7-30 విన్నపీది మారదమనిషి కథానిక ప్రసారకి నాలుగ పుదుకులు 8 అంగ్లమున వా॥ 8-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా.

మ॥ 1 కిల్పలత శ్రోతలు కోరిన రికార్డులు 1-30 అంగ్లమున వా॥ 1-40 గానసుధ (రి). హేమమాలిని పద్మిని విజయరాఘవన్ కుమారిలక్ష్మి 1-50 తెలుగున వా॥ 4 బొమ్మరిల్లు నిర్వాహణ ఏడిద కామేశ్వరరావు అల్లరిచిల్లాటిక మన నాయకులు బాలగంగాధరతిలక్ ప్రసంగం. వింతలు విశేషాలు కంచుమిగ్రహముకథ తపాల పంచి చిలుకపలుకులు సెలవు.

సా॥ 5-30 పోవరవు రామచంద్రరావు వేణువు 6 అంగ్లమున వా॥ 6-10 హిందీలో వా॥ 6-20 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-30 గ్రామస్థుల కార్యక్రమం జీవితం గీతికాకథ (రి). 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం జీవితం రెండవభాగం 7-30 ఎస్. జనార్దనరావు 7-45 కర్నాటక సంగీతం హిందుస్తానీ సంగీత ప్రదర్శనము ప్రసంగం. ఎం. రామలింగశాస్త్రి 8 శ్రీ వి. సత్యనారాయణ గాత్రం టి. శేషయ్యలు వయొలిన్ క్రాష్ణిడి హనుమంతరావు మృదంగం 9 అంగ్లమున వా॥ 9-15 గానసుధ (రి). బిబ్బోబీగం హీరాబాయ్ బరోడేకర్ 9-30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతము 7-30 ఉదయగానము (రి). షబ్నమ్ పహార్ నేదూల్ షాజహాన్. దిల్‌గీ, నవియర్‌నామ, భక్తిసూరదాస్, హనుతేజంశా, సబక్, ఆర్లేదేవ్ 8 అంగ్లమున వా॥.

మ॥ 1 కలకాడ్ ఎస్. మహాదేవన్ ఎ. ఐ. ఆర్. ఆర్కెస్ట్రానహా 1-30 అంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 ఫిలిం సంగీతం (రి). 2-10 గానమంజరి (రి). 2-30 తిరుచపలె. 3 ఎం. ఎ. కల్యాణకృష్ణభాగవతర్ వీణ 4 మలయాళమున రూపకము 4-15 కన్నడమున నాటిక 4-30 పాశ్చాత్య సంగీతం (రి).

సా॥ 5-30 తిరువాడి ఎస్. కృష్ణమూర్తి 6 అంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-15 పై. దేవకి 6-45 మనస్కాల్ ఎస్ నటరాజయ్యర్ 7-30 గీతమంజరి (రి). 7-45 (ది) వలె. 9 అంగ్లమున వా॥ 9-15 అంగ్లప్రసంగం 9-30 టి. ఆర్. మూర్తి 9-45 పాశ్చాత్య సంగీతం (రి). 10-30 ముగింపు.

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 బి. ఎస్. రాజయ్యంగార్ (రి). 7-30 పిల్లల కార్యక్రమం తమిళమున 8 (ఎ) వలె.

మ॥ 1 (ఎ) వలె. 1-40 ఫిలిం సంగీతం (రి) 1-50 తెలుగున వా॥ 2 వీణ నిలయవిద్యాంసుడు 2-15 ఆటవిడుపు నిర్వాహణ న్యాపతి రాఘవరావు రాలెదిన్ని పిల్లలార పిలువుపాట మీ ఉత్తరాలు బాలయోగి నాటక రికెట్టివు కొండలరావుకథ పాటలు అవి పోదామా 3 (ఎ) వలె. 4 కదంబం (రి). విజయకుమారి, అపూర్వ సహోదరులు. జయవంతిదేవి ఎ కమలాదేవి కె. ఎస్. లక్ష్మి, పైజయంతిమాల మన్నార్‌గుడి సావిత్రి గోటు వాద్యం టి. ఎస్. ఆర్. నటరాజసుందరం నాగస్వరం.

సా॥ 5-30 (ఎ) వలె. 6-15 సాయంసంగీతం (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం జీవితం గీతికాకథ (రి) 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం జీవితం రెండవభాగం 7-30 (ఎ) వలె. 7-45 నాగర్‌కోయిల్ కె. మహాదేవన్ 8-30 టి కె. రామమూర్తి వయొలిన్

స్పీకర్ రూలింగ్‌పై సభ్యుల వాదన

ప్రధానిపై కుంజ్రూ ఆరోపణ

న్యూఢిల్లీ, మార్చి 15: భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నివలే మాట్లాడినట్లు పండిట్ కుంజ్రూ నేడొక ఆరోపణ చేశారు.

రాజప్రమాణ బిల్లును గూర్చి మూడవసారి పరిశీలన జరగవలసివున్న సందర్భంలో నజీర్ అహ్మద్ లేచి ఉపన్యాసం ఇవ్వబోగా, స్పీకరు మావ్‌లంకర్ ఆయనను వారించి మూడోసారి పరిశీలన జరుగుతున్న సందర్భంలో చర్చలు అనవసరమని, అదీగాక ఈ బిల్లుమీద రెండురోజులుగా చర్చ జరిగింది కాబట్టి ఇంకా సభ్యులు ప్రసంగించవలసిన అవసరం కన్పించదని రూలింగు ఇచ్చారు.

ఈ రూలింగుమీద పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీసి, స్పీకరు ఈవిధమైన రూలింగు ఇవ్వడం ధర్మమా? మూడోసారి పరిశీలన సందర్భంలో చర్చ జరగరాదని ఎచ్చటవున్నది? అని ప్రశ్నించారు. మావ్‌లంకర్, తాను అన్ని బిల్లులను గూర్చి ఆ రూలింగు ఇవ్వలేదని, ఈ ఒక్క రాజప్రమాణ బిల్లును గూర్చి మాత్రమే ఇచ్చానని అట్లా చేయడానికి అయిన కారణాలను గూడా వివరించివున్నానని వివరణ చేశారు.

దానిమీద పండిట్ గోవింద మాల్వియా అందుకొని, ఈ విషయం చాలా ముఖ్యమైనదని ఈ విషయాన్ని స్పీకరు దృష్టికి తీసుకురాకపోవడం సభ్యులు బాధ్యతతో తెలియక ప్రవర్తించడమేనని వాదించారు. స్పీకర్ మావ్‌లంకర్ ఈ చర్చకు సమాధానం ఇస్తూ, స్పీకరు ప్రవర్తన సరిగ్గా లేదని సభ్యులు భావిస్తే అందుకు మార్గాంతరం లేకపోలేదని అన్నారు

ఈ మాటమీద ప్రధాని నెహ్రూ కల్పించుకొని, స్పీకరు నడవడిలో లోపం ఏమీ లేదని ఆయన అనుసరించిన కార్యవిధాన క్రమం ఉచితంగాను, చట్టవిహితంగాను, హేతువాద విహితంగానూ వున్నదని అన్నారు. ఒకవేళ స్పీకరు ఏదన్నా అపమార్గాన నడిచినట్లయితే, ఆ విషయాన్ని ఏవిధంగా తేల్చాలో అవిధంగా తేల్చాలిగాని, సభా కార్యక్రమాన్ని అడుపులేకుండాను, స్పీకరు అధికారం చలామణీ కాకుండాను చూడాలని భావించడం అసమంజసంగా కన్పించక తీరదని, అట్లా కాకపోయిన పక్షంలో కొంతమంది సభ్యులుసభినంతా గుత్తపుచ్చుకోగలరని ఆయన హెచ్చరిక చేశారు.

కామత్: గుత్తపుచ్చుకోవడం అనే మాటను వాడటంపట్ల అసమ్మతిని తెలియజేస్తున్నాను.

కుంజ్రూ: ప్రధాని నిరంకుశభావాన్ని వహిస్తున్నారు.

బ్రిటనులో కార్మిక,టోరీ పక్షాల ఎత్తుపై ఎత్తులు

లండన్, మార్చి 15: కేవలం 7 వోట్ల సంఖ్యాబలంతో అధికారంలో ఉన్న లేబర్ పార్టీని నడతోయాలని కన్సర్వేటివ్‌లూ, ఏ విధంగానైనా అధికారాన్ని నిలబెట్టుకోవాలని లేబర్ పార్టీ, బ్రిటిష్ పార్లమెంటులో వేస్తున్న ఎత్తులపై ఎత్తులు నేడొక అడుగు ముందుకు వెళ్ళినవి.

ప్రస్తుత నియమావళి నను సరించి రాత్రి సమావేశాల్లో మాత్రమే ప్రభుత్వ ఉత్తరవులమీద చర్చలను పొడిగించటానికి అవకాశం ఉన్నది. అందువల్ల కన్సర్వేటివ్‌లు అదే పనిగా రాత్రి సమావేశాలు కూడా సాగిస్తున్నారు. ఈసమావేశాల్లో ఓటమి రాకుండా ఉండటానికి లేబర్‌పార్టీ తన సభ్యులందరినీ ఎల్లప్పుడూ కూడగట్టుకుని ఉంచుకోవలసి వస్తున్నది.

ఈ ఇబ్బంది తప్పుకొనటానికి 100 మందికి పైగా లేబర్ సభ్యులు ఒక ఎత్తును వేశారు. రాత్రి 10 గం. తర్వాతి కౌనున్సు సభ దగ్గర మద్యపానీయాలను అమ్మకుండా నిషేధించాలని వీరు ప్రతిపాదించారు.

ఈనిరంతర సంఘర్షణలవల్ల లేబర్ ప్రభుత్వం ఎప్పుడో కూలిపోవచ్చునని పత్రికావర్గాలు చెపుతున్నారు కాని, సోషలిస్టువర్గాలుమటుకు శాంతదృతువు వచ్చే వరకూ లేబర్ ప్రభుత్వం ఎంతో తక్కువ సంఖ్యా బలంతోనైనా అధికారంలో ఉండ ప్రయత్నిస్తుందని అంటున్నారు.

'ఆహారపోరాటాన్ని ప్రజలు ప్రభుత్వం కలిసిసాగించాలి'

మంత్రి ఎ. బి. షెట్టిగారి ఉద్బోధ

వ్యవసాయశాఖ పద్దుకు అసెంబ్లీ ఆమోదం

మైసూరు, మార్చి 15: మదరాసు అసెంబ్లీ యీవాళ స్పీకరు శ్రీ జి. శివషణ్ముగం పిళ్ళగారి అధ్యక్షతన సమావేశమైనప్పుడు ప్రశ్నోత్తరములకు తర్వాత వ్యవసాయశాఖ పద్దుపై చర్చ సాగినది.

కెట్టినాడు రాజా, అమ్మాపేట వంకట్రామయ్య, చిన్నకొడూరు ఇబ్రహీం, మాణిక్యం, రామానుజరెడ్డిగారలు వ్యవసాయ దారులకెక్కువ సౌకర్యములు అవసరమనిరి.

శ్రీ మేడూరి నాగేశ్వరరావుగారు రాష్ట్రంలో ప్రజలకు కావలసియున్న ఆహారమునకు పండేదానికి ఎక్కువ లేదా లేకున్నదనియు, రాష్ట్రంలో యుండే దాదాపు 2 కోట్ల ఎకరముల బంజరు భూములలో మేకొద్ది భాగమైన సాగుచేసి సాధించగల్గునట్లయితే ఆహారకొరత తీర్చ వీలున నియు నుడివిరి.

మంత్రి జవాబు

మంత్రి శ్రీ ఎ. బి. షెట్టిగారు సభ్యులు చేసిన విమర్శలకు సమాధానమిచ్చుచూ మన దేశమున రైతులు సామాన్య స్థితిగతులు కలవారైయున్నారనియు, మనదేశ పరిస్థితులెంతవరకు విదేశీయ వ్యవసాయ పద్ధతులకు అనుగుణముగా నుండగలవనే విషయము తెలుసుకొనవలెననియు, వట్టి విధి ఉపన్యాసాలరోజులుపోతున్నవనియు చెప్పిరి. విశ్వనాథంగారు పరిస్థితులుమారితే రేపు మంత్రిగారావచ్చుననియు అందుచేత ఆయనయింకొకొంచెం బాధ్యతాయుతంగా అంకెలూ, ఆపీయిచ్చి విమర్శచేసి యుండవలసినదనిరి.

శ్రీ విశ్వనాథంగారు: "నేను చెప్పేది మంత్రిగారు యింకొ బాధ్యతాయుతంగా పరిస్థితులు గ్రహించి పనిచేసియుండవలసిందని."

మంత్రి ఎ. బి. షెట్టి: "వర్షాలు సకాలంలో పడితే యిబ్బంది ఉండేదిగాదు. ఇనుము ఉక్కు తక్కువగానే ఉన్నది. ధాన్య సేకరణ ప్రభుత్వాన్ని ప్రజాదరణకు దూరులచేసినది. ఏటార్కో లక్షల జనాభా పెరుగుతోంది. ఏటా 17 వేల టన్నుల ఆహారధాన్యాలు కావలసివస్తున్నది. రసాయనిక ఎరువులు కావలసివున్నవి. విత్తులుమంచివి కావలసిఉన్నవి. ఉన్నంతవరకు ఆయిల్ ఇంజన్లు, పంపుసెట్లు సబ్సిడీలతో ఎరువులు పంచిపెట్టబడినవి. 47-48లో 70 లక్షలు, 48-49లో 41లక్షలు, 49-50 లో 96 లక్షలు, 50-51 లో 185 లక్షలు తక్కావీ ఋణములు ఇవ్వబడినవి. ఒక కోటి ఎరువులు కొనుటకు పడ్డీలేని ఋణాలు ఇవ్వబడుతున్నవి. 66 లక్షలతో 1500 ఆయిల్ ఇంజన్లు 500 మోటార్లు రప్పింపబడినున్నవి. 200 ఇంజన్లు అద్దెకు తెప్పింపనున్నాము. సాగుకాగల భూమి దండిగా ఉన్నదనుచున్నారు. గాని వారు తెలిపిన అంకెలు సందేహాస్పదములు. విశ్వనాథంగారు విత్తులను ప్రభుత్వమే ఎందుకు నాటరాదన్నారు. ఈ భావము మంచిదేగాని ఉన్న చిక్కు ధనాభావము. రాష్ట్రంలో 39 పరిశోధనా ప్రాంతములు ఉన్నవి. ఇంకా మంచి విత్తులు కావలసిఉన్నవి. వ్యవసాయోద్యోగులు సాంకేతిక సలహా ఇచ్చుటవారి విధి. ప్రజలచిత్తం ఎరువులమీదకు, యంత్రములమీదకు మారవలెను. బ్రహ్మాండమైన ఉత్పత్తి జరుగుటకు ప్రజాసహకారం ఉండవలెను. ఈ ఆహారపోరాటమును ప్రజలూ ప్రభుత్వముకలిసి సాగించవలెను. ప్రభుత్వము చేయవలసిందే ఇంకా ఉన్నది."

శ్రీ విశ్వనాథంగారు: మంత్రిగారు నేను బాధ్యతారహితంగా మాట్లాడినా సన్నారు. ఆరు కోట్ల సబ్సిడీ మురిగిపోయిందన్నప్పుడు కూడా ఆ అంకెలు ఆర్థికమంత్రి చెప్పిరి. సాగు గావలసినభూమి, తగ్గదల, క్రమంగా నాల్గు ఐదు సంవత్సరాల్లో తగ్గడమూ పంట తగ్గదల ప్రభుత్వం ఇచ్చిన అంకెలనే నేను ఉదహరించాను. బంజరుభూముల విస్తీర్ణముగూర్చి ప్రభుత్వానికేదికనుంచే మాట్లాడాను. ఎక్కడనుంచి మీకు అంకెలు వచ్చినవనగా ప్రభుత్వంవారి ప్రమాణము చూపించాను. అవి నమ్మదగినవిగావని ఆయన అనడంలో నిష్పాక్షికంగా మాట్లాడింది ఆయనా నేనా? ఏది ఉపన్యాసం రోజులైపోయినవని ఆయన అన్నారు. మంత్రులుచెప్పే శుష్కప్రమాణాలతోను ప్రదర్శించే శూన్యహస్తాలతోను ప్రజలు సంతృప్తిపడేకాలంగూడాపోయింది. మంత్రులంతే ఎవరో ప్రజలు తెలుసుకున్నారు (వినండి వినండి).

పద్దుకు అంగీకరించనిమీదట సభ మధ్యాహ్నం వాయిదా వేయబడెను.

అ. భారత రేడియోపై పాకిస్థాన్ ఆరోపణ

భారత ప్రభుత్వ ఆక్షేపణ

న్యూఢిల్లీ, మార్చి 15: మేజర్ జనరల్ అక్బర్ ఖాను, పాకిస్థాన్ సైన్యం సంపాదకుడు ఫెయిజ్ అహమ్మద్ ఫెయిజు మున్నగు వారి అరెస్టుల సందర్భమున అ. భా. రేడియో శుద్ధ అబద్ధము లైనట్టియు, అతిశయోక్తులైనట్టియు వార్తలను బ్రాడ్‌కాస్టు చేసిరని మార్చి 12 తేదీన పాకిస్థాను ప్రభుత్వము గావించిన ప్రకటనకు భారత ప్రభుత్వము వారు తీవ్రమగు ఆక్షేపణ గావించియున్నారు.

కరాచీ, లాహోరు పత్రికా సంపాదకులు గావించిన యిట్టి ఆరోపణకు గూడ భారత ప్రభుత్వమువారు ఆక్షేపించి యున్నారు.

ఈ ఆరోపణకు యెట్టి ఆధారమూ లేదని, ఈ అరెస్టుల విషయమై పాకిస్థాన్ అధికారులు గావించిన రెండు ప్రకటనలను మాత్రము అ. భా. రేడియో బ్రాడ్‌కాస్టు చేసెనని, లండన్ పాకిస్థానులనుండి వచ్చిన వార్తలను భారతి రేడియోవారు ఉల్లేఖించిరని, ఈ వార్తలన్నియు పాకిస్థాను పత్రికలు ప్రచురించినవేయని భారత ప్రభుత్వమువారు చెప్పుచున్నారు.

అమెరికా రక్షణబల శీఘ్ర నిర్మాణావశ్యకత

కాంగ్రెస్‌సభ్యులకు ప్రెసిడెంట్ ట్రూమన్ లేఖ

కీవెస్టు (ఫ్లోరిడా), మార్చి 15: "రష్యా నైపుణ్యవల్ల అమెరికా తనరక్షణ కార్యక్రమాలను అత్యంత శీఘ్రంగా నిర్వహించటం అవసరమయినది," అని ప్రెసిడెంట్ ట్రూమన్ కాంగ్రెసు సభ్యులకు కొందరికి ఒక లేఖను వ్రాస్తూ పంపించారు.

ప్రపంచశాంతికోసం ఆయుధ విసర్జనకు అంగీకరించవలసినదిగా రష్యాకు కొన్ని ప్రతిపాదనలు ట్రూమన్ చేయాలని వారు ప్రతిపాదించారు. దానికి సమాధానంఇస్తూ వ్రాసిన లేఖలో ట్రూమన్ పై హెచ్చరికను చేశారు.

"ఆటం ఆయుధాలనూ, తెదితర ఆయుధాలనూ కంట్రోలుచేసే నిమిత్తం అనేకసార్లు ప్రతిపాదనలు జరగ్గా, రష్యా వాటిని నిరాకరించింది. అమెరికన్ ఆయుధ నిర్మాణం అన్నిటికన్నా ముఖ్యంగా, ప్రపంచ యుద్ధాన్ని నివారించటానికి ఉద్దేశించబడ్డది. ఒకవేళ ఆపీడబలవంతానమనవెత్తినవచ్చిపడితే, దానిని ఎదుర్కొనేందుకు కూడా అవి ఉపయోగపడుతాయి.

ఇదే సమయంలో, ఆయుధ విసర్జనకు సమితిలో జరుగుతున్న ప్రయత్నాలన్నిటినీ రష్యా అటంకపరుస్తున్నది. అంతేకాదు. తన రక్షణావసరాలకు కావలసిన వాటికన్నా ఎంతో ఎక్కువ సేవలను నిలిపి, తన సహచర రాజ్యాలచేతికూడా అపనిచేయిస్తున్నది. అయినప్పటికీ అమెరికా సమితిలో ఆయుధ విసర్జన ప్రయత్నాలను కొనసాగిస్తునే ఉంటుంది" అని ట్రూమన్ వివరించారు.

దేశీయ వైద్య పట్టభద్రులు

హోదా అభివృద్ధికి ప్రభుత్వనిర్ణయం

మదరాసు, మార్చి 15: దేశీయ వైద్యులలో దేశీయ వైద్యకళాశాల పట్టభద్రు (జి. సి. ఐ. ఎం.) లకు తప్పక హెచ్చు హోదా యిచ్చుట అవసరమని ప్రభుత్వమువారు నిశ్చయించిరి.

తత్ఫలితముగ దేశీయ వైద్యుల రిజిస్ట్రేషన్ నిబంధనలక్రింద దేశీయ వైద్యుల రిజిష్టరులో జి. సి. ఐ. యం. లను ప్రత్యేకముగ నమోదుచేయవలెనని ప్రభుత్వమువారు ఉత్తరువుచేసిరి.

ప్రభుత్వ ప్రకటన వివరములు: ప్రభుత్వము (జి. సి. ఐ. యం.) లను 1914 సం॥పు మదరాసు మెడికల్ రిజిస్ట్రేషన్ చట్టము క్రింద నమోదుచేయు విషయమై పునః పరిశీలించియున్నది. 1916 సం॥పు ఇండియన్ మెడికల్ డిగ్రీలచట్టము క్రింద అధికారమొసగబడి ఇండియన్ మెడికల్ కౌన్సిల్ ఆమోదించిన నవీనవైద్యముచేయు వారిని మాత్రమే రిజిస్టరు చేయుటకు వీలున్నది. జి. సి. ఐ. యం. లకు ఇచ్చే నవీన వైద్యశిక్షణ మదరాసు మెడికల్ రిజిస్టరులో నమోదు చేయుటకు తగిన అర్హతకాదు. అదీగాక జి. సి. ఐ. యం. తరగతులు దేశీయ వైద్యములో ప్రావీణ్యము సంపాదించుకొనుటకు ఉద్దేశించబడెను. కనుక జి. సి. ఐ. యం. లను మదరాసు మెడికల్ రిజిష్టరులో నమోదుచేసే వారిని నవీన వైద్యము చేయనిచ్చుటకు వీలులేదు. దేశీయ వైద్యశిక్షణ నవీన వైద్యముచేయనిచ్చుటకు ఉద్దేశించబడలేదు. అయిననూ దేశీయ వైద్యముచేయువారిలో జి. సి. ఐ. యం. లకు అగ్రస్థానము ఇవ్వవలెనని ప్రభుత్వమువారు నిశ్చయించి దేశీయ వైద్యుల రిజిస్టరులో ప్రత్యేకముగ నమోదు చేయవలెనని ఉత్తర్వు చేసిరి.

సినిమా ఆపరేటర్ల పరీక్షా సంఘం

మదరాసు, మార్చి 15: సినిమా ఆపరేటర్లకు పరీక్ష జరిపి అర్హతా సర్టిఫికేట్లు ఇచ్చేనిమిత్తము ప్రభుత్వమువారు నేటినుండి ఐదుగురు సభ్యులతో ఒక బోర్డును నియమించిరి.

ప్రభుత్వ ఛీఫ్ ఎలెక్ట్రికల్ ఇన్‌స్పెక్టరు గాని వారి ప్రతినిధిగాని (అధ్యక్షుడు) తిరుమళనాడు టాకీస్ యజమాని శ్రీ యస్. సౌందరరాజన్, పారగన్ టాకీస్ యజమాని శ్రీ వి. యల్. నరసు, సెయ్ఫ్రాయిన్ స్టూడియో సౌండ్ ఇంజనీర్ శ్రీ కె. రామచంద్రన్, జమినీ స్టూడియోల సౌండ్ ఇంజనీరు కె. ఆర్. రామస్వామి, అనధికారులు రెండు సంవత్సరములు సభ్యులుగ వుండెదరు.

ఆహార కార్యదర్శుల సమావేశం

మదరాసు, మార్చి 15: రాష్ట్ర ప్రభుత్వ ఆహార కార్యదర్శులు ఈనెల 21 తేదీ నుండి మూడురోజులపాటు న్యూఢిల్లీలో సమావేశమయ్యెదరు. ఈ సమావేశమున మదరాసు ఆహార కార్యదర్శి శ్రీ కుర్తాలలింగంపిళ్లే హాజరయ్యెదరు. వివిధ రాష్ట్ర ఆహారపరిస్థితిని పరిశీలించుటేగాక వచ్చే రెండు మూడు నెలలకు ఆహార కోటాలను నిర్ణయించెదరు. మదరాసు రాష్ట్రములో బియ్యము రేషను పెంపకము విషయము ప్రాముఖ్యము వహించవచ్చును. బియ్యము రేషన్ పెంచే విషయం ఇండియా ప్రభుత్వమువారి బియ్యము సప్లయి లనుబట్టి, సేకరణ ప్రమాణమునుబట్టి ఆధారపడి వుండగలదని తెలియుచున్నది.

అటుకులు, పేలాలు కంట్రోల్ ఉత్తర్వు

మదరాసు, మార్చి 15: అటుకులు, ముడీలు, పేలాలు, వేపుడుధాన్యం, మున్నగువానకు ధాన్యం ఓయ్యంనుండి తిగూరుచేయబడినవి. నెలకు సరిబడా మించిన సరకు ఉండకూడదని ప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరి. ఈ సరకు రూపమున ధాన్యం ఎక్కువగా దాచేస్తున్నందువలను, ధాన్యసేకరణ విరివిగా జరుగుటకు తోడ్పడుటకును యీ సరకు ఆహార ధాన్యాల కంట్రోలు ఉత్తరువు క్రిందకు చేర్చిరి. ఈసరకు విక్రయించేవారికి లైసెన్సు ఒసంగబడును.

మదరాసు పగుపవాకం గంగాపరమేశ్వరాలయములో ఈ 18 న భారతుల గురువారు థ్రవశర్మ బాల సరస్వతిగారు 'నవవిధ్య' అను విషయముపై ఉపన్యసింతురు.

క్రీడారంగం

మద్రాసు ప్రెసిడెన్సీ హాకీ కోర్టు టెన్నిస్

మద్రాసు, మార్చి 16: మద్రాసు క్రికెటు క్లబ్బువారు నడుపుతున్న ప్రెసిడెన్సీ హాకీ కోర్టు టెన్నిస్ టూర్నమెంటులో నిన్న జరిగిన ఆటల ఫలితము లిట్లున్నవి.

పురుషులు సింగిల్సు:- బి. ఎం. మల్లయ్య, ఎస్. రాజకన్ను; వి. రంగనాథన్, కపాని పతిని; ఎం. వి. జి. అప్పారావు, కె. వంకటేశకన్ను; కె. సుబ్బయ్య, రవివర్మను; ఎ. ఇ. వోవన్, కె. సుబ్బయ్యను; ఆర్. కృష్ణన్, ఎస్. కృష్ణస్వామిని; టి. ఇ. రామనాథన్, ఎం. ఆర్. కృష్ణప్పను; ఎస్. విష్ణుమోహన్, సి. రామచంద్రరావును; పి. ఎస్. శేషాద్రి, కె. బాలూను ఓడించిరి.

పురుషులు డబుల్సు:-ఎం. ఆర్. అప్పారావు, ఎం. ఎస్. అప్పారావులు రవివర్మ, శివరామకృష్ణయ్యలను; కె. ఇ. హెచ్. సార్బీ, సి. ఎన్. రీకులను, బి. వి. రెడ్డి, విలియమ్సులను; ఎం. వి. జి. అప్పారావు, కపానిపతిలు, బి. కె. బలరామ్, కె. బాలూలను ఓడించిరి.

స్త్రీలు డబుల్సు ఆటయందు మిసెస్ హాప్‌మాన్, మిస్ కృష్ణమ్మలు మిసెస్ జి. నరసింహన్, పిఠాపురం రాజకుమారిణిలను ఓడించిరి. మిక్స్‌డ్ డబుల్సులో మిసెస్ మాక్స్వీ, ఎ. ఇ. వోవన్‌లు మిసెస్ రోజర్సు, బి. వి. రెడ్డిలను; మిస్ అప్పాచూ, ఎస్. రాజన్‌లు మిసెస్ సార్బీ, బి. ఎం. మల్లయ్యలను; మిస్ కృష్ణమ్మ ఎస్. విష్ణుమోహన్‌లు, మిసెస్ బ్రెబల్ వి. రంగనాథన్‌లను ఓడించిరి.

హైద్రాబాద్ స్కూల్సు బాడ్మింటన్

హైద్రాబాద్, మార్చి 15: సెంటుజార్జియన్ క్లబ్బువారు నడుపుతున్న అఖిల హైద్రాబాద్ ఇంటర్ స్కూలు బాడ్మింటన్ టూర్నమెంటు నేటి సాయంకాలం ముగిసినది. సింగిల్సు పైనలులో విజయకాంతగిర్ (సెంట్‌జార్జి గ్రామర్ స్కూలు) ఆదేసంస్థకు చెందిన మంజూర్ బేగ్‌ను ఓడించెను. డబుల్సుపైనలులో మంజూర్ బేగ్ అజాంబేగ్‌లు విజయకాంతగర్, అబీద్‌లను ఓడించిరి.

దక్షిణభారత ఫ్రాఫెషనల్ బిలియర్డ్సు

మద్రాసు, మార్చి 16: దక్షిణభారత వైశ్య సంఘంవారు నడుపుతున్న ఫ్రాఫెషనల్ బిలియర్డ్సు ఛాంపియన్‌షిప్పునందు నిన్న జరిగిన ఆటలఫలితము లిట్లున్నవి. ఆర్. వి. రమణ (విశాఖపట్నం) పి. వరదరాజులును 741-332 స్కోరుతో; సి. రామస్వామి, ఎస్. అప్పలస్వామిని (ఏలూరు) 547-410 స్కోరుతోను; కె. కరుణాకరన్, కె. ఆర్. నంబియారును 542-368 స్కోరుతోను ఓడించిరి.

కర్నూలు ఫుట్‌బాల్ క్లబ్బు వార్షికోత్సవం

కర్నూలు, మార్చి 15: స్థానికస్టేంటు ఫుట్‌బాల్ క్లబ్బు పదమూడవ వార్షికోత్సవం గతశుక్రవారం జిల్లాకలెక్టరు పి. వి. చలపతి మొదలియార్ గారి అధ్యక్షతను జరిగెను. కార్యదర్శియగు మహమ్మద్ గౌసుగారు క్లబ్ స్థాపింపబడినప్పటినుండి జరిగినటూర్నమెంట్సు, ఏ ఏసంవత్సరం ఎవ్వరెవ్వరుగెలుపొందినదీ వివరించి, యీ సంవత్సరం క్లబ్బు సభ్యులు టూర్నమెంటు జరుపుటకు నిశ్చయించియున్నారనీ, కాబట్టి ఉదారులైన వారు తగురీతిని సహాయము చేయవలసినదని కోరిరి. కలెక్టరుగారు ఆటలపోటీల ఆవశ్యకతను వివరించిరి. క్లబ్బు ఉపాధ్యక్షులగు సుబ్రహ్మణ్యంగారు వందనములు సమర్పించిరి. (స్వ. వి.)

యు. పి. జమీందారీ రద్దు చట్టంపై వాదన

అలహాబాదు, మార్చి 15: యు. పి. జమీందారీ రద్దు చట్టం చెల్లుదలను గురించి ప్రశ్నిస్తూ ఈటా వాస్తవ్యుడైన సూర్యపాలసింగుగారు పెట్టుకొన్న అర్జీపై అలహాబాదు హైకోర్టు ఫుల్ బెంచివారు ఇవాళ విచారణకెత్తుకొన్నప్పుడు ఇండియా అటర్నీజనరల్ యం. సి. సెతల్వాడుగారు రాష్ట్రప్రభుత్వం తరఫున హాజరై, సదరు చట్టం రాష్ట్ర శాసన సభలవారి సమర్థతలోనిదేనని చెప్పారు. తన వాదానికి ప్రమాణాలుకూడా ఉల్లేఖించి చూపారు.

విచారణ ఇంకా సాగుతున్నది.

మదరాసు ధరలు

మదరాసు, మార్చి 16:

బంగారు-పెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను		
1-కి ఎడ్వర్టుబొమ్మ సేల్సుటాక్సుతోసహా		రు. 78-0-0
పెట్టా బంగారు తులం	113-13-0	మూన బంగారు 112-12-0
సీమవెండి తులం	100-కి (రెడి)	195-0-0
పెండి తులం 1-కి	1-15-6	
వేరుశనగ: (531 పౌ 1-కి ఎక్సుకోస్తా గిడ్డంగులు పెటీన్ - సేల్సుటాక్సుతో సహా)		
కొత్తది రోరమాండల్	రు. 215-8-0	218-8-0
పేరుకనగ నూనె ఎక్సుపెల్లర్ బిలో	3%	
యస్. యస్. ఎ.	రు. 445	448 నా.
టెంకాయ నూనె (37½ పౌనులు గల డబ్బా) ఒకటికి		
క్విలాన	రు. 40-6-9	
ఆముదం 500 పౌనులు గల బారువ ఒకటికి "వరసారావుపేట"		590-0-0
పంచదార "హవన్‌పూర్" (2 అందరు)	రు. 98-13-4	
"పాలిస్" (2 అందరు)	రు. 89-1-2	

న్యూయార్కు దూది

న్యూయార్కు, మార్చి 15:

మార్చి 45.39 బిడ్ మే 45.39/బిడ్ జూలై 45-15/45-15 అక్టోబర్ 40.90/40.91 డిసెంబర్ 40.15/40.17 మార్చి 39.92 నా. మే 39.72 నా. జూలై 39.30 నా.

మిడ్‌లింగు హాజరు	46.06
అక్టోబరు (గరిష్ఠధర)	అన్ రిపోర్టెడ్
(కనిష్ఠధర)	అన్ రిపోర్టెడ్

ఆర్టోబర్ వాయిదా ధరలు

నేటి ప్రారంభం	పెం	40.75
నిన్న		41.20
ముగింపు	పెం	40.90
నిన్న		40.88

4-వ వారము క్రిక్కిరిసిన ప్రేక్షకులకు దిగువ చోట్ల ప్రదర్శింపబడుచున్నది.

...రోహిణీ వారి...

"సతీసావిత్రి"

...అంజలీదేవి, జి. వరలక్ష్మి, ముక్కామల, ప్రభాకర్, మధు...

డైరెక్టర్... H. M. రెడ్డి

నెల్లూరు	...	న్యూ టాకీ పిక్చర్ పాలెస్
తెనాలి	...	స్వరాజ్య
గుంటూరు	...	న్యూ సిటీ
గుంటూరు	...	సరస్వతీ పిక్చర్ పాలెస్
విజయవాడ	...	లక్ష్మి
విజయవాడ	...	సరస్వతీ పిక్చర్ పాలెస్
ఏలూరు	...	గోపాలకృష్ణ
రాజమండ్రి	...	జయ
కాకినాడ	...	పూర్ణా
కాకినాడ	...	సినిమా మెజస్టిక్
విశాఖపట్నం	...	పూర్ణా
విశాఖపట్నం	...	సరస్వతి
విజయనగరం	...	పూర్ణా
భీమవరం	...	వెల్కం
మచిలీపట్నం	...	బృందావన్
బళ్లారి	...	ముబారక్
అనంతపురం	...	రఘువీర
కర్నూలు	...	రాధాకృష్ణ
చిత్తూరు	...	ప్రేమల
హైదరాబాద్	...	సాగర్
హైదరాబాద్	...	రహాట్
సికింద్రాబాద్	...	చిత్రా
వరంగల్	...	ప్రభాత్
బెంగుళూరు	...	ప్రభాత్
బెంగుళూరు	...	మినర్వా
బెంగుళూరు	...	రూప్ మహాల్

ట్యూగదులను విశాలంగా మరియు వెలుతురుగా



ప్లాటోలర్ ట్రిడిన్ పెంపరుతో

గోడలకు, పైకప్పులకు పూయుట తేలిక. మిక్కిలి తొందరలోనే ఎక్కువ భాగం పూయవచ్చును. వెంటనే నీటితో కడిపి వాడేందుకు పొదిగా కూడా అప్పటికప్పుడు విక్రయించబడును.

లండన్ వార్నిష్ అండ్ ఎనామిల్ కంపెనీ లిమిటెడ్ వారి తయారు

ప్రతిదోట్ల ప్లాకిస్టులు గండు వ్యాపారవివరములకై వ్రాయండి

ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్

పి. ఓ. బాక్సు 12, మద్రాసు. పి. ఓ. బాక్సు 172, న్యూఢిల్లీ. పి. ఓ. బాక్సు 208, కలకత్తా

బొంబాయి డిస్ట్రిబ్యూటర్లు:

గ్రీవ్సు కాటన్ అండ్ కంపెనీ లిమిటెడ్, పి. ఓ. 91, బొంబాయి

అత్యుత్తమ పరిశుభ్రీకరణం...

చలవకు — వాషింగ్ సోపు

స్నానమునకు — మెడికేటెడ్ సోపు

తయారుచేయువారు: ది ఈస్ట్ ఏషియాటిక్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్, మదరాసు

EAZ-18-70

శ్రీ

కందుకూరి వీరేశలింగం పంతులు గారి గ్రంథముల పునర్ముద్రణ

మొదటి సంపుటము— ప్రహసనములు 17. (సుమారు 800 పుటలు)
పీఠిక-శ్రీ అడవి శంకరరావుగారు, B. A. L. T; Rtd. Head-Master, V. T. H. స్కూలు; రాజమండ్రి 6-0-0

రెండవ సంపుటము—స్వతంత్ర నాటకములు 8. (సుమారు 780 పుటలు)
పీఠిక-శ్రీ భమిడిపాటి కామేశ్వరరావుగారు, B. A. L. T. టీచరు, V. T. H. స్కూలు; రాజమండ్రి 6-0-0

మూడవ సంపుటము—భాషాంతరీకృతనాటకములు 8. (సుమారు 875 పు)
పీఠిక-శ్రీ భమిడిపాటి కామేశ్వరరావుగారు, B. A. L. T. టీచరు, V. T. H. స్కూలు; రాజమండ్రి 6-0-0

నాల్గవ సంపుటము—వచనప్రబంధములు; పద్యకావ్యములు 10. (850 పు)
పీఠిక-శ్రీ భమిడిపాటి కామేశ్వరరావుగారు, B. A. L. T. టీచరు, V. T. H. స్కూలు; రాజమండ్రి 6-0-0

అయిదవ సంపుటము—స్త్రీల కుపయోగించు కథలు 19. (725 పు.)
పీఠిక-శ్రీ G. S. N. ఆచార్యగారు, M. A. B. Ed. తెలుగు చీఫ్ అర్ట్సు కాలేజి, రాజమండ్రి 6-0-0

ఆఱవ సంపుటము—స్త్రీల కుపయోగించు పుస్తకములు 8. (680 పు.)
పీఠిక-శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు, రీసర్చి స్కాలరు, మద్రాసు 6-0-0

ఏడవ సంపుటము— ఉపన్యాసములు 24. (సుమారు 825 పుటలు)
పీఠిక-శ్రీ నిడుదవోలు వేంకటరావుగారు, M. A. మద్రాసు విశ్వవిద్యాలయాంధ్రభాషాశాఖాధ్యక్షులు 6-0-0

ఎనిమిదవ సంపుటము—ఉపన్యాసములు-జీవచరిత్రలు 9. (సు.820 పు)
పీఠిక-శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మగారు, రీసర్చి స్కాలరు, మద్రాసు 6-0-0

తొమ్మిదవ సంపుటము—సాహిత్యగ్రంథములు 9. (సుమారు 820 పు.)
పీఠిక-శ్రీ నిడుదవోలు వేంకటరావుగారు, M. A. మద్రాసు విశ్వవిద్యాలయాంధ్రభాషాశాఖాధ్యక్షులు 6-0-0

పదియవ సంపుటము—పూర్వాంధ్రకవుల చరిత్రములు (సు. 700 పు.)
పీఠిక- శ్రీ॥ చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు 6-0-0

పదకొండవ సంపుటము—మధ్యకాలపు, ఆధునిక కవుల జీవితములు (సుమారు 600 పుటలు) 6-0-0

పండ్రెండవ సంపుటము—స్వీయచరిత్ర(పంతులుగారిది) (సు.800 పు) 6-0-0

రు 72-0-0

పై సంపుటము లన్నియు గ్లేజుకాగితముపై అచ్చువేయబడి, క్యాలికో బైండు చేయబడినవి. నాల్గవ కూర్పు. విడిగా ప్రతి 1-కి వెల రు 6/-లు. అన్నియు ఒకేసారి కొనువారికి రు 60/- లకు యివ్వబడును. (అన్నిఖర్చులు కొనువారే భరించవలెను.) పై సంపుటముల తాలూకు విడి బుక్కులు కూ